www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

అవిశ్రాంత యోధుడు... ఆదర్శాల వీరుడు..

నేడు నల్లమల గిరిప్రసాద్ 27వ వర్ధంతి

04

శుక్రవారం | 24-05-2024 | మహబూబ్‌నగర్ | సంపుటి 07, సంచిక: 173 | Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar | పేజీలు: 8+8 | వెల రూ. 5.00

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

ఏడుగురు మావోయిస్టులు మృతి

ప్రజాపక్షం/ఖమ్మం

ఛత్తీస్‌గఢ్‌లో పోలీసుల వేట కొనసాగుతుంది. మావోయిస్టు స్థావరాలను చుట్టుముట్టి హతమారుస్తున్నారు. మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్‌లో భాగంగా గురువారం పోలీసులు మరో ఏడుగురిని హతమార్చి ఐదుగురిని సజీవంగా అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే... ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ, నారాయణపూర్, బస్తర్ పోలీసులు సంయుక్తంగా మావోయిస్టు ఆపరేషన్‌ను చేస్తున్న క్రమంలో అబుజ్‌మడ్ లోని రేఖవాయ అడవుల్లో పోలీసులు జరిపిన కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. సంఘటన స్థలం నుంచి ఆటోమెటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. నారాయణపూర్ ఎస్‌పి ప్రభాత్‌కుమార్, దంతెవాడ ఎస్‌పి గౌరవ్ రాయ్, బస్తర్ ఎస్‌పి సలాబ్‌కుమార్ సిన్హా నేతృత్వంలో మావోయిస్టు ఏరివేత ఆపరేషన్ కొనసాగుతుంది. ఇదిలా ఉండగా ఘటన స్థలం వద్ద ఐదుగురు మావోయిస్టులను సజీవంగా పట్టుకున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పోలింగ్ కేంద్రాలవారీగా డేటా చెబితే గందరగోళమే

225 పేజీల అఫిడవిట్‌లో సుప్రీంకోర్టుకు ఇసి వెల్లడి

న్యూఢిల్లీ : ప్రస్తుతం కొనసాగుతున్న లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలవారీగా ఎంత మంది ఓటర్లు ఓట్లు వేశారనే గణాంకాలను ఇష్టానుసారంగా వెబ్‌సైటులో పోస్టుచేసి వెల్లడించడంవల్ల గందరగోళం ఏర్పడుతుందని సుప్రీంకోర్టుకు భారత ఎన్నికలసంఘం గురువారంనాడు తెలియజేసింది. పోలింగ్ కేంద్రంలో ఎన్నిఓట్లు పోలింగ్ జరిగాయన్న వివరాలు బాహాటంగా ప్రజలకు తెలియజేయాలని ఫామ్ 17 సి కింద చట్టబద్ధమైన నిబంధన ఏదీ లేదని, అలా చేస్తే అది మోసాలకు, యావత్ ఎన్నికల ప్రక్రియ ఉల్లంఘనకు దారితీస్తుందనీ, ఓటర్ల ఫొటోలను మార్చేసే (మార్ఫింగ్) అపకాశాలు తరువాయి 2లో

కదం తొక్కిన రైతన్న

శంభు వద్ద వేలాదిగా తరలి వచ్చిన అన్నదాతలు

డిమాండ్లపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టీకరణ

అంబాలా: పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో రైతన్నలు మరోసారి కదం తొక్కారు. శంభు, ఖనౌరీ ప్రాంతాలు వేలాది మంది అన్నదాతలతో నిండిపోయింది. అపరిష్కృతంగా ఉన్న తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ 'ఢిల్లీ చలో' ఆందోళనను చేపట్టి వంద రోజులు పూర్తయిన నేపథ్యంలో, పెద్ద సంఖ్యలో రైతులు సమావేశమయ్యారు. కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కి చట్టబద్ధత కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌తో రైతులు ఆందోళనలు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. కేంద్రంపై ఒత్తిడిని పెంచేందుకు ఫిబ్రవరి 13న సంయుక్త్ కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) నేతృత్వంలో సుమారు 40 రైతు సంఘాలు 'ఢిల్లీ చలో' ఆందోళనకు పిలుపునిచ్చాయి. భద్రతా దళాలు ఎక్కడికక్కడ అరెస్టు చేసినా, బ్యారికెడ్లు, ముళ్లకంచెలు అడ్డుపెట్టినా, చివరికి రోడ్లపై మేకులు నాటినా రైతులు తమ కవాతును మానుకోలేదు. వివాదాస్పద మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా 2020 నవంబర్ 26న ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు మొదలు పెట్టిన ఆందోళన సుమారు ఏడాదిపాటు కొనసాగింది. ఎట్టకేలకు దిగివచ్చిన మోదీ సర్కారు ఆ చట్టాలను రద్దు చేసింది. అయితే, ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పించాలన్న డిమాండ్‌ను పూర్తి చేయకుండా, సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసింది. కానీ, ఇప్పటి వరకూ అందుకు సంబంధించిన వివరాలు లేవు. ఎంఎస్‌పికి చట్టబద్ధత డిమాండ్ పరిష్కారం కాలేదు. దీనితో రైతులు మలివిడత ఆందోళన మొదలు పెట్టారు. 'ఢిల్లీ చలో' కార్యక్రమం ప్రారంభమై వంద రోజులు పూర్తయిన సందర్భంగా గురువారం శంభు, ఖనౌరీ ప్రాంతాల్లో భారీ ప్రదర్శన తరువాయి 2లో

కేంద్రానికి ఆర్‌బిఐ రూ.2.10 లక్షల కోట్ల బదిలీపై

ఆర్థిక మంత్రి వివరణ ఇవ్వాలి

ఎఐటియుసి డిమాండ్

ఎన్నికల సంవత్సరాలలోనే ఆర్‌బిఐ ఇలా ఎందుకు చేస్తోంది?

దీంతో ఆర్థిక వ్యవస్థ అస్థిరతకు గురయ్యే ప్రమాదం

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వానికి డివిడెంట్ (లాభంలో వాటా) పేరుతో ఆర్‌బిఐ మిగులు నిధుల నుండి భారీగా రూ.2.10 లక్షల కోట్లు బదిలీ చేయడంపై దేశ ప్రజలకు కేంద్ర ఆర్థిక మంత్రి వివరణ ఇవ్వాలని ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ డిమాండ్ చేశారు. ఆర్థిక స్థిరత్వాన్ని స్థంభింపజేస్తూ ఇంత పెద్ద ఎత్తున మిగులును ప్రజల నుండి ఏ విధంగా జమ చేయగలిగారో చెప్పాలని కోరారు. కేంద్ర ప్రభుత్వానికి తరువాయి 2లో

'ప్రియాంక' కేసులో

సిసిఎస్‌కు బాధితులు

రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులే ఎక్కువ

ప్రజాపక్షం/హైదరాబాద్

అధిక శాతం వడ్డీ పేరుతో సుమారు రూ.200 కోట్లకు శఠగోపం పెట్టి బిచారణ ఎత్తివేసిన 'ప్రియాంక ఎంటర్ ప్రైజెస్' బాధితులు సిసిఎస్‌కు క్యూ కడుతున్నారు. ఆబిడ్స్‌లోని ప్రియాంక ఎంటర్ ప్రైజెస్‌లో వందలాది మంది బాధితులు అధిక శాతం వడ్డీ ఆశతో డిపాజిట్లు చేశారు. నెల రోజుల క్రితమే ప్రియాంక సంస్థ మూత పడడంతో అసలు విషయం గ్రహించిన కొంత మంది బాధితులు నాలుగు రోజుల క్రితం సిసిఎస్ డిసిపి ఎన్.శ్వేతారెడ్డికి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు కావడం మీడియాలో ఈ విషయం వెలుగు చూడడంతో బాధితులు భయాందోళనకు గురయ్యారు. హైదరాబాద్‌తో పాటు ఆయా జిల్లాలలో కూడా బాధితులు ఉన్నారు. వీరంత గత నాలుగు రోజుల నుంచి సిసిఎస్‌కు క్యూ కడుతున్నారు. ప్రతి రోజు బాధితుల వాంగ్మూలాలను పోలీసులు రికార్డు చేసుకునే పనిలో నిమగ్నమై ఉన్నారు. బాధితుల్లో రిటైర్డ్ అయిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు వాపారులు సైతం ఉన్నారు. కూతుర్లు పెళ్లికోసం, ఇంటి స్థలం కోసం, పిల్లల ఉన్నత చదువుల కోసం, వ్యాపారాల అభివృద్ధి కోసం ఖాతాదారులు ఈ సంస్థలో తరువాయి 2లో

ఎడ్ సెట్ పరీక్షలు ప్రశాంతం

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా 79 పరీక్ష కేంద్రాల్లో గురువారం నిర్వహించిన 'టిఎస్ ఎడ్ సెట్ 2024 పరీక్ష' ప్రశాంతంగా నిర్వహించినట్లు టిఎస్ ఎడ్ సెట్ 2024 కన్వీనర్ ప్రొఫెసర్ టి.మృణాళిని తెలిపారు. ఈ పరీక్షకు మొత్తంగా 33,879 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. ఇందులో మొదటి విడతలో 16,321 మంది ఉండగా 14,633 మంది(86 శాతం) పరీక్ష రాశారు. రెండవ విడతలో 16950 మంది విద్యార్థులకు గాను 14,830 మంది హాజరయ్యారని ప్రొఫెసర్ టి. మృణాళిని, కో ఆర్డినేటర్ డాక్టర్ పి. శంకర్ పేర్కొన్నారు.

నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ

ప్రజాపక్షం/హైదరాబాద్

ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మొదటి సంవత్సరం పరీక్షలు, తరువాయి 8లో

బిజెపిలో కాంగ్రెస్ దడ దేశంలో మార్పుకు సంకేతం! 04

బీహార్‌లో నితీష్ ఎదురీత! 03

రేపటి నుంచి

మళ్లీ ఎండలే

రోహిణి కార్తి ప్రవేశంతో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

నేడు పలు జిల్లాల్లో వర్షాలు

ప్రజాపక్షం /హైదరాబాద్

అకాల వర్షాలతో కాస్త చల్లబడిన వాతావరణం మళ్లీ వేడెక్కనుంది. శనివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండిపోయే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. గడిచిన 15 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ అకాల వర్షాలు కురువడంతో వాతావరణం పూర్తిగా చల్లబడింది. దీంతో మే నెల మొదటి వారంలో విపరీతంగా ఉన్న ఎండలతో ఉక్కిరి బిక్కిరైన రాష్ట్ర ప్రజలు గత మూడు వారాలుగా ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందారు. ఈ నేపథ్యంలో ఈనెల 25వ తేదీ నుంచి రోహిణి కార్తె ప్రారంభం కానుండడంతో అదే రోజు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు ఊపందుకోనున్నాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. ప్రతి ఏటా రోహిణి కార్తె సందర్భంగా సహజంగానే ఎండలు మండిపోతుంటాయి. ఈ ఎండల ప్రభావం జూన్ 5 వరకు కొనసాగుతుంది. ఇదేక్రమంలో శనివారం నుంచి రాష్ట్రంలో పూర్తిగా పోడి వాతావరణం ఏర్పడడమే కాకుండా ప్రస్తుతం నమోదవుతున్న గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల వరకు నమోదైయ్యే అవకాశాలున్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే మే నెల చివరి వారంలో ఎండల తీవ్రత మరింత పెరుగునుందని ప్రకటించారు.

నేడు పలు జిల్లాల్లో వర్షాలు : రాష్ట్రంలోని పలు జిల్లాల్లో 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, తరువాయి 2లో

ఎన్నికల తీరు, ఇసి వ్యవహారాల శైలి

అనుమానాలకు తావిస్తోంది

టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు జి.నిరంజన్

ప్రజాపక్షం / హైదరాబాద్

ప్రస్తుతం దేశంలో జరుగుతున్న ఎన్నికల తీరు, ఎన్నికల కమీషన్ వ్యవహారాల శైలి పలు అనుమానాలకు దారితీస్తుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు జి.నిరంజన్ అన్నారు. అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్ సంస్థ (ఎడిఆర్) కూడా సుప్రీం కోర్టులో ఒక కేసు వేసి అనేక దృష్టాంతాలను పేర్కొన్నదని ఆయన తెలిపారు. గాంధీభవన్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా మొదటి రెండు విడతల పోలింగ్ వివరాలు చెప్పటంలో ఎన్నికల కమీషన్ తీవ్రమైన జాప్యం చేసిందని, తరువాయి 2లో

బుద్ధుని సందేశం దేశానికి ఇప్పుడు ఎంతో అవసరం

ధ్యాన మందిరం కోసం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి నిధులు

సికింద్రాబాద్‌లోని 'మహాబుద్ధవిహార'లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

బుద్ధుని సందేశం దేశానికి ఇప్పుడు ఎంతో అవసరమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. బుద్ధుని సందేశాన్ని సమాజంలో ప్రతి ఒక్కరికి చేరవేయడానికి అవసరమైన సహాయం వ్యక్తిగా, ప్రభుత్వంగా చేస్తామని ఆయన చెప్పారు. ధ్యాన మందిరం కోసం స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. బుద్ధ పౌర్ణిమ సందర్భంగా గురువారం సికింద్రాబాద్‌లోని 'మహాబుద్ధ విహార'ను సిఎం సందర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ధ్యానాన్ని ఒక పనిగా కాకుండా ప్రతి పనిని ధ్యానంతో చేయడం అలవర్చుకోవాలని, ఏ పని అయినా తాను ఎంతో ధ్యానంగా చేస్తానని అన్నారు. గొప్ప క్షేత్రాన్ని సందర్శించిన అనుభూతి కలిగిందని, ప్రతి పనిని ధ్యానం గాచేయాలన్న సూచనలోచాలా అర్థం ఉందని, ఈ సూక్తి నుంచి ఎంతో స్ఫూర్తిని పొందానన్నారు. ఒక పాఠశాలను నిర్వహించాలని నేను కోరుతున్నానన్నారు. సమాజంలో అసహనం, అసూయ పెరిగిపోతున్నాయని, సమాజంలో స్పర్థలు, ఉద్వేగాలు పెరిగేలా వాతావరణం నెలకొని ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యం, అధికారంఉండి వాటిని కాదని 29 ఏళ్ల వయసులో శాంతి కోసం బుద్ధుడు ఆలోచించారన్నారు. రెండున్నర వేల సంవత్సరాలుగా బౌద్ధ సిద్ధాంతం నిలబడి ఉందని, తెలంగాణలో బుద్ధ బిక్షులకు తగిన గౌరవం ఉంటుందన్నారు.

బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కోసం పోరాడుతాం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

ప్రజాపక్షం/భువనగిరి రూరల్



బయ్యారం ఉక్కు కర్మాగారం కోసం పోరాటం చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. యాదాద్రి జిల్లా భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామంలో తీవ్ర అనారోగ్యానికి గురైన సిపిఐ నాయకుడు రాములును బుధవారం ఆయన పరామర్శించారు. అనంతరం కూనంనేని విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ, ఎపి విభజన చట్టంలో కూడా బయ్యా రం ఉక్కు కర్మాగారం ఇస్తామని పొందుపర్చారన్నారు. ఉక్కు కర్మాగారం ఇవ్వాల్సిన బాధ్యత కేంద్రానిదేనన్నారు. అయితే గత పదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రయత్నించలేదన్నారు. మరోసారి కర్మాగారం కోసం సిపిఐ పోరుబాట పడుతుందని తెలిపారు.

అండగా ఉంటాం

గత సంవత్సరం నుండి భువనగిరి మండల సిపిఐ కార్యదర్శి ముదిగొండ రాములు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఆయన ఆరోగ్యం క్షీణిస్తున్న విషయం తెలుసుకున్న వెంటనే ఆయనను పరామర్శించడానికి కూనంనేని బస్వాపురం గ్రామానికి వచ్చారు. ముదిగొండ రాములు గురించి కుటుంబ సభ్యులతో వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. చివరి దశలో ఉన్న రాములను చూసి దిగ్భ్రాంతి చెందారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు. కూనంనేని సాంబశివరావుతో పాటు పరామర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, తరువాయి 2లో

దేశ వనరులు, సంపద ప్రజలకే అనేది కాంగ్రెస్ నినాదం

బహుళ జాతి కంపెనీలకు కట్టబెట్టాలనేది బిజెపి విధానం

పంజాబ్ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

ప్రజాపక్షం /హైదరాబాద్



ఈ దేశ వనరులు, సంపద ఈ దేశ ప్రజలకే చెందాలని మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలోని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, అగ్రనాయకులు రాహుల్ గాంధీ పోరాటం చేస్తుండగా, ఈ దేశంలోని ఆస్తులను, వ్యవస్థలను అమ్మి కొద్ది మందికి కట్టబెట్టేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ దేశంలోని ప్రజల కోసం పనిచేస్తుంటే, బిజెపి మాత్రం బహుళ జాతి కంపెనీల కోసం మాత్రమే పనిచేస్తోందని, దీనిని దేశ ప్రజలందరూ గమనించి ఈ ఎన్నికల్లో పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గురువారం పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్‌కోట్ లోక్ సభ తరువాయి 8లో

30న బ్రిటన్ పార్లమెంటు రద్దు

జులై 4న ఎన్నికలు

లండన్ : బ్రిటన్ పార్లమెంటు ఈ నెల 30వ తేదీన రద్దవుతుంది. రాజు చార్లెస్ ఈ మేరకు మరో వారం రోజుల్లో ఒక అధికార ప్రకటన విడుదల చేస్తారు. ఓటమి అంచున ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్న బ్రిటన్ ప్రధానమంత్రి రిషీ సునాక్ దేశంలో జులై 4న సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయని బుధవారంనాడు ప్రకటించారు. అత్యవసరంగా ఆయన మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడంకోసమే తాను ప్రధానమంత్రి బాధ్యతలు తీసుకున్నానని సునాక్ ఈ సదర్భంగా అన్నారు. ఇటీవలికాలంలో పెరిగిన దేశ స్థూల జాతీయోత్పత్తి, తగ్గిన ద్రవ్యోల్బణం గణాంకాలే తన పనితీరుకు నిదర్శనమని ఆయన అన్నారు. చైనాతో సాంకేతికతలో పోటీ, అక్రమ వలసలు, పశ్చిమ ఆసియాలో యుద్ధం, ఇస్లామిక్ ఉగ్రవాదం వంటి అంశాలన్నీ ప్రాంతీయ భద్రతకు పెద్ద ముప్పుగా ఉన్నాయని సునాక్ అన్నారు. కన్జర్వేటివ్ పార్టీ 14 సంవత్సరాలపాటు బ్రిటన్‌ను పాలించింది. డేవిడ్ కామెరూన్, థెరిసా మే, బోరిస్ జాన్సన్, లిజ్‌ట్రస్, రిషి సునాక్‌లు ఐదుగురూ ఈ కాలంలో ప్రధానమంత్రులుగా ఉన్నారు. ఈసారి ఎన్నికలు నువ్వా నేనా అనే రీతిలో జరుగుతాయా? మొత్తం వాతావరణం లేబర్ పార్టీకి అనుకూలంగా మారుతుందా? అనే విషయంపైనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే దేశంలో అనేక సర్వేలు సునాక్ కన్జరేటివ్ పార్టీకి సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తప్పదని హెచ్చరికలు చేసిన పూర్వరంగంలో ప్రధానమంత్రి అందరినీ ఆశ్చర్యపరుస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు. స్థానిక ఎన్నికల్లో, దిగువసభకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడా టోరీలు ఘోర ఓటమి చవిచూశారు. కాగా గురువారం నాడు రిషీ సునాక్, లేబర్ నాయకుడు స్టార్‌మర్ ఇద్దరు ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.

ట్రంప్‌కు విదేశీ వ్యవహార పాండిత్యం లేదు : నిక్కీ హేలీ

వాషింగ్టన్ : రాబోయే నవంబరులో అధ్యక్ష పదవికి జరిగే ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్‌కే తాను ఓటు వేస్తానని నిక్కీ హేలీ చెప్పారు. వాషింగ్టన్‌లోని హ డ్సన్ బుద్ధిజీవుల సంస్థ గురువారం నిర్వహించిన ఒక సమావేశంలో ఆమె మాట్లాడుతూ, డెమొక్రటిక్‌పార్టీ నాయకుడు, దేశాధ్యక్షుడు జో బైడెన్‌ను వి ధ్వంసకారుడుగా పేర్కొన్నారు. రిపబ్లిక్‌పార్టీ తరపున అధ్యక్ష పదవికి పోటీలో ఉన్నట్లు గత ఏడాది ప్రకటించి తర్వాత పోటీ నుండి వైదొలగిన సౌత్ కరోలినా మాజీ గవర్నర్, అమెరికా రాజకీయనాయకురాలు, ఐక్యరాజ్యసమితిలో రాయబారిగా పనిచేసిన నిక్కీహేలీ భారత సంతతికి చెందిన మహిళ. రెండు నెలల క్రితం అధ్యక్షపదవి రేసులోంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన తర్వాత ఆమె ప్రజా జీవితంలో ప్రత్యక్షం కావడం ఇదే మొదటిసారి. జాతీయ భద్రతా విషయాల్లో, ట్రంప్ లేదా బైడెన్ ఎవరు ఉత్తమంగా పనిచేస్తారని ప్రశ్నించగా, బైడెన్ విధ్వంసకారుడనీ, విదేశీ వ్యవహారాలు నిర్వహించడంలో డోనాల్డ్ ట్రంప్ పరిపూర్ణుడు కాదనీ, ఆ పాండిత్యం అతడికి లేదనీ అన్నారు. మిత్రులకు దన్నుగా ఉంటామనీ, శత్రువులను శిక్షిస్తామనీ, పెట్టుబడిదారీ వ్యవస్థను, స్వేచ్ఛను ప్రోత్సహిస్తామనీ, అమెరికా దేశానికి ఉన్న అప్పుల భారాన్ని తగ్గిస్తామని ఆమె రిపబ్లికన్ పార్టీ తరపున వాగ్దానాలు చేశారు. మార్చి 6న అధ్యక్ష ఎన్నికల పోటీ నుండి వైదొలగుతున్నట్లు తాను చేసిన ప్రకటనకు కట్టుబడి ఉన్నాననీ, పార్టీలో ఆయనకు మద్దతు ఇవ్వనివారి ఓట్లు సంపాదించుకోవాల్సిన బాధ్యత ట్రంప్‌దేననీ, ఈ విషయంలో ఆయన విజయం సాధిస్తారని తాము భావిస్తున్నామనీ అన్నారు.

నేతన్యాహూ మా దేశానికొస్తే అరెస్టు చేస్తాం

జర్మనీ ప్రభుత్వం ప్రకటన

బెర్లిన్ : ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజిమన్ నేతన్యాహూ గనుక తమ దేశంలో అడుగుపెడితే అరెస్టు చేస్తామని జర్మనీ ప్రభుత్వం ప్రకటించింది. గత ఏడాది అక్టోబరు 7వ తేదీన ఇజ్రాయిల్‌లో ఘటన తర్వాత నుండీ ఎనిమిది నెలలుగా ఇప్పటివరకూ జరిగిన సామూహిక మారణహోమం, ఊచకోతలకు బాధ్యులైన ఇజ్రాయిల్ ప్రధామంత్రి నేతన్యాహూతో పాటు ఆ దేశ రక్షణమంత్రి యోవ్ గాలంట్, హమాస్ ఉగ్రవాదసంస్థ అధినేత, గాజా పాలకుడు యాహ్యా సిన్వర్‌లకు అరెస్టు వారెంట్లు జారీ చేయాలని తాను కోరుకుంటున్నానని అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) చీఫ్ ప్రాసిక్యూటర్ కరీమ్ ఖాన్ మే 20వ తేదీన ప్రకటించిన నేపథ్యంలో నేతన్యాహ్యూ అరెస్టుపై పైవిధంగా ప్రకటన చేసిన మొదటి దేశం జర్మనీ మాత్రమే. నేతన్యాహూ వాస్తవాలను వక్రీకరించారనీ, దుష్టత్వాన్ని ప్రోత్సహించారనీ ఐసిసిలో ఆరోపణలు ఎదుర్కొంటున్నారని కరీమ్ ఖాన్ అన్నారు. జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ షుల్జ్ అధికార ప్రతినిధి స్టెఫెన్ ఎబెస్ట్రెయిట్ మాట్లాడుతూ, చట్టాలకు అనుగుణంగా తమదేశం నడుచుకుంటుందనీ, తమ దేశంలో కాలు పెడితే నేతన్యాహూకు జైలు తప్పదనీ ధృవీకరించారు. జర్మనీలో ఉన్న ఇజ్రాయిల్ దౌత్యవేత్త రాన్ ప్రోసర్ మంగళవారనాడు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఒక పోస్టింగ్ పెడుతూ, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు వ్యక్తం చేసిన అభిప్రాయాలను తిరస్కరించాలని, అరెస్టు వారెంటు ఆలోచనలను వ్యతిరేకించాలని పేర్కొన్నారు. ఐసిసి అటు ఉగ్రవాద సంస్థ హమాస్‌ను, ప్రజాస్వామ్యబద్ధమైన ఇజ్రాయిల్ ప్రభుత్వాన్నీ ఒకేవిధంగా చూస్తోందనీ, తమ యూదు ప్రభుత్వ విలువను, చట్టబద్ధతను దిగజార్చిందనీ ఆయన విమర్శించారు. ఈ ప్రకటన తర్వాతే జర్మనీ ఛాన్సలర్ అధికార ప్రతినిధి నేతన్యాహూను అరెస్టు చేసి తీరుతామని ప్రకటించారు. దీంతో ఈ రెండు దేశాలమధ్య విభేదాలు వచ్చాయి. ఐతే కరీమ్ ఖాన్ ప్రతిపాదనలను అమెరికా తీవ్రంగా వ్యతిరేకించింది. హమాస్ నాయకులతోపాటు నేతన్యాహూ కూడా కరీమ్ ఖాన్ ఉత్తర్వులు జారీచేయాలని కోరుకోవడాన్ని హాస్యాస్పదమైన విషయంగా కొట్టిపారేశారు. ఒకవేళ నిజంగా వారెంట్లు జారీ చేస్తే ఐసిసిపై ఆంక్షలు విధించే విషయం పరిశీలిస్తామని అమెరికా హౌస్ స్పీకర్ కూడా ఒక ప్రకటన చేశారు. గాజాలో జరుగుతున్నది సామూహిక హత్యాకాండ కాదని కూడా ఇజ్రాయిల్‌ను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వెనకేసుకొచ్చారు. నేతన్యాహూ కూడా ఒక ప్రకటన చేస్తూ హమాస్‌ను తనను ఒకేవిధంగా చూడటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

గాజాలో యుద్ధ విరామంపై ఐసిసి రూలింగ్ నేడే

గాజాలో యుద్ధ విరామంపై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) శుక్రవారంనాడు ఇజ్రాయిల్ ప్రభుత్వానికి ఒక రూలింగ్ ఇవ్వనున్నది. గాజాలో జరుగుతున్న దారుణమైన మారణకాండపై దక్షిణాఫ్రికాదేశం ఐసిసికి ఫిర్యాదు చేసి కేసు నడుపుతున్నది. దక్షిణాఫ్రికా ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు కేసు ఇజ్రాయిల్ అరాచకాలపై కేసు విచారణ జరుగుతున్నది. దీనిపై మే 24న ఐసిసి రూలింగ్ ఇవ్వనున్నది. గడచిన జనవరినెలలోనే ఐసిసి ఇజ్రాయిల్‌కు ఒక ఆదేశం ఇచ్చింది. గాజాలో యుద్ధం వెంటనే ఆపేయాలని కోరింది. కానీ ఇజ్రాయిల్ ఈ ఆదేశాలను పట్టించుకోలేదు. ఒకవైపు ఈ విధంగా సంప్రదింపులు జరుగుతుండగా, మరోవైపు ఇజ్రాయిల్ తన దాడులను మరింతగా ఉధృతం చేసింది. గురువారంనాడు ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్ జెనిన్ శరణార్థ శిబిరంపై జరిగిన దాడుల్లో 12 మంది మరణించారు. కాగా దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయిల్ జరిపిన డ్రోన్ దాడుల్లో హిజ్బుల్లా సభ్యుడు ఒకరు మరణించగా, ముగ్గురు పిల్లలు గాయపడ్డారు. మరోవైపు గాజాలో గత అక్టోబరు 31 నుండి ఇప్పటవరకూ ఇజ్రాయిల్ సైన్యం జరిపిన దాడుల్లో మృతులసంఖ్య గురువారంనాటికి 35,800 కు చేరుకోగా, గాయపడినవారి సంఖ్య 80,011 కి చేరుకుంది.

అర్జెంటైనాలో టీచర్ల జాతీయ సమ్మె

బ్యూనోస్ ఐర్స్ : అర్జెంటైనాలో ఉపాధ్యాయులు జాతీయ సమ్మె కొనసాగిస్తున్నారు. దక్షిణ అమెరికాలో రెండవ అతి పెద్ద దేశం, అమెరికా మిత్రదేశం అర్జెంటైనాలో ఉపాధ్యాయులు నెలరోజులుగా సమ్మె చేస్తున్నారు. జీతాలు, బడ్జెట్, స్కాలర్‌షిప్‌లు వంటి అనే సమస్యలపై వారు ఈ సమ్మె కొనసాగిస్తున్నారు. అర్జెంటైనా చరిత్రలో ఎన్నడూలేని రీతిలో వేలాదిమంది ప్రభుత్వ విద్యకు మద్దతుగా సమ్మె చేస్తున్నప్పటికీ ఒక్క సమస్యను కూడా ప్రభుత్వం ఇంతవరకూ పరిష్కరించలేదు. జాతీయ విశ్వవిద్యాలయాల కార్మిక సంఘాల సంఘటన–ఇతర కార్మిక సంఘాలు సంఘటనలు కలిసిఈ సమ్మె చేస్తున్నాయి. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ వర్కర్స్, ద టీచర్స్ యూనియన్, అసోసియేషన్ ఆఫ్ టెక్నికల్ టీచింగ్ టీచర్స్ సహా పలు సంఘాలుఈ సమ్మెలో పాల్గొంటున్నాయి.గురువారంనాడు అర్జెంటైనాలో విద్యావేత్తల దినోత్సవంతోపాటు, దేశంలో వైట్ మార్చ్ జరిగి 36 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ ఉద్యమం మరింత ఉధృత రూపం దాల్చింది. దేశం అంతటికీ ఒకే వేతన విధానం ఉండాలనీ, సమాన పనికికి సమాన వేతనం, విద్యా చట్టాలు ఉండాలని కోరుతూ దేశరాజధానిలో వేలాదిమంది 40 రోజులపాటటు చేసిన ఉద్యమ 36వ వార్షికోత్సవాన్నే ''వైట్ మార్చ్'' గా పిలుస్తున్నారు. విద్యారంగంలో తీవ్రమైన పరిస్థితులు నెలకున్న తరుణంలో కూడా ప్ర భుత్వం క్రియారాహిత్యంగా వ్యవహరించడాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఉపాధ్యాయుల వేతనాలు పెంచడంకోసం ఉమ్మడి చర్చలు జరపడానికి ప్రభుత్వం తిరస్కరించింది.

ఆయుధ సరఫరా ఆపేస్తే ఇజ్రాయిల్ దారికొస్తుంది

ఉరుగ్వే చరిత్రకారుడు గెరార్డో లెయిబ్నర్



మోంటే వీడియో : ఇజ్రాయిల్‌కు ఆయుధ సరఫరా నిలిపివేస్తే ఇక ఆ దేశానికి శాంతి ఒప్పదం చేసుకోవడం తప్ప వేరే మార్గం ఉండదని ఉరుగ్వే చరిత్రకారుడు గెరార్డో లైబ్రర్ అన్నారు. పాలస్తినా ప్రజలపై జరుగుతున్న దారుణమైన సామూహిక ఊచకోతను ఆపగలిగేదీ అడ్డుకోగలిగేదీ ఒక్క అమెరికా మాత్రమేనని గెరార్డో లైబ్నర్ అన్నారు. మోంటే వీడియోలోని పిఐటి–సిఎన్‌టి ట్రేడ్ యూనియన్ సెంటర్ కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన ఒక సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఇజ్రాయిల్‌ను ఒక్క అమెరికా మాత్రమే అడ్డుకోగలదని ఉద్ఘాటించారు. ఇజ్రాయిల్‌లో నివసిస్తున్న ఈ శాంతి ఉద్యమ కార్యకర్త సదస్సులో మాట్లాడుతూ, ఇజ్రాయిల్‌కు ఆయుధాలు సరఫరా చేస్తున్నది అమెరికాయేనన్నారు. సానుకూల దృక్పథంలో సమన్వయంతో అమెరికా వ్యవహరించాలని ఆయన కోరారు. పశ్చిమ ఆసియాలో ప్రాంతీయ యుద్ధానికి ఇజ్రాయిల్ ఆజ్యం పోస్తోందనీ, ఇది ఈ ప్రాంత భద్రతకు అత్యంత ప్రమాదకరమైనదనీ అన్నారు. గాజాలో ప్రజలు తమ ప్రాణాలను, ఉనికిని నిలబెట్టుకోవడం కోసం అత్యంత నాటకీయ పరిణామాలమధ్య కాలం వెళ్ళదీస్తున్నారనీ, ఇజ్రాయిల్‌పై బలవంతంగా ఒత్తిడిచేసి శాంతి చర్చల బల్లముందు కూర్చోపెట్టి మెడలు వంచాలన్నారు. పాలస్తినాలో వేలాది మంది ప్రజలు మరణం అంచున బతుకుతున్నారనీ, కేవలం బాహ్య ప్రపంచం చేసే ఒత్తిడివల్ల మాత్రమే పాలస్తినా ప్రజల మనుగడ సాధ్యపడుతుందనీ, ఈ పని బయట దేశాలు మాత్రమే చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రపంచవ్యాప్తంగా పాలస్తినాలోకి మానవతా సహాయం ప్రవహింపజేయాలని, అదొక్కటే వారి ప్రాణాలు నిలబెడుతుందన్నారు. అదేవిధంగా ఇజ్రాయిల్ కోరినట్టు బందీలను హమాస్ విడుదల చేయాలనీ, హమాస్ కోరుకున్నట్లుగా ఇజ్రాయిల్ వద్ద ఉన్న 8,550 మంది ఖైదీలను బేషరతుగా విడుదల చేయాలనీ, అప్పుడే పరిస్థితులు చక్కబడతాయనీ గెరార్డో లైబ్నర్ హితవు చెప్పారు.

అమెరికా ఉదాసీనతవల్లే గాజాలో యుద్ధం

మలేసియా ప్రధానమంత్రి అన్వర్ విమర్శ

టోక్యో : అమెరికా ఉదాసీనతవల్లనే గాజాలో ఇజ్రాయిల్ యుద్ధం కొనసాగిస్తున్నదని మలేసియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం విమర్శించారు. అమెరికా ఈ యుద్ధాన్ని నివారించేందుకు తన పూర్తి శక్తిసామర్థ్యాలనుగానీ, తనకున్న పరపతినిగానీ, తనకున్న వనరులనుగానీ ఉపయోగించడంలేదని అందువల్లనే గాజాలో మానవతా సంక్షోభం పరిష్కారం కావడంలేదని, దీని ఫలితంగానే ఇజ్రాయిల్–హమాస్ మధ్య యుద్ధం ఎనిమిది నెలలుగా కొనసాగుతోందనీ ఆయన విమర్శించారు. ''నిక్కీ ఏసియా'' టోక్యోలో ప్రారంభించిన సదస్సులో''ఆసియా భవిష్యత్తు'' అనే అంశంపై గురువారంనాడు అన్వర్ ఇబ్రహీం ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రేక్షకులతో జరిగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో కూడా ఆయన అనేక ప్రశ్నలక సమాధానాలు చెప్పారు. గాజాలో మానవతా సంక్షోభం సమీప చరిత్రలో ఎన్నడూలేని విధంగా అత్యంత దయనీయంగాఉందన్నారు. గాజాలో సామూహిక హత్యాకాండను, ఒక జాతిని తుడిచిపెట్టే చర్యలను ఏ విధంగా మనం క్షమించగలం? యావత్ ప్రపంచం చూస్తుండగానే జరుగుతున్న ఈ దారుణాన్ని ఏ విధంగా తిరస్కరించకుండా ఉండగలం? అని అన్వర్ ఇబ్రహీం ప్రశ్నించారు. ఇజ్రాయిల్–హమాస్ మధ్య మానవతా సహాయం కొనసాగేవిధంగా మొట్టమొదట సయోధ్య కుదిర్చేందుకు ప్రపంచ దేశాలు పూనుకోవాలన్నారు.

ఉక్కు ఫ్యాక్టరీ కోసం పోరాడుతాం
(మొదటి పేజీ తరువాయి)

భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్, సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మ య్య, మండల కార్యవర్గ సభ్యులు ఉడత రాఘవులు, చిక్క బిక్షపతి, మరిపెల్లి రాములు, సోమన ఐలయ్య, భువనగిరి పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, చింతల పెంటయ్య తోపాటు కుటుంబ సభ్యులు భార్య ముదిగొండ లక్ష్మి కుమారులు శివకుమార్ ఠాగూర్ కూతురు వెన్నెల తదితరులు ఉన్నారు.

మళ్లీ ఎండలే (మొదటి పేజీ తరువాయి)

మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, వరంగల్, హన్మకొండ, జనగామ, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడ కద్క వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు అధికారులు ప్రకటించారు.

బంగాళాఖాతంలో మరింత బలపడనున్న వాయుగుండం : బుధవారం పశ్చిమ మధ్య బాంళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం ఈశాన్య దిశలో కదిలి గురువారం నాటికి మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో వాయుగుండంగా బలపడనుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ వాయుగుండం ఈశాన్య దిక్కులోనే కదులుతూ మరింత బలపడి శనివారం ఉదయానికి తూర్పు మధ్య బంగాళా ఖాతం ప్రాంతంలో తుఫాన్‌గా మారే అవకాశం ఉందన్నారు. ఉత్తర దిక్కులో కదులుతూ మరింత బలపడి తీవ్ర తుఫాన్‌గా మారి ఆదివారం నాటికి బంగ్లాదేశ్, దానికి ఆనుకుని ఉన్న పశ్చిమ బెంగాల్ తీరానికి చేరుకొనే అవకాశం ఉన్నట్లు వాతావరణం అధికారులు వెల్లడించారు. అదేవిధంగా నైరుతి ఋతుపవనాలు దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవుల్లోని మిగిలిన ప్రాంతం, ఉత్తర మధ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలలోకి రాగల రెండు రోజులలో విస్తరించడానికి పరిస్థితులు పూర్తి అనుకూలంగా ఉన్నట్లు హైదరాబాద్ కేంద్రం వాతావరణ శాఖ సంచాకులు తెలిపారు.

కదం తొక్కిన రైతన్న (మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. వేలాదిగా వచ్చిన రైతులను ఉద్దేశించి కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ నాయకుడు సర్వన్ సింగ్ పంధేర్ మాట్లాడుతూ తమ నిరసనలు కొనసాగించేందుకు ఢిల్లీ వైపు వెళ్లకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటున్నదని విమర్శించారు. పంజాబ్, హర్యానా సరిహద్దు పాయింట్ల వద్ద భారీగా పోలీసులు బలగాలను మోహరించడాన్ని ఆయన ఖండించారు. ప్రధాని నరేంద్ర మోదీని కలిసే అవకాశం కల్పించాలని, లేకపోతే ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఇలావుంటే, ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారం కోసం పంజాబ్‌లో పర్యటిస్తున్న బిజెపి నేతలను రైతులు అడ్డుకుంటున్నారు. గురువారం ప్రధాని మోదీ పాటియాలా నుంచి తన మొదటి ర్యాలీలి నిర్వహించి, పంజాబ్‌లో జూన్ 1న జరిగే పోలింగ్ కోసం ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టారు. అయితే, మోదీతోపాటు, ప్రచారానికి ఏ నాయకుడు వచ్చినా అడ్డుకోవాలని ఎస్‌కెఎం పిలుపునిచ్చింది. నల్ల జెండాలు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేయాలని సూచించింది. కనీస మద్దతు ధరపై చట్టంతోసహా తమ డిమాండ్లను కేంద్రం అంగీకరించకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలకుపైగా రైతులు శంభు, ఖనౌరీ సరిహద్దులోనే బైఠాయించగా, బుధ, గురువారాల్లో, పంజాబ్, హర్యానా నుంచి మాత్రమే గాక, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల నుంచి కూడా వేలాది మంది వారితో చేరారు. ఢిల్లీ చలోను కొనసాగించడమే తమ లక్ష్యమని స్పష్టం చేస్తున్నారు. ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పించడంతోపాటు, స్వామినాథన్ కమిషన్ ఫార్ములా సి2 ప్రకారం స్థిరీకరించాలని, రుణమాఫీ పథకాన్ని అమలు చేయాలని, సామాజిక భద్రత కింద నెలకు 10,000 రూపాయలు ఇవ్వాలని, లఖింపూర్ ఖేరీ బాధితులకు న్యాయం చేయాలని, ప్రభుత్వ ఖర్చులతో పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని రైతులు కోరుతున్నారు. అదే విధంగా తొలి విడత ఆందోళన సమయంలో పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని కూడా రైతులు కోరుతున్నారు.

ఎంఆర్‌డిసిఎల్ ఎస్ఇ వెంకటరమణ మృతి

ప్రజాపక్షం/హైదరాబాద్ : మూసీ రివర్ ఫ్రంట్ డెవప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(ఎంఆర్‌డిసిఎల్) సూపరింటెండెంట్ ఇంజనీర్(ఎస్ఈ) ఎస్.వెంకటరమణ గురువారం గుండెపోటుతో మరణించారు. ఏప్రిల్ 30వ తేదీన ఎర్రమంజిల్‌లోని జలసౌదలో మూసీ రివర్‌ఫ్రంట్ సమావేశంలో వెంకటరమణ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. తొటి ఇంజనీర్లు ఆయనను చూసి, కార్యాలయం నుంచి లిఫ్ట్‌లో కిందకు వచ్చేలోపే ఆయన అపస్మరక స్థితిలోకి వెళ్లిపోయారు. అక్కడి నుంచి ఆయనను సోమాజిగూడలోని యశోద ఆస్పత్రికి తరలించారు. గుండెపోటు తీవ్రంగా రావడంతో కోమాలోకి వెళ్లిపోయారు. ఏప్రిల్ 30వ తేదీ నుంచి గురువారం వరకు యశోద ఆస్పత్రిలో చికిత్స అందించారు. అయితే ఆయన కోలుకోలేపోయారు. గురువారం ఉదయం మరణించినట్లు కుటుంబ సభ్యులకు వైద్యులు వెల్లడించారు. దాదాపు 30 సంవత్సరాలుగా వెంకటరమణ జిహెచ్‌ఎంసిలో విధులు నిర్వహించారు. ప్రాజెక్టులలో వెంకటరమణకు సుదీర్ఘ అనుభవం ఉంది. నగరంలో చేపట్టిన ఐకానిక్ ప్రాజెక్టుల నిర్మాణంలో ఆయన కీలక బాధ్యతలు నిర్వహించారు. దుర్గం చెరువుపై నిర్మించిన కేబుల్ స్టే బ్రిడ్జి, షేక్‌పేట్, పంజాగుట్ట, మైండ్‌స్పెస్, సైబర్ టవర్ ఫ్లైఓవర్‌లు, స్లటర్‌హౌజ్‌లు, ముస్లింజంగ్ బ్రిడ్జి పునరుద్దరణ పనులు వెంకటరమణ పర్యవేక్షణలోనే జరిగాయి. అలాగే నగరంలో చేపట్టిన కాంప్లెక్స్ బిల్డింగ్ ప్రాజెక్టుల నిర్మాణంలో వెంకటరమణ స్పెషలిస్టుగా పేరుపొందారు. ఆయన పర్యవేక్షణలో నగరంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు నిర్మాణం జరిగాయి. మూసీనది ప్రక్షాళనను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విషయం తెల్సిందే. ఈ ప్రాజెక్టు చేపట్టేందుకు ప్రాజెక్టుల నిర్మాణంలో సుదీర్ఘ అనుభవం ఉన్న వెంకటరమణను రాష్ట్ర ప్రభుత్వం ఎంఆర్‌డిసిఎల్ ఎస్.ఈగా నియమించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్, ఎంఆర్‌డిసిఎల్ అమ్రపాలిలు లండన్ నగరంలోని థేమ్స్ నదిని సందర్శించారు. థేమ్స్ నది అధ్యాయనానికి వెంకటరణను సైతం తీసుకెళ్లారు. థేమ్స్ నగరం నుంచి తిరిగొచ్చాక మూసీ ప్రక్షాళన పనులపై వెంకటరమణ తలమునకలయ్యారు. మూసీనది అభివృద్ధిపై జరిగిన సమావేశంలోనే మరణించడం తీవ్రంగా కలిసివేసిందని వెంకటరమణ సహ ఇంజనీర్లు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం తార్నాక, లాలాపేటలో వెంకటరణ అత్యక్రియలు నిర్వహించనున్నారు.

డేటా చెబితే గందరగోళమే
(మొదటి పేజీ తరువాయి)

పెరుగుతాయని భారత ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో లిఖితపూర్వకంగా తెలియజేసింది. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాలవారీగా ఓటర్ల ఓటింగ్ ఎంతమేరకు జరిగిందో గణాంకాలను ఎప్పటికప్పుడు ప్రతి దశలోనూ పోలింగ్ పూర్తయిన 48 గంటల వ్యవధిలోనే వెబ్‌సైటు ద్వారా తెలియజేసేవిధంగా ఎన్నికల సంఘానికి మార్గదర్శకాలు జారీ చేయాలని కోరుతూ ఎన్నికల సంస్కరణలకోసం పోరాడుతున్న స్వచ్ఛంధ సంస్థ 'అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్' సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా ఇచ్చిన ఆదేశాల మేరకు భారత ఎన్నికల సంఘం 225 పేజీలతో ఒక అఫిడవిట్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై వారం రోజుల్లోగా సమాధానం చెప్పాలని ఈనసెల 17వ తేదీన సుప్రీంకోర్టు ఆదేశించడంతో ఎన్నికల సంఘం ఈ అఫిడవిట్ దాఖలు చేసింది. లోక్‌సభ ఎన్నికల్లో మొదటి రెండు దశల్లో జరిగిన పోలింగ్‌లో ఆరోజు విడుదల చేసిన గణాంకాల్లో, ఆ తర్వాత రెండు దశల్లో విడుదల చేసిన పత్రికా ప్రకటనల్లో ఐదు నుండి ఆరుశాతం మేరకు ఓటింగ్ పెరిగిందన్న ఆరోపణలు తప్పుదోవ పట్టించేవి మాత్రమే కాకుండా తప్పుడు ఆరోపణలేనని కూడా భారత ఎన్నికల సంఘం కొట్టిపారేసింది. ''పిటిషనర్‌కు సంతృప్తి కలిగించడంకోసం గనుక కోరినవిధంగా గణాంకాలను అనుమతిస్తే పైన పేర్కొన్నవిధంగా న్యాయపరమైన సమస్యలు రావడ మే కాకుండా ఎన్నికల యంత్రాంగంలో కూడా గందరగోళం చెలరేగుతుందని ఎన్నికల సంఘం తన అఫిడవిట్‌లో తెలియజేసింది. అదేవిధంగా ఈ స్వచ్ఛంధ సంస్థ తన పిటిషన్‌లో లేవనెత్తిన విధంగా అభ్యర్థులుగానీ, ఓటర్లుగానీ అభ్యంతరం చెప్పారన్న ఒక ఉదంతాన్ని 2019 లోక్‌సభ ఎన్నికల ప్రాతిపదిక ఆధారంగా కూడా కోర్టు ఎదుట ఉదహరించడంలో విఫలమైందని కూడా ఎన్నికల సంఘం తన అఫిడవిట్‌లో విమర్శించింది. అందువల్ల ఇవన్నీ తప్పుడు ఆరోపణలని పేర్కొంది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో మొదటిదశ పోలింగ్ జరిగిన 11 రోజుల తర్వాత ఎన్నికల సంఘం ఏప్రిల్ 30న గణాంకాలను విడుదల చేసింది. మొదటి దశ పోలింగ్ ఏప్రిల్ 19న రెండో దశ పోలింగ్ ఏప్రిల్ 26న జరిగాయి. పోలింగ్ జరిగినరోజు రాత్రి ఏడు గంటలకు విడుదల చేసిన గణాంకాలకంటే కూడా ఏప్రిల్ 30 న ఎన్నికల సంఘం విడుదల చేసిన గణాంకాల్లో ఈ రెండు దశల్లో పోలింగ్ శాతం గణాంకాలలో 5.6 శాతం మేరకు పెరుగుదల సంభవించింది. దీనినే ఎడిఆర్ తన పిటిషన్‌లో ప్రశ్నించింది.

ఆర్థిక మంత్రి వివరణ ఇవ్వాలి
(మొదటి పేజీ తరువాయి)

2023–24 ఆర్థిక సంవత్సరంలో మిగులు నుండి రూ.2.10 లక్షల కోట్లను డివిడెండ్‌గా ఇవ్వాలని ఆర్‌బిఐ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌లు నిర్ణయించినట్లు వచ్చిన వార్తలపై స్పందిస్తూ అమర్‌జీత్ కౌర్ ఒక ప్రతికా ప్రకటనను విడుదల చేశారు. ఇది అత్యంత భారీ మొత్తమని, గత ఏడాది చెల్లించిన రూ.87.41 వేల కోట్లకు రెట్టింపు కంటే అధికమని తెలిపారు. ఇది కేంద్రానికి లభించిన ఆకస్మిక ధనలాభమని అంటున్నారని, ఇది ఆర్థిక అజాగ్రత్తతో పాటు, ప్రభుత్వ విధానంలో తప్పులను బైటపెడుతున్నదని, భవిష్యత్తులో ఆర్థిక స్థిరత్వానికి ముప్పు కలిగిస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్‌బిఐ మాజీ గవర్నర్ బిమల్ జలాన్ నేతృత్వంలోని నిపుణల కమిటీ ఈ విధంగా ప్రభుత్వానికి ఆర్థిక లాభం చేకూరేలా చేసినట్లు తెలిపారు. 2018లో ఆర్‌బిఐ, ప్రభుత్వానికి మధ్య కేంద్రానికి మిగులు నిధుల బదిలీపై తలెత్తిన బహిరంగ విభేధాలను గుర్తు తెచ్చుకోవాలని ఆమె సూచించారు. భారీగా డివిడెండ్‌ను బదిలీ చేయాలని కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను నాడు ఆర్‌బిఐ తిరస్కరించిందని, ఇది ఆర్‌బిఐలోని తప్పనిసరిగా మిగులును ఇబ్బందుల్లోకి నెడుతుందని పేర్కొన్నట్లు తెలిపారు. అయినప్పటికీ ఆ నిధులను సాధించేందుకే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకించి నిపుణుల కమటీని వేసిందని విమర్శించారు. చరిత్రలో ప్రస్తుతం ప్రకటించినదే కేంద్ర ప్రభుత్వానికి ఆర్‌బిఐ బదిలీ చేసే అత్యధిక మిగులు వాటా అని పేర్కొన్నారు. ద్రవ్య లోటును నిలువరించేందుకు రెవెన్యూయేతర మార్గంలో ఆర్‌బిఐ ద్వారా నిధులను బదిలీ చేయించుకునే సులభ మార్గాన్ని ఆర్థిక మంత్రి ఎన్నుకున్నారని అన్నారు. ఇంత పెద్ద మొత్తాన్ని ఆర్‌బిఐ ఎలా బదిలీ చేస్తుందనేని ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. ఆర్థిక వ్యవస్థ బలీయంగా ఉన్నదని ఆర్‌బిఐ చేసిన ప్రకటన అందరినీ ఆశ్చర్యపరిచిందన్నారు.

ఎన్నికల సంవత్సరంలోనే పెద్ద మొత్తాలు బదిలీ : 2019 ఎన్నికల సంవత్సరంలోనే కేంద్ర ప్రభుత్వానికి రూ.1.76 లక్షల కోట్ల మిగులు నిధులను ఆర్‌బిఐ బదిలీ చేసిందని, తిరిగి ప్రస్తుత ఎన్నికల సంవత్సరంలోనూ ఆ విధంగానే చేస్తుందని అమర్‌జీత్ కౌర్ అన్నారు. ఆ సంవత్సరాలలో సైతం బదిలీ చేస్తున్న మొత్తం చాలా పెద్దదని తెలిపారు. ఇది అనేక సందేహాలకు తావిస్తోందని, ఇందులో పారదర్శకత కొరవడిందని అమర్‌జీత్ కౌర్ అన్నారు. బిమలా జలాన్ కమిటీ 201819 సంవత్సరం నుండి కాంటిన్‌జెన్సీ రిజర్వ్ బఫర్ (అత్యవసర మిగులు నిలువ)ను ఆర్‌బిఐ బ్యాలెన్స్ షీట్‌లో 5.5 శాతం నుండి 6.5 శాతం మద్యే ఉంచుతున్నారని, ఇది అత్యంత తక్కువ అని పేర్కొన్నారు.ఈ నిలువను ఊహించని, అనుకోని అత్యవసర సందర్భాలలో వినియోగిస్తారని, సెక్యూరిటీ విలువలు తరిగిపోయినప్పుడు, మానిటరీ రేట్ పాలసీ మార్పుల సమయంలో ఇబ్బందులు వచ్చినప్పుడు, వీటిని వాడుకోవచ్చని తెలిపారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అస్థిరంగా ఉన్న సమయంలో అత్యవసర మిగులు నిలువను కనిష్ఠంగా నిర్వహిస్తూ, మిగులు పేరుతో భారీ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వానికి ఆర్‌బిఐ బదిలీ చేయవచ్చునా అని ప్రశ్నించారు. ఇప్పటికే ప్రపంచం మహమ్మారి పరిస్థితులను ఎదుర్కొన్న అనుభవం ఉన్నదని, ఆర్థిక వ్యవస్థలో ఎన్నడూ చూడని మలుపులు రాత్రికి రాత్రే వత్తిడికి గురి చేస్తుందని హెచ్చరించారు. అలాంటి సమయంలో తక్కువ బ్యాలెన్స్ షీట్‌తో ఆర్‌బిఐ పరిస్థితులను అదుపులో చేయడంలో ఇబ్బందులు పడుతుందని తెలిపారు. బలీయమైన బ్యాలెన్స్ షీట్ అనేది ఆర్థిక స్థిరత్వాన్ని ప్రతిబింబిస్తుందని అమర్‌జీత్ కౌర్ తెలిపారు. అత్యవసర నిలవను తగ్గించేందుకు ప్రభుత్వం చేస్తున్న నిరంతర ప్రయత్నాలతో బలీయమైన ఆర్థిక వ్యవస్థను తప్పుడు విధానాలతో దేశాన్ని ఆర్థిక ఇబ్బందులకు గురి చేసే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు.

ఇకనైనా శవరాజకీయాలు మానండి

మంత్రి జూపల్లి కృష్ణారావు

ప్రజాపక్షం/హైదరాబాద్: కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మి పల్లి గ్రామంలో బిఆర్ఎస్ నేత శ్రీధర్ రెడ్డి హత్యకు దురాలవాట్లు, భూతగదాలు, ఆర్థిక లావాదేవీలే కారణమని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వ్యక్తిగత కారణాల వల్ల జరిగిన హత్యను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఆ పార్టీ నాయకులు రాజకీయ హత్యగా చిత్రీకరించడం దుర్మార్గపు చర్య అని మంత్రి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హత్యకు దారితీసిన పరిస్థితులు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని కెటిఆర్ చెప్పుతున్నారని, అట్లాంటప్పుడు రాజకీయ హత్య అని ద్వంద వైఖరి ప్రదర్శించడం ఆయనకే చెల్లిందని కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి తప్పుపట్టారు. ఏం జరిగింది, ఎలా జరిగిందని తెలుసుకోకుండానే కావాలనే తనపై బురద జల్లే ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. శవ రాజకీయాలు చేయడం బీఆర్ఎస్‌కు కొత్త కాదని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎక్కడ శవముంటే అక్కడ గద్దలా వాలి, నేరారోపణలు చేయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. శ్రీధర్ రెడ్డి హత్యపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తున్నారని, విచారణలో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని, అప్పటి వరకు బిఆర్ఎస్ నాయకులు వేచి ఉండాలని సూచించారు.బిఆర్ఎస్ నీచ రాజకీయాలు పరాకాష్టకు చేరాయని, ఇకనైనా శవ రాజకీయాలను చేయడం మానుకోవాలని కెటిఆర్ కు హితవు పలికారు.

సిసిఎస్‌కు బాధితులు (మొదటి పేజీ తరువాయి)

డిపాజిట్లు పెట్టి మోసపోయారు.వీరంతా ఇప్పుడు లబోదిబోమంటు సిసిఎస్ అధికారుల వద్దకు క్యూ కట్టి తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు.

సూత్రధారి తెలంగాణ జిఎం

హైదరాబాద్‌కు చెందిన నమ్మగడ్డ వాణిబాల, మేక నేతాజీ దంపతులు. వాణిబాల ఆబిడ్స్‌లోని 'తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్' లో జనరల్ మేనేజర్ గా పనిచేస్తుండగా ఆమె భర్త భార్య బ్యాంక్ దగ్గర్లోనే 'ప్రియాంక ఎంటర్ ప్రైజెస్'ను స్థాపించాడు. ఈ దంపతుల కుమారుడు శ్రీహర్ష కూడా ఇదే సంస్థలో విధులు నిర్వహిస్తున్నాడు. తన బ్యాంక్‌లో డిపాజిట్లు పెట్టేందుకు వచ్చే ఖాతాదారులను వాణిబాల తన భర్త సంస్థలో డిపాజిట్లు చేయాలని సూచించేవారు. తన భర్త సంస్థలో తమ బ్యాంక్ కంటే ఎక్కువ వడ్డీ వస్తుందని వాణిబాల ఖాతాదారులకు చెప్పేవారు. దీంతో వారంతా ప్రియాంక సంస్థలో భారీగా పెట్టుబడులు పెట్టారు. చివరకు ఆ సంస్థ బిచారణ ఎత్తివేయడంతో భర్త, కుమారుడితో పాటు వాణిబాల కూడా పరారయ్యారు. వీరి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

అనుమానాలకు దారితీస్తోంది
(మొదటి పేజీ తరువాయి)

మొదట్లో చెప్పిన పోలింగ్ సంఖ్యకు, తరువాత చెప్పిన సంఖ్యకు పొంతన లేదని, సుమారు 1.1 కోట్ల ఓట్ల తేడా వుందని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్ సంస్థ సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చిందన్నారు. సుమారు 379 నియోజకవర్గాలలో దాదాపు 28 వేల ఓట్ల తేడా వుందని పేర్కొందని వివరించారు. ఈ తేడా ఆంధ్రప్రదేశ్ లో 69 వేలు అయితే, కేరళ లో 57 వేలు, మహారాష్ట్ర లో 50 వేలుగా వున్నట్లు ఆ సంస్థ వెల్లడించిందన్నారు. ఇవిఎమ్‌లు కూడా మార్చే అవకాశముందనే అనుమానాన్ని ఆ సంస్థ వ్యక్తం చేసిందని తెలిపారు. ఎన్నికల రోజున ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ప్రిసైడింగ్ ఆఫీసర్ ఫార్మాట్ 17సిలో ఆ పోలింగ్ స్టేషన్‌లో వున్న మొత్తం ఓట్లు, పోల్ అయిన ఓట్ల వివరాలను ఇస్తారని, ఆ ఫార్మాట్‌ను ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల అధికారిని కోరితే పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పంపిన ఈ వివరాల స్టేట్‌మెంట్ ను అభ్యర్థులకు ఇవ్వలేమని, ఎన్నికల కమిషన్ అనుమతించబోదని తమ అనాసక్తతను వ్యక్తం చేశారని నిరంజన్ వివరించారు. ఈ విషయమై ఎన్నికల కమిషన్‌కు ఒక లేఖ రాసి ఆ వివరాలను అందచేయాలని కోరినట్లు తెలిపారు. అభ్యర్థులు వేసే నామినేషన్ పత్రాలను, ఫారమ్ 26 ద్వారా సమర్పించిన అఫడవిట్‌ను ఇతర వ్యక్తిగత వివరాలను వెబ్‌సైట్ లో పొందుపరిచే ఎన్నికల కమిషన్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ సమర్పించే పోలింగ్ వివరాలకు సంబంధించిన స్టేట్‌మెంట్‌ను వెబ్‌సైట్ లో పొందుపరచకపోవడం అనేక అనుమానాలకు తీవిస్తోందని ఆయన అన్నారు.

18వ లోక్‌సభ ఎన్నికల సమరం 2024

పోలింగ్	ఏప్రిల్ 19	ఏప్రిల్ 26	మే 7	మే 13	మే 20	మే 25	జూన్ 1	ఓట్ల లెక్కింపు
సీట్లు	102	89	94	96	49	57	57	జూన్ 4

అనంత్‌నాగ్ నియోజకవర్గంలో భారీగా భద్రతా బలగాల మోహరింపు

నియంత్రణ రేఖ వెంబడి నియోజకవర్గానికి ఉగ్రదాడుల బెడద
పోటీలో మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ

జమ్మూ : అనంత్ నాగర్ లోక్‌సభ స్థానం పరిధిలో నియంత్రణ రేఖ వెంబడి ఉండే రాజౌరీ, పూంఛ్ సరిహద్దు జిల్లాల్లో బహుళ వలయాల భద్రతను ఏర్పాటు చేశారు. ఈ నియోజకవర్గానికి ఈ నెల 25న ఎన్నికలు జరగున్నాయి. భద్రతా చర్యల్లో భాగంగా కొండ ప్రాంతాలలో సాయుధ బలగాల సంఖ్యను భారీగా పెంచడం, అదనపు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం, కీలక ప్రాంతాల్లో 24 గంటలు పర్యవేక్షణ వంటివి చేపట్టారు. అదనపు కంపెనీ భద్రతా బలగాలను ఇప్పటికే అక్కడ ఏర్పాటు చేశామని గురువారం నాడు అధికారులు వెల్లడించారు. ఆర్మీ, పోలీస్, సిఆర్‌పిఎఫ్, బిఎస్‌ఎఫ్ నిర్వహించే భద్రతా ఏర్పాటలను మరోసారి పరిశీలించినట్లు తెలిపారు. ఎల్‌ఒడి వెంబడి సైన్యాన్ని అప్రమత్తంగా ఉంచామని, సరిహద్దు వెంబటి అన్ని పోలింగ్ కేంద్రాలలో అత్యవసర ప్రణాళికలను సిద్ధం చేశామని చెప్పారు. అత్యున్నత పౌర, భద్రతా అదికారులు, డిజిపి ఆర్.ఆర్.స్వెయిన్, జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఆఫ్ 16 కోర్, అదనపు డిజిపిలు, డివిజనల్ కమిషనర్ రమేశ్‌కుమార్ తదితరులు సరిహద్దులోని జంట జిల్లాల్లో పర్యటించి భద్రతా చర్యలను పరిశీలించారు. తొలుత అనంత్‌నాగ్ నియోజకవర్గంలో పోలింగ్‌ను మే 7న నిర్వహించాలని నిర్ణయించారు. అయితే, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా, బిజెపి సహా అప్నీ పార్టీ, డిమోక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ తదితర రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు పోలింగ్ తేదీని మే 25వ తేదీకి మార్చారు. పుల్వామా, షోపియాన్‌లోని కొన్ని భాగాలను తొలగించి, రాజౌరీ, పూంఛ్ జిల్లాల్లో అధిక ప్రాంతాలను కలపడం ద్వారా 2022లో పునర్విభజన కమిషన్ అనంత్‌నాగ్ – రాజౌరీ నియోజకవర్గాన్ని పునర్వ్యవస్థీకరించింది. గడిచిన 30 రోజులలో అనంత్‌నాగ్ నాలుగు ఉగ్రవాద దాడులను చవిచూసింది. 2023 సంవత్సరంలో రాజౌరీ, పూంఛ్, పొరుగున ఉండే రీసీ జిల్లాలో వరుస ఎన్‌కౌంటర్‌లు సంభవించి 54 మంది చనిపోయారు. వారిలో 19 మంది భద్రతా బలగాలు, 28 మంది ఉగ్రవాదులు ఉన్నారు.ఈ నెల 4 న పూంఛ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో ఒక భారతీయ వాయు సేన సైనికుడు చనిపోగా, ఐదుగురు ఉగ్రవాదులు గాయపడ్డారు. అనంత్‌నాగ్ నియోజకవర్గంలో 18.30 లక్షల అర్హులైన ఓటర్లు ఉన్నారు. ఇందులో 8.99 మంది మహిళా ఓటర్లు కాగా, 81 వేల మంది కొత్త ఓటర్లు. వీరంతా పోటీలో ఉన్న 20 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. ఈ స్థానం నుండి పిడిపి తరుపున మాజీ ముఖ్యమంత్రి, పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ, నేషనల్ కాన్ఫరెన్స్ అభ్యర్థి మియా అల్తాఫ్, బిజెపి మద్దతిస్తున్న అప్నీ పార్టీ తరుపున జాఫర్ ఇక్బాల్ ఖాన్ మన్హస్ , డిపిఎపి నేత మహమద్ సలీమ్ పర్రేలతో పాటు మరో పది మంది పోటీలో ఉన్నారు. అనంత్ నాగ్ నియోజకవర్గంలో 18 శాసనసభ సెగ్మెంట్లు ఉండగా, వాటిలో ఏడు అనంత్‌నాగ్ జిల్లా, నాలుగు రాజౌరీ, కుల్గామ్, పూంఛ్ జిల్లాల్లో మూడు చొప్పున షోపియాన్‌లో ఒకటి చొప్పున ఉన్నాయి. నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షులు ఫరూఖ్ అబ్దుల్లా, ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ, ఆమె కుమార్తె ఇలితిజా ముఫ్తీ, బిజెపి ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్, జమ్మూ కశ్మీర్ బిజెపి అధ్యక్షుడు రవీందర్ రైనా, డిపిఎపి చైర్మన్ గులాం నబీ ఆజాద్, అప్నీ పార్టీ అధ్యక్షుడు అల్తాఫ్ బుఖారీ తదితరులు తాము బలపరుస్తున్న అభ్యర్థుల తరుపున నియోజకవర్గంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.

బీహార్‌లో నితీష్ ఎదురీత!

బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో తన పార్టీ జనతాదళ్ (యునైటెడ్/ జెడియు)ను, కొత్తగా మళ్లీ స్నేహం కుదుర్చుకున్న బిజెపిని గట్టెక్కించడం అనుకున్నంత సులభంగా కనిపించడం లేదు. బిజెపి అనుసరిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రతిపక్ష పార్టీలను ఒకే తాటిపైకి తీసుకొచ్చేందుకు 'ఇండియా' కూటమి ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన నితీష్ హఠాత్తుగా యూటర్న్ తీసుకొని బిజెపితో కలవడాన్ని ప్రజలు ఇంకా జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన వైఖరిని నమ్మక ద్రోహంగా, కుట్రగా అభివర్ణిస్తున్నారు. కాగా, జెడియులో ద్వితీయ శ్రేణి లేకపోవడం కూడా ఆ పార్టీ క్రమంగా తన ప్రాభవాన్ని కోల్పోవడానికి కారణమవుతున్నది. ఈనెల 12న పాట్నాలో ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షో నిర్వహించినప్పుడు, నితీష్ ప్రదర్శించిన 'స్వామిభక్తి' కూడా విమర్శలకు దారితీసింది. ఆయన తన పార్టీ జెండాను కాకుండా, కమలం గుర్తు కటౌట్‌ను పట్టుకొని, మోదీ పక్కన ఎంతో వినయంగా నిలబడిన దృశ్యం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒకప్పుడు ప్రధాన మంత్రి అభ్యర్థిగా ప్రతి ఒక్కరూ భావించిన నితీష్ దుస్థితి చూడండి అంటూ నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. దేశ రాజకీయాల్లో అత్యంత కీలక పాత్ర పోషించే రాష్ట్రాల్లో ఒకటైన బీహార్‌కు రెండు దశాబ్దాలుగా ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి ఈ విధంగా రాజకీయ పల్టీలు కొట్టడం విమర్శలకు తావిస్తున్నది. ఆయన రాజకీయ జీవితం చరమాంకానికి చేరిందనే అనుమానం తలెత్తడంలో తప్పులేదు. నితీష్ హయాంలో బీహార్ అభివృద్ధి చెందలేదనడం తప్పు. రాజధాని పాట్నాకు సుమారు 60 కిలోమీటర్ల దూరంలో, నలంద జిల్లాలోని కల్యాణ్ బిఘా గ్రామం నుంచి వచ్చిన నితీష్, ఆ గ్రామాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. ఆయనపై అవినీతి ఆరోపణలు లేవు. కానీ, కొవిడ్ మహమ్మారి సృష్టించిన ఆర్థిక విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించే ప్రయత్నంలో నితీష్ సర్కారు విఫలమైందనే ఆరోపణలు ఉన్నాయి. కొవిడ్‌లో సమయంలో ఎంతో మంది ఉపాధి కోల్పోయారు. ఈ విలయం తగ్గుముఖం పట్టిన తర్వాత కూడా చాలా మంది ఇంకా నిరుద్యోగులుగానే ఉన్నారు. దీనికితోడు ఏటా జాబ్ మార్కెట్‌లోకి లక్షలాది మంది చేరుతున్నారు. వివిధ జాతీయ పత్రికల్లో వచ్చిన నివేదికలు, వార్తలను అనుసరించి నిరుద్యోగ సమస్య విషయంలో నితీష్‌పై కొంత వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఉద్యోగాల కోసం బీహార్ యువత ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలతోపాటు, వచ్చే ఏడాది రాష్ట్ర అసెంబ్లీకి జరిగే ఎన్నికలను కూడా ఎదుర్కోవాల్సి ఉన్న జెడియు సర్కారు నిరుద్యోగ సమస్యపై దృష్టి పెట్టడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. వెనుకబడిన వర్గాల జాబితాలోకి వచ్చే 'కుర్మీ' కులానికి చెందిన నితీష్‌కు మిగతా కులాల నుంచి ఎంతవరకూ మద్దతు లభిస్తుందనేది అనుమానంగానే ఉంది. బీహార్‌లో బిజెపి 17 స్థానాల్లో పోటీ చేస్తుండగా, అధికారంలో ఉన్న జెడియు 16 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టింది. ఆయన ఎక్కువ సీట్లను డిమాండ్ చేయలేకపోయారన్న అసహనం అటు అభిమానుల్లో, ఇటు పార్టీ శ్రేణుల్లో కనిపిస్తున్నదని 'స్మోల్' వంటి మీడియా సంస్థల నివేదికలు చెప్తున్నాయి. జెడియు చాలా ప్రాంతాల్లో పట్టు కోల్పోతున్నదని, అందుకే బిజెపికి పెద్ద పీట వేసిందని విమర్శలు కూడా ఉన్నాయి. బిజెపి ఊతంతో లోక్‌సభ ఎన్నికల పరీక్ష నుంచి బయటపడాలని భావిస్తున్న జెడియు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఏం చేస్తుందనేది ప్రశ్న. బిజెపికి సొంత బలంగానీ, పూర్తి ఆత్మవిశ్వాసంగానీ లేకపోవడం వల్లే జెడియు సాయం తీసుకుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అలాంటి బిజెపిని నమ్ముకొని ముందుకు వెళ్లడం జెడియు బలహీనతను స్పష్టం చేస్తున్నదని వ్యాఖ్యానిస్తున్నారు. నితీష్‌కు కుల ఆధారిత ఓట్ బ్యాంకు లేదు. దశాబ్దాలుగా ఆయన తనకు ఉన్న 'క్లీన్ ఇమేజ్'తో విజయాలు సాధిస్తూ వచ్చారు. కానీ, ఆయన తర్వాత ఎవరో పార్టీ నాయకులకు, శ్రేణులకు కూడా తెలియదు. 'ఇండియా' కూటమిని బలంగా ముందుకు తీసుకెళుతూ, ఎవరూ ఊహించని రీతిలో పగ్గాలు విడిచి బిజెపి పంచన చేరడంతో ఆయన ఇమేజ్‌కు క్షీణదశ ప్రారంభమైంది. ఒకవైపు సమస్యలు వెంటాడుతున్నాయి. మరోవైపు సిఎం ప్రతిష్ట మసకబారుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో జెడియు అద్భుతాలు సృష్టిస్తుందని అనుకోవడానికి వీల్లేదు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో జెడియు వెంట నడిచేందుకు సిద్ధపడిన ముస్లింలు ఇప్పుడు తమ ఆలోచనను మార్చుకుంటానడంలో అనుమానం లేదు. యాదవుల మద్దతుపై స్పష్టత లేదు. బిజెపికి ఉన్న అగ్రవర్ణ ఓటర్ల వెంట నితీష్ వెళతారా లేక బహుజనులతో కలిసి అడుగులు వేస్తారా? అన్నది కూడా సార్వత్రిక ఎన్నికల ఫలితాలతో స్పష్టమవుతుంది. ఈ ఫలితాల ప్రభావం రాబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికలపై తప్పక ఉంటుంది. పదేపదే పొత్తులు మారుతున్నా, నిలడక లేని నిర్ణయాలు తీసుకుంటున్నా ముఖ్యమంత్రి పదవిని ఆయన నిలబెట్టుకోగలిగారు. కానీ, ఆయన ప్రతిష్ట మాత్రం తగ్గింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో జెడియు 115 స్థానాల్లో పోటీ చేసి, 43 మాత్రమే గెల్చుకోగలిగింది. రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి), బిజెపి తర్వాత మూడో అతిపెద్ద పార్టీగా నిలిచింది. అయినప్పటికీ నితీష్ తన వ్యక్తిగత ఇమేజ్‌తో ముఖ్యమంత్రి స్థానాన్ని పదిలపరచుకున్నారు. అయితే, తొలుత ఆయన బిజెపి మద్దతు తీసుకున్నారు. అనంతరం బిజెపి కూటమి నుంచి విడిపోయి, ఆర్‌జెడి తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. కానీ, మరోసారి నిర్ణయాన్ని మార్చుకున్నారు. జెడియును పక్కకుతోసి, బిజెపి పక్షంలోకి దూకేశారు. ఈ పరిణామాలు జెడియు పట్ల వ్యతిరేకతను పెంచుతున్నాయి. ఏ రకంగా చూసినా లోక్‌సభ ఎన్నికల్లో, వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ తనదైన ముద్రతో గెలవడం అనుకున్నంత సులభం కాదు. ఆయన ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీలో అడుగుపెట్టాల్సి వచ్చినా ఆశ్చర్యం లేదు.

సరన్ నియోజకవర్గంలో అక్రమాలు, ఘర్షణలు

సరన్ : బిహార్‌లోని సరన్ నియోజకవర్గంలో పోలింగ్ సందర్భంగా జరిగిన అక్రమాలు, పోలింగ్ అనంతరం జరిగిన ఘర్షణలలో ఒకరు మరణించిన ఘటనలకు సంబంధించి ఆర్‌జెడి అధ్యక్షులు లాలు ప్రసాద్ యాదవ్ కుమార్తె సరన్ నియోజకవర్గ అభ్యర్థి రోహిణి ఆచార్య పేరును ఎఫ్‌ఐఆర్‌లో చేర్చారు. బిజెపి సిట్టింగ్ ఎంపి రాజీవ్ ప్రతాప్ రూఢీపై ఆమె మహాఘట్‌బంధన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఇటీవల కిడ్నీలు చెడిపోయిన లాలు ప్రసాద్ యాదవ్‌కు రోహిణి ఆచార్య తన కిడ్నీని ఇచ్చారు. సరన్ జిల్లాలో మరో రెండు రోజుల పాటు, మే 25 వరకు ఇంటర్నెట్ సేవలను రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. పరారీలో ఉన్న నిందితుల ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రక్రియను ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. సరన్‌లోని బడా తెల్పా ప్రాంతంలో మంగళవారం ఉదయం చోటుచేసుకున్న ఘర్షణలో ఒక వ్యక్తి మరణించగా, ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటనతో పాటు , మే 20న జరిగిన ఎన్నికల్లో అక్రమాలకు సంబంధించి పోలీసులు 4 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశారు. ఇప్పటికే ఇద్దరిని అరెస్టు కూడా చేశారు. బిజెపికి చెందిన మనోజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951 లోని అనేక సెక్షన్‌ల కింద రోహిణి ఆచార్య పేరును చేర్చారు.

రాజ్యాంగాన్ని మార్చాలనేదే బిజెపి కోరిక

న్యూఢిల్లీ : రాజ్యాంగాన్ని చించి పారేయాలని బిజెపి ఎల్లప్పుడు భావిస్తుందని, ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలు రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు జరుగుతున్న పోరాటమేననీ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ అన్నారు. ఈశాన్య ఢిల్లీ లోక్‌సభ నియోజకవర్గంలోని దిల్షాద్ గార్డెన్‌లో గురువారం కాంగ్రెస్ అభ్యర్థి కన్హయ్యకుమార్‌కు మద్దతుగా ఏర్పాటు చేసిన ఎన్నికల సభలో ఆయన ప్రసంగించారు. బిజెపికి రాజ్యాంగం మార్చాలని అనిపిస్తుందన్నారు. ఆ పార్టీ వారు ఎన్నడూ భారత రాజ్యాంగాన్ని, భారత జాతీయ జెండాను అంగీకరించలేదని విమర్శించారు. ఎట్టకేలకు ఈ ఎన్నికల్లో వారు రాజ్యాంగాన్ని మారుస్తామని అంగీకరించారని తెలిపారు. రాజ్యాంగమనేది ఒక సాధారణ పుస్తకం కాదని, గాంధీ, అంబేద్కర్, నెహ్రూల వేలాది సంవత్సరాల సైద్ధాంతిక వారసత్వం అందులో ఉన్నదన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి భావిస్తే కోట్లాది మంది దేశ ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

'అపరేషన్ నాటుసారా'

రూ.2 లక్షల ముడిసరుకు స్వాధీనం, ఇద్దరు అరెస్టు

ప్రజాపక్షం / హైదరాబాద్: నాటు సారా తయారీ కోసం కర్ణాటక రాష్ట్రం నుంచి తరలించిన రూ.2 లక్షల విలువైన ముడి సరుకుతో పాటు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సూపరింటెండెంట్ నంద్యాల అంజిరెడ్డి తెలిపారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ దాడులు జరిగినట్లు ఆయన తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. కల్వకుర్తికి చెందిన రత్నావత్ కిషన్, రవి, జగన్‌లు నాటు సారా తయారీలో ఉపయోగించే బెల్లం ఆలంను కర్ణాటకలోని బీదర్‌నుంచి అక్రమంగా వాహనంలో తెలంగాణలోని ఆయా జిల్లాలకు సరఫరా చేస్తుంటారు. ఈ క్రమంలోనే గురువారం ఒక వాహనంలో వీరు రూ.2 లక్షల విలువైన నాటుసారా తయారికి ఉపయోగించే బెల్లం ఆలంను గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నారు. ఈ వాహనం దిండి మండలానికి చేరుకునే సమయంలో విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్‌టిఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఎంపిఆర్ చంద్రశేఖర్, ఎస్‌ఐ సాయికుమార్‌రెడ్డిలు తమ సిబ్బందితో కలిసి దాడి చేసి పట్టుకున్నారు.వీరిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమలాసన్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ప్రణవి సిబ్బందిని అభినందించారు. రాష్ట్రంలో నాటుసారాను పూర్తిగా రూపుమాపేందుకు అధికారులు మూడు నెలల గడువు పెట్టుకున్న విషయం తెలిసిందే.ఇప్పటికే రాష్ట్రంలో 20 ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌ల పరిధిలో ఈ నాటుసారా తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఆపరేషన్ నాటుసారాలో భాగంగా ప్రతి నాటుసారా కేంద్రానికి సరఫరా అవుతున్న ముగిసరుకుపై దృష్టి కేంద్రీకరించారు. పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే రహదారులపై నిఘాను పెంచారు.ఇప్పటికే మహారాష్ట్ర, కర్ణాటక నుంచి వచ్చే ముడిసరుకును పట్టుకుని 10 కేసులు నమోదు చేశారు. ఎక్సైజ్ శాఖ ఆధాయానికి గండి కొడుతున్న నాటుసారాను పూర్తిగా నిర్మూలిస్తామని అధికారులు అంటున్నారు.

అంగట్లో సరుకు సిద్దిపేట డబుల్‌బెడ్‌రూం ఇండ్లు

దళారులు, ఉద్యోగుల చేతివాటం
వందలాది ఇండ్ల విక్రయం
లక్షలు దండుకున్న దళారులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు
సమగ్ర విచారణతో అక్రమాలకు పాల్పడిన వారిని శిక్షించాలని డిమాండ్

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : పేద, బడుగు,బలహీనవర్గాలు ఆత్మగౌరవంగా జీవించాలని ..పేదలందరికి కనీస వసతుల్లో భాగంగా గూడు కల్పించాలని బిఆర్‌ఎస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లు.. సిద్దిపేట జిల్లా కేంద్రంలో అంగట్లో సరుకులుగా మారాయి. పేదల ఆత్మగౌరవం కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను ... కొంత మంది దళారులు..మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కుమ్మక్కై డబుల్ బెడ్‌రూం ఇళ్లను విక్రయిస్తూ కమీషన్ల రూపేణ లక్షాలాది రూపాయలు అందిన కాడికి దండుకుంటున్నారు. ఈ తతంగమంతా బాహాటంగా జరుగుతున్న సంబధిత అధికారులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారు. బిఆర్‌ఎస్ సర్కార్ హయాంలో నిరుపేదలకు గూడు కల్పించాల ని బిఆర్‌ఎస్ సర్కార్ డబుల్ బెడ్‌రూం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అప్పటి సిఎం, బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ మానస పుత్రిక డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మించారు. ఇందులో భాగంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి హరీష్‌రావు ప్రత్యేక శ్రద్దతో రాజీవ్ రాహదారి సమీపంలో కోట్లాది రూపాయల విలువైన స్థలంలో 2424 ఇండ్లతో డబుల్‌బెడ్‌రూం కాలనీని అన్ని హంగులతో నిర్మించారు. అర్హులన లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను అందించాలని ప్రభుత్వ అధికారులతో ప్రత్యేక కమిటి వేసి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేశారు. సుమారు 1500 ఇండ్లను డిసెంబర్ 10, 2020న డబుల్ బెడ్‌రూం కాలనీ ప్రారంభోత్సవాన్ని అట్టాహాసంగా నిర్మించారు. లబ్దిదారులందరికి నూతన వస్త్రాలు అందించి ఎంఎల్ఎ హరీష్‌రావు లబ్దిదారులందరకి సాముహిక గృహ ప్రవేశాలు చేయించారు. అలాగే డబుల్ బెడ్‌రూం కాలనీలో లబ్దిదారులకు అవసరమైన అన్ని వసతులు కల్పించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కొంత మంది లబ్ధిదారులకు అప్పటి కౌన్సిలర్ల ప్రోద్బాలంతో మూడువందలకు పైగా లబ్దిదారులకు గుట్టుచప్పుడు కాకుండ పంపిణీ చేశారు. మరో 75 అర్హులైన జర్నలిస్టులకు అందచేశారు. ఇంకా కాలనీలో 150 వరకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఖాళీగా ఉన్నాయి. కొన్ని అనివార్య కారణాల వల్ల కొన్ని డబుల్ బెడ్‌రూంలు పెండింగ్‌లో ఉన్నాయి. డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులైన లబ్దిదారులకు పంపిణీ చేసినప్పుడు డబుల్ బెడ్‌రూంలు అమ్మకం.. కొనటం నిషేదమని, క్రయ విక్రయాలు జరిగిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు. కొంత మంది లబ్దిదారులు అధికారుల హెచ్చరికలను పెడచెవిన పెట్టి డబుల్ బెడ్‌రూం ఇండ్లను విక్రయించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డబుల్ బెడ్‌రూం కాలనీలో 350 నుండి 4వందల వరకు విక్రయించినట్లు సమాచారం. దళారులు డబుల్ బెడ్‌రూం విక్రయిల పేరిట ఒక్కోదానికి 50 వేల నుండి లక్ష రూపాయల వరకు ఆర్జించారు. అర్హులైన లబ్దిదారులు డబ్బుల అవసరాన్ని ఆసరగా చేసుకొని కొంత మంది దళారులతో కలసి ఇప్పటికే కొన్ని డబుల్ బెడ్‌రూంలను విక్రయించగా.... మరికొన్ని విక్రయానికి పెట్టారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వ అధికారుల నుండి స్పందన లేకపోవటం పలు అనుమానాలకు తావిస్తుంది. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా డబుల్ బెడ్‌రూ కాలనీలో కనీస అవసరాలు చూసేందుకు మున్సిపల్ పక్షాన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఏర్పాటు చేశారు. కాలనీలో అవసరమగు అన్ని వసతులు కల్పించేవారు. అలాగే కాలనీలో మెయింటెన్సి వసూలు చేస్తూ కాలనీ వాసుల అవసరాలను సమకూర్చేవారు. దీంతో లబ్దిదారులతో మున్సిపల్ ఉద్యోగులు సఖ్యతతో మెలిగేవారు. డబుల్ బెడ్‌రూం కాలనీలో సర్టిఫికేట్ పొంది ఇంటికి రానివారు, కాలనీలో ఖాళీగా ఉన్న ఇండ్లను విక్రయించి డబ్బులు దండుకుంటున్నారు. కొంత మంది దళారులతో కలసి సర్టిఫికేట్లు సైతం మార్పిడి చేసి డబుల్ బెడ్‌రూంలను విక్రయించి లక్షలాది రూపాయలను దండుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. దళారుల మధ్య విభేదాల మూలంగా ఈ విషయం వెలుగులోకి వచ్చినట్లు ప్రచారం జరుగుతుంది. డబుల్ బెడ్‌రూం పట్టామార్పిడిలో మున్సిపల్ అధికారితో పాటు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల చేతివాటంపై పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. ఈ డబుల్ బెడ్‌రూం విక్రయాల్లో కొంతమంది బిఆర్‌ఎస్ నాయకుల పాత్రపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అండగా బిఆర్‌ఎస్ నేతలు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనప్పటికి నిరుపేదల ఆత్మగౌరవం కోసం నిర్మించిన డబుల్ బెడ్ అంగట్లో అమ్మకం పట్ల పేదలకు మళ్లీ గూడు కరువై ప్రభుత్వ ఆశయానికి గండికొడుతున్నారు. ఇప్పటికైన జిల్లా అధికార యంత్రాంగం ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపితే వాస్తవాలు వెలుగుచూసే అవకాశం ఉంది. అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్దతో సమగ్ర విచారణ జరిపి డబుల్ బెడ్‌రూం విక్రయాల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టరిత్యా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. గత ప్రభుత్వ ఆశయానికి తూట్లు పడకుండ కాపాడాలని పలువురు కోరుతున్నారు.

టియుడబ్ల్యుజె రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

కార్యాలయాన్ని ప్రారంభించిన కె. రాంనారాయణ

ప్రజాపక్షం / ఖమ్మం : టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర మూడవ మహాసభలు జూన్ 18, 19, 20 తేదీల్లో ఖమ్మంలో జరగనున్నాయని మహా సభలను జయప్రదం చేయాలని టియుడబ్ల్యుజె రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ కోరారు. గురువారం టియుడబ్ల్యుజె (ఐజెయు)మహాసభల సందర్భంగా ఖమ్మం పోలీస్ కాలనీ రోడ్డులో సిటీ సెంట్రల్ హాల్ వద్ద రాష్ట్ర కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాం నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక సంఘం టియుడబ్ల్యుజె (ఐజెయు) మాత్రమే అన్నారు. మూడు రోజుల పాటు ఖమ్మంలో జరిగే ఈ మహాసభలలో భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించుకోవడం జరుగుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు లక్ష్యంగా సంఘం పనిచేస్తుందన్నారు. ఈ మహాసభలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి లను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. వీరితో పాటు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికార, విపక్ష పార్టీలకు చెందిన నేతలు, ఐజెయు నాయకులు, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నగునూరి శేఖర్, విరాత్ అలీలు హాజరవుతారని తెలిపారు. 33 జిల్లాల నుంచి ఏడు రాష్ట్రాల నుంచి 310 మంది ప్రతినిధులు హాజరవుతారని ఆయన తెలిపారు. కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు మాటేటి వేణు గోపాల్, ఖదీర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస రావు, కనకం సైదులు, నాయకులు నలజాల వెంకట్రావు, నగర అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె మోహినుద్దీన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

చెట్ల కొమ్మల నరికివేతపైనే ఫోకస్

వారం పాటు విద్యుత్‌శాఖ కార్యాచరణ
ముందు రాజధాని హైదరాబాద్‌లో..

ప్రజాపక్షం / హైదరాబాద్ : వర్షాకాలం అనుకునట్లు రానే వచ్చేసింది. మరో కొద్ది రోజుల్లోనే భారీ స్థాయిలో వర్షాలు కురిసే అవకాశాలు ఉండడంతో విద్యుత్ శాఖ అప్రమత్తం అవుతోంది. వినియోగదారులకు నిరంతర విద్యుత్ ఇచ్చే క్రమంలో వారికి ఎలాంటి అసౌకర్యాలు రాకుండా చూసుకుంటోంది. మొన్నటి వర్షానికే పలు చోట్ల విద్యుత్ లైన్లు చెట్లు, కొమ్మలు తదితరాలను తాకాయి. దీంతో ఒక్క సారిగా లైన్లను నిలిపివేయాల్సిన అనివార్య పరిస్థితి నెలకొంది. హైదరాబాద్‌లోనూ అదే పరిస్తితి కనిపించింది. చాలా చోట్ల ఉరుములు, మెరుపుల వానలు.. ఈదురు గాలులకు చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలను తాకాయి. ఈ క్రమంలో అటు ప్రభుత్వం, ఇటు విద్యుత్ శాఖ అప్రమత్తం అయింది. విద్యుత్ సరఫరా పరంగా ఇబ్బందులు రాకుండా చూడాలని, ఇందుకు ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకా రం ఉంటుందని ఈ మేరకు ఉన్నతాధికారులకు సూచించింది. ప్రభుత్వం నుండి అందిన ఈ రకమై న ఆదేశాలతో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహింపజేస్తున్నారు. విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలను వారం పది రో జుల్లోనే తొలగింపజేయాలని టిఎస్ ఎస్‌పిడిసిఎల్, టిఎస్ ఎన్‌పిడిసిల్ అధికారులకు సూచిస్తున్నారు. ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోపునే ఈ పనులు చేపట్టాలని, రాత్రిళ్లు ఎట్టిపరిస్థితుల్లోనూ కరెంటు కోతలు లేకుండా చూడాలని ఆదేశిస్తున్నారు. ఈ క్రమంలో దక్షిణ తెలంగాణ డిస్కం అధికారులు రాజధాని హైదరాబాద్‌లోని పలు విద్యుత్ ఫీడర్ల పరిధిలో చెట్ల కొమ్మల నరికివేతకు చర్యలు చేపడుతున్నారు. రోజు వారీగా షెడ్యూ ల్ విడుదల చేసి ఆయా ప్రాంతాల్లో కొమ్మల నరికివేత కార్యక్రమం ఉంటుందని, ఆ సమయంలో విద్యు త్ కోతలు ఉంటాయని, ఇందుకు వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకారం అందించాలని కోరుతున్నారు. రాజధాని హైదరాబాద్ పరిధిలో ప్రాంతాల వారీగా చెట్ల కొమ్మలను నరికివేసే కార్యాక్రమం చేపడుతున్నారు. ఇందుకోసం ప్రజలకు ముందస్తు సమాచారం అందజేసి గంట నుండి గంటన్నర పాటు ఆయా ఫీడర్ల పరిధిలో విద్యుత్ కోతలు విధించి పనులు చేస్తున్నారు. ఉదా.. నేడు 24వ తేదీ శుక్రవారం ఈ క్రింది ప్రాంతాల్లో కొమ్మల నరికివేత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దక్షిణ తెలంగాణ విద్యు త్ శాఖ ఉన్నతాధికారులు వివరిస్తున్నారు. ఉదయం 11.00 గంటల నుండి 12.30 వరకు 11కెవి క్రిత్రి యా హోటల్ ఫీడర్ పరిధిలో ప్రధాన రహదారి మొ దలు ఏడిపి మెయిన్ రోడ్, పోలో హోటల్ ఏరియా ప్రతుల్ హోండా షోరూం ఏరియా వరకు, మధ్యా హ్నం 12.30 నుండి 2.00 గంటల వరకు 11కెవి కపాడియా లైన్ ఫీడర్ పరిధిలో కపాడియా లేన్ ఏరి యా, ఏసియన్ గ్రాస్టో ఎంటరాలజీ ప్రాంతం, పెట్రోల్ పంప్ వరకు, అలాగే మధ్యాహ్నం 2.30 నుండి 4.00 గంటల వరకు 11కెవి రేణుకా ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలో రవీంద్రనగర్, శ్రీధర్ ఫంక్షన్‌హాల్ ప్రాంతం, గాంధీతాత నగర్ నుండి ఎంఆర్‌ఓ ఆఫీస్ పరిసరాలు, ఎస్‌బిఐ బ్యాంక్ ఏరియా వరకు, సా యంత్రం 4 గంటల నుండి 5.00 గం.ల వరకు 11 కెవి ఆనంద్ నగర్ ఫీడర్ ఏరియా పరిధిలో ట్రైయాంగిల్ పార్కు ఏరియా, పోస్ట్ ఆఫీస్ ఏరియా, మస్జిద్ ప్రాంతాల్లో విద్యుత్ తీగలకు తాకే కొమ్మలను నరికి వేయనున్నారు. అటు కుద్బుల్లాపూర్ ఏరియా పరిధిలోని ఐడిపిఎల్ ఎక్స్ రోడ్స్, గాంధీనగర్ ఏరియా పరిధిలో పనులు చేయనున్నారు. ఉదయం 11.00 గంటల నుండి 12.30 గం.ల వరకు 11కెవి శ్రీసాయి కాలనీ ఫీడర్ పరిధిలో గాంధీనగర్, మారుతినగర్, వెంకట్‌రామిరెడ్డి నగర్ ఏరియా, మద్యాహ్నం 1.30 గం.ల నుండి 3.00 గం.ల వరకు 11 కెవి గిరినగర్ ఫీడర్ పరిధిలోని హనుమాన్ టెంపుల్ ఏరియా, ఏపిహెచ్‌బి కాలనీ, విజయ్ కృష్ణా ఆర్కేడ్, గురుమూర్తి నగర్ ఏరియా వరకు, అలాగే మధ్యా హ్నం 3.30 గం.ల నుండి 5.00 గం.ల వరకు 11 కెవి చింతల్ ఏరియా పరిధిలోని చింతల్ మెయిన్ రోడ్డు, అయ్యప్ప టెంపుల్ చింతల్ బస్ స్టాప్ ఏరి యా వరకు కొమ్మలను నరికి విద్యుత్‌కు అంతరా యం కలగకుండా చూస్తారు.

వంగా గీత ముందు జాగ్రత్త?

వైఎస్‌ఆర్‌సిపి ఫైర్‌బ్రాండ్ వంగా గీత మరోసారి వార్తల్లోకి ఎక్కారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురం నుంచి పోటీ చేయడంతో ఆమెపై జాతీయ స్థాయిలో చర్చలు జరిగాయి. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ను ఢీకొనడమే అందుకు కారణం. సర్పంచ్ నుంచి ఎంపి వరకూ ఎన్నో హోదాల్లో సేవలు అందించిన గీత పిఠాపురం నుంచి సులభంగా గెలుస్తారని వైఎస్‌ఆర్‌సిపి నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గాజువాక, భీమవరం నియోజకవర్గాల నుంచి పోటీ చేసి, రెంటిలోనూ పరాజయాన్ని ఎదుర్కొన్న పవన్‌కు మరోసారి ఓటమి తప్పదని జోస్యం చెప్తున్నారు. జనసేన శ్రేణులు మాత్రం పవన్ కనీసం లక్ష ఓట్ల తేడాతో గెలుస్తారని ప్రచారం చేస్తున్నాయి. ఎవరి ధీమా ఎలావున్నా.. పవన్ ప్రధాన ప్రత్యర్థి గీత ఇటీవల ఒక ప్రముఖ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చిరంజీవి, పవన్, నాగబాబుపై ప్రశంసల జల్లు కురిపించడం పలు అనుమానాలకు తావిస్తున్నది. మొదటి నుంచి తాను 'మెగా ఫ్యామిలీ' అభిమానురాలినని ఆమె చెప్పుకొచ్చారు. చిరంజీవి అంటే ఎంతో గౌరవం ఉందన్నారు. పవన్‌ను ఎవరైనా విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. నాగబాబుపైన కూడా ఆమె సానుకూల వ్యాఖ్యలు చేశారు. ఆమె అంత హఠాత్తుగా ఎందుకు మెగా ఫ్యామిలీని కీర్తించడం ప్రారంభించిందనేది ఎవరికీ అర్థం కావడం లేదు. ఇదంతా రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తిగత అభిప్రాయాలా లేక తన ఓటమి తప్పదన్న అనుమానంతో, ముందస్తు జాగ్రత్తలా అనేది ప్రశ్న. ఎందుకంటే, ఆ ఇంటర్వ్యూ సినిమాలకు సంబంధించింది కాదు. వ్యక్తిగత ఇష్టాయిష్టాలతో ముడిపడింది కాదు. పోలింగ్ ముగిసి, ఏపితోపాటు యావత్ దేశం ఆసక్తిగా ఫలితాల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో వచ్చిన ఇంటర్వ్యూ. ఫలితాల ముందు ఆమె మెగా ఫ్యామిలీని ఆకాశానికి ఎత్తేయడమే అనుమానాలకు ప్రధాన కారణం. ఎన్నికల్లో గెలిస్తే ఫరవాలేదుగానీ, ఓడితే పరిస్థితి ఏమిటనే భయంతో ఆమె వ్యూహాత్మకంగా మాట్లాడిందని, మెగా ఫ్యామిలీకి దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నదని నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడి, ఒకవేళ వైఎస్‌ఆర్‌సిపి ఓడిపోతే, జనసేన పార్టీలోకి దూకేందుకు ఆమె ఇప్పటి నుంచి రంగం సిద్ధం చేసుకుంటున్నారన్న విమర్శలు కూడా వస్తున్నాయి. ఏదిఏమైనా గీత ఇంటర్వ్యూ ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ హాట్ టాపిక్‌గా మారింది. ఆమె వ్యూహం ఏమిటో జూన్ నాలుగో తేదీ తర్వాత స్పష్టం కావచ్చు.

ప్రజాపక్షం

శుక్రవారం, మే 24

నిజం నిగ్గుతేలాలి

అత్యల్ప కాలంలోనే ప్రపంచ కుబేరుల జాబితాలో చేరిన గౌతం అదానీపై మరోసారి అవినీతి ఆరోపణలు వెలుగుచూశాయి. నాణ్యమైన బొగ్గు పేరుతో నాసిరకం బొగ్గు సరఫరా చేసి, అక్రమంగా కోట్లకు కోట్లు గడించారన్నది ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ (ఒసిసిఆర్‌పి) నివేదిక సారాంశం. గత ఏడాది హిండెన్‌బర్గ్ బయటపెట్టిన అదానీ కంపెనీల అక్రమాల చిట్టా భారత ఆర్థిక వ్యవస్థను కుదిపేసింది. స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. కొన్ని వేల కోట్ల రూపాయల ఆస్తులు ఆవిరయ్యాయి కానీ, కంపెనీల లావాదేవీలను పర్యవేక్షించే భారత సెక్యూరిటీలు మరియు ఎక్స్ఛేంజ్ బోర్డు (సెబీ) అనుమానించతగ్గ లావాదేవీలు జరిగినట్టు ఆధారాలు లేవంటూ కితాబునివ్వడంతో, అదానీ గట్టెక్కారు. కేంద్ర ప్రభుత్వ అండదండలు, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీతో ఉన్న సాన్నిహిత్యం వల్లే అదానీ వ్యవహారంపై సెబి లోతైన విచారణ జరపలేదని ప్రతిపక్ష పార్టీల ఆరోపణ. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి గెలుస్తుందని, ఆ తర్వాత నెల రోజుల్లోనే అదానీ అవినీతిపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రకటించిన కారణం కూడా అదే. హిండెన్‌బర్గ్ నివేదికలు బయటపడిన తర్వాత 'ఈ ఆరోపణల్లో నిజం లేదు' అని ప్రకటించిన అదానీ, ఇప్పుడు కూడా అదే మాట వల్లెవేశారు. అంతా పారదర్శకమంటూ తనకు తానే కితాబునిచ్చుకున్నారు. అంబానీ, అదానీల నుంచి కాంగ్రెస్‌కు ఎంత మొత్తంలో ముడుపులు ముట్టాయో చెప్పాలని ఎన్నికల ప్రచార సమయంలో చేసిన వ్యాఖ్యలు 'ఉల్టా చోర్ కొత్వాల్ కొ దాంటే' (దొంగే పోలీసును తిట్టినట్టు) సామెతను గుర్తు తెస్తున్నది. హిండెన్‌బర్గ్ ఎంతో పరిశోధన అనంతరం విడుదల చేసిన నివేదికను అప్పట్లో అదానీ తోసిపుచ్చారు. పరువు నష్టం దావా వేస్తానని బెదిరించారు. రుజువులు, సాక్ష్యాలు చూపాలని సవాళ్లు విసిరారు. ఆధారాలను కోర్టులోనే చూపిస్తామని హిండెన్‌బర్గ్ తేల్చిచెప్పడంతో, చేష్టలుడిగి.. ఆ ప్రయత్నాలు మానుకున్నారు. ఇప్పుడు అదానీ గ్రూప్‌కు బొగ్గు మరకలు అంటుకున్నాయి. అదానీ కంపెనీ ప్రభుత్వ రంగ విద్యుత్ పంపిణీ సంస్థ 'తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (టాంగెడ్కో)కు అత్యంత ఖరీదైన ఇంధనం పేరుతో నాసిరకమైన బొగ్గును విక్రయించిందని ఒసిసిఆర్‌పిఆరోపణ. అందుకు సంబంధించిన పత్రాలతోసహా ఓ ప్రముఖ మీడియా సంస్థ నివేదికను ప్రచురించింది. తక్కువ నాణ్యతగల బొగ్గును సరఫరా చేయడం ద్వారా అదానీ గ్రూప్ భారీ లాభాలను పొందిందని, మరోవైపు నాణ్యతలేని బొగ్గును మండించడం వల్ల వాయుకాలుష్యం ఏర్పడుతున్నదని ఒసిసిఆర్‌పి నివేదిక అంటున్నది. 2014లో ఇండోనేషియా నుంచి కొనుగోలు చేసిన నాణ్యతలేని బొగ్గును నౌకల ద్వారా తమిళనాడులోని టాంగెడ్కోకు తరలించి, నాణ్యమైన బొగ్గు పేరుతో విక్రయించారనేది ప్రధాన ఆరోపణ. ఈ లావాదేవీల్లో అదానీ సంస్థ రెట్టింపు లాభాలు ఆర్జించిందని వచ్చిన విమర్శలను అదానీ గ్రూప్ ఖండించింది. బొగ్గు నాణ్యతను స్వతంత్రంగా పరీక్షించామని తెలిపింది. కస్టమ్స్ అధికారులు, టాంగెడ్కో శాస్త్రవేత్తలు సైతం పరీక్షించినట్టు వివరణ ఇచ్చింది. నాణ్యతలేని బొగ్గు సరఫరా ఆరోపణల్లో నిజం లేదని ప్రకటించి, చేతులు దులుపుకొనే ప్రయత్నం చేసింది. కానీ, 'స్వతంత్ర పరీక్ష'లో విశ్వసనీయత ఎంత? తమకు తామే సర్టిఫికెట్ ఇచ్చుకోవడంలో అర్థం ఏమిటి? డొల్ల కంపెనీలకు, పన్ను ఎగవేతదారులకు స్వర్గధామమైన బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్‌లో సుప్రీ యూనియన్ ఇన్వెస్టర్స్ లిమిటెడ్ రిజిస్టర్ కావడం నుంచి, సింగపూర్‌కు అదానీ గ్లోబల్ పిటిఇ కంపెనీ ఇన్‌వాయిస్ జారీ చేయడం వరకూ అడుగడుగునా డొల్లతనమే. ఈ లావాదేవీల్లో మోసాన్ని ఒసిసిఆర్‌పి వివరించినప్పటికీ, అదానీ బుకాయించడం విచిత్రం. 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే అదానీ అక్రమాలపై జెపిసి వేస్తామని రాహుల్ ప్రకటించడం ఆహ్వానించతగిన పరిణామం. దేశ ప్రయోజనాలపై మోదీ సర్కారుకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, అదానీ అవినీతిపై లోతైన విచారణ జరపాలి. నిజానిజాలు వెలికితీయాలి. ఆరోపణల నిగ్గుతేల్చాలి. అదానీ అన్నట్టు అంతా పారదర్శకమేనని తేలితే శుభం కార్డు పడుతుంది. లేకపోతేనే, ప్రత్యక్షంగా అదానీకి, పరోక్షంగా మోదీకి కష్టం, నష్టం.

బిజెపిలో కాంగ్రెస్ దడ

దేశంలో మార్పుకు సంకేతం!

సునిల్ గటడే

ఈ విధమైన దుస్థితి అజన్మ శత్రువుకు కూడా రాకూడదు. ''కాంగ్రెస్ ముక్త్ భారత్'' అంటూ సుమారు దశాబ్దకాలంపాటు లెక్కలేనితనంతో సిగ్గుమాలిన ప్రచారం చేసిన తర్వాత 'కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుంది జాగ్రత్త' అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో ఓటర్లకు హెచ్చరిక చేస్తున్నారు.2024 ఎన్నికల ప్రచారం మధ్యభాగంలో ఉన్న తరుణంలో ఎన్నో మెలికలు, మలుపులు, మార్పుల మధ్య ఈ పరిణామాలు సంభవించాయి. దీనిని అకారణ భయం లేదా మారిన కాలానికి సంకేతంగా పిలిచినప్పటికీ, భారతదేశంలో మునుపు ఎన్నడూ పుట్టుకురానంత మహానాయకుడు వచ్చాడంటూ బిజెపి తన ప్రచారంలో పదే పదే చెబుతున్న 'స్టార్ క్యాంపైనర్' స్వాతంత్ర్యోద్యమ కాలంనాటి పురాతన కాంగ్రెస్‌పార్టీని మంచికో, చెడుకోగానీ ఓటర్లకు ఒక బూచిగా చూపిస్తున్నారు. కాంగ్రెస్‌పార్టీ ఆకస్మాత్తుగా కొత్త కథనాత్మక వివరణలతో ఎన్నికల ప్రచారంలో పుంజుకోవడంతో, చేసినదంతా నాశనమైపోతుందన్న భయంతోనే ''కాంగ్రెస్ వస్తే భారత్ నాశనం అవుతుంది, హిందువులకు పుట్టగతులుండవు'' అనే ప్రచారాన్ని మోడీ ఆపేసిట్టు కనిపిస్తున్నది. ''అబ్ కీ బార్ 400 పార్'' అనే నినాదాన్ని ఎత్తుకున్నప్పుడే సిక్సర్ కొట్టామని, ఇక ఎన్నికల బాక్సాఫీసు వద్ద 'ఓట్ల ముల్లె'ను కొల్లగొట్టడమే ఒక్కటే మిగిలి ఉందనీ మోడీ, హోంమంత్రి అమిత్ షా నమ్మడమే అసలు సమస్య. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ భూభాగాన్ని వెనక్కు తీసుకురావాలంటే బిజెపికి ఈ లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లు అవసరమని అమిత్ షా ఎత్తుకున్న కొత్త రాగం కూడా ఎవరినీ రంజింపజేయలేదు. దానిబదులు ఆయన చైనా చొరబాట్లమీద దృష్టిపెట్టి ఉంటే బాగుండేది. ''అంటే మీకు 400 సీట్లు రాకపోతే అక్రమిత కశ్మీరు భూభాగాన్ని తిరిగి వెనక్కు తీసుకురారా?'' పాకిస్థాన్ ఆక్రమించిన భూభాగాన్ని వెనక్కు తీసుకు రావాలని మేం కోరుకుంటున్నాం, కానీ అంతకంటే ముందు మీరు ప్రతిపక్షంలో ఉండకుండా ఉండాలంటే, చైనా ఆక్రమించిన ఆ 4,000 కి.మీ భూభాగాన్ని వెనక్కు తీసుకురావాలి. కానీ సమస్య ఏమిటంటే బిజెపి చరిత్రను మరచిపోవడమే కాదు, ప్రస్తుతం ఐక్యంగా ఉన్న ప్రతిపక్షం చేస్తున్న ఆ డిమాండ్లకు కూడా ప్రతిస్పందించడంలేదు. అంతేకాకుండా, 'ఇండియా' కూటమి 'తుమ్మితే ఊడిపోయే ముక్కు' లా ఉందని మోడీ అనుకుంటున్నారు. ప్రతిపక్షాలను నిలువరించి మోడీని శాశ్వతంగా అధికారంలో నిలబెట్టడం కోసం తంటాలు పడుతూ సహకరిస్తున్న ఆయన పార్టీ కూడా ప్రతిపక్షంలో ఉన్న నాయకులు అందరూ విదూషకులని నమ్ముతున్నది. రాహుల్‌గాంధీపై ''పప్పు'' అని ముద్రవేసి ఎగతాళి దండకాలతో ప్రత్యర్థిని అధిగమించేందుకు ఎడతెగని ప్రచారం చేసిన ప్రధానమంత్రి ఇక చాలా ఎక్కువగా తన ఆలోచనలనే బాగా నమ్మడం ప్రారంభించారు. ఆయనకు సంబంధించిన మరీ చెడ్డ విషయం ఏమిటంటే స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండీ ఇప్పటివరకూ ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్‌పార్టీ అతి తక్కువ స్థానాల్లో లోక్‌సభకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ ప్రచార వలలో ప్రధానమంత్రి కూడా చిక్కుకున్నారు. తాము అతి తక్కువ సీట్లకు పోటీ చేస్తున్నందువల్ల ఎన్నికలల్లో ప్రతిపక్షం విజయం సాధించిన తర్వాత కూడా 'ఇండియా' కూటమిలో పెద్దన్న పాత్ర చెలాయించబోమని కూడా తమ కూటమి మిత్రపక్షాలకు కాంగ్రెస్‌పార్టీ నచ్చజెప్పేందుకు ప్రయత్నం చేసినట్లయింది. 'వంశపారంపర్యం' అనే ముద్రను తొలగించుకోవడానికి చేసిన మరో ప్రయత్నంగా పార్టీ సీనియర్ నాయకుడు మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుణ్ణి చేయడాన్ని హీనంగా చూడటం కూడా మరో చెడ్డ విషయం. ఖర్గే పుట్టుక, అనుభవాన్ని బట్టి చూస్తే కూడా ఆయనపై ఎదురుదాడి చేయడం చాలా కష్టమైనదీ, అవివేకమైది కూడా. పార్టీ అధినేతను మార్పు చేయడంతో కాంగ్రెస్ పనితీరుపై అందరూ నొసలు పైకెత్తి ఆశ్చర్యంగా చూడటమే కాదు, దీనివల్ల ఆ పార్టీకి చాలా విశ్వసనీయత లభించింది కూడా. ఖర్గే అధ్యక్షత కూడా కాంగ్రెస్ మిత్రపక్షాలకు ఎంతో ఓదార్పు, ఉపశాంతి కలిగించింది. అదేసమయంలో ఖర్గే కాంగ్రెస్‌పార్టీకి ఎంతో విధేయుడూ, అనుభవజ్ఞుడు, పనిమంతుడూ కూడా.

మార్పుకు బీజాలు నాటిన రాహుల్‌గాంధీ పాదయాత్ర

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశమైన భారత్‌లో న్యాయం, అందరికీ సమాన అవకాశాలు, ప్రజాస్వామ్యం, లౌకికతత్వ రక్షణ వంటి నినాదాలతో కన్యాకుమారి నుండి కశ్మీరు వరకూ రాహుల్ గాంధీ చేసిన సుదీర్ఘమైన అతిపెద్ద పాదయాత్ర మార్పుకు బీజాలు వేసింది. ఆయన నినాదాలు ప్రస్తుత వాతావరణంలో భిన్నమైన ప్రపంచాన్ని చూపించాయి. రాహుల్‌గాంధీ సుధీర్ఘమైన సాహస పాదయాత్రను ప్రధానమంత్రి నిర్లక్ష్యం చేశారు. మోదీ కల్పిత, పుక్కిట పురాణ కథలను నమ్ముకున్న ఆయన పరాకుపడి ఈ పాదయాత్రను కేవలం అధికారంలోకి వచ్చేందుకు చేసిన ఒక ప్రయత్నంగా మాత్రమే చూశారు. అదేవిధంగా గణనీయమైన సంఖ్యలో ఉన్న ఒకవర్గం మీడియా కూడా ఎన్ని అభ్యంతరాలు ఉన్నప్పటికీ నరేంద్రమోదీని వెనకేసుకు వస్తూ, భారత్ జోడో యాత్రపై నిషేధం విధించాయి. నిర్లక్ష్యం చేశాయి. అనేక యూట్యూబ్ ఛానళ్ళు ప్రభుత్వ కార్యక్రమాలకు, అధికారపార్టీకీ భిన్నమైన కోణాలలో ప్రచారం చేశాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లలో స్థానికంగా ముఖ్యమంత్రి అభ్యర్థుల మొహాలను కూడా బిజెపి నిర్దేశించకపోయినప్పటికీ ఆ రాష్ట్రాలలో బిజెపి సాధించిన విజయాలు ఆ పార్టీకి సంతృప్తి భావన కలిగించాయి. ఈ ప్రయత్నంతో స్థానిక నాయకుల పాత్రను తీసేసి పార్టీలో ప్రతి ఒక్కరూ నరేంద్రమోదీని మాత్రమే ఏకైక నాయకుడుగా ముందుకు ఎగదోసేందుకు అప్రమత్తమయ్యారు. చివరకు యోగి ఆదిత్యనాథ్ హిందుత్వ ప్రచారానికి కూడా రక్షణ లేదన్నంతవరకూ ఇది వెళ్ళింది. ''ఏక్ మోదీ సబ్ పే భారీ'' అనే మాటే చాలా విభిన్నంగా బిజెపిపార్టీలో వినిపించడంతో ప్రతి ఒక్కరూ మౌనంగా ఉండిపోయారు. ''అప్నా భీ నంబర్ ఆయేగా'' అనే భావన పార్టీలోని ప్రతి ఒక్కరి హృదయాల లోలోతుల్లోనూ హత్తుకుపోయింది.

> **పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పిఒకె) భూభాగాన్ని వెనక్కు తీసుకురావాలంటే బిజెపికి 400 సీట్లు అవసరమని ఎన్నికల ప్రచారంలో అమిత్ షా వేసిన కొత్త పాచిక కూడా పనిచేయలేదు. అసలు దానికి బదులుగా సరిహద్దుల్లో చైనా దండయాత్ర, భారత సరిహద్దు ప్రాంతాల ఆక్రమణ మీద బిజెపి తన దృష్టినంతా కేంద్రీకరించి ఉంటే బాగుండేది.**

'ఇండియా' కూటమి ఆవిర్భావానికి మహారాష్ట్ర పరిణామాలు దోహదం

మహారాష్ట్రలో గడచిన మూడు సంవత్సరాలుగా సంభవించిన నాటకీయమైన రాజకీయ పరిణామాలు ప్రతిపక్షాలకు ఒక వరంలాగా కలిసి వచ్చాయి. మోదీ–షా ద్వయం మహా వికాస్ అఘాడీ (ఎంవిఎ) ప్రభుత్వాన్ని రాత్రికి రాత్రే తొలగించడంలో విజయం సాధించడం మాత్రమేకాదు, ఆ ముసుగులో ఉద్ధవ్ థాక్రేపై ప్రజలకు ఉన్న తీవ్రమైన వ్యతిరేకత కూడా అదే సమయంలో మలుపు తిరిగింది. ఈ విద్రోహం, వెన్నుపోటులకు ప్రతీకారం తీర్చుకోవడానికి ఉద్ధవ్ థాక్రే, శరద్ పవార్‌లు మహారాష్ట్రలో ప్రతిపక్షానికి దారిదీపాలుగా మారారు. కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ డి) భారతీయ జనతాపార్టీకి ఒక ఎన్నికల విభాగంగా మారిపోయిందనీ, మోదీ–షా ద్వయం ఒక్కక్షణకాలంలోనే దేన్నైనా సమూలంగా నిర్మూలించగలరన్న సంకేతాలు అంతటా వ్యాపించాయి. కానీ రాజకీయ చరిత్ర స్మృతిపథంలోకి వెళితే, ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి పదవి నుండి ఎన్.టి.రామారావును ఆ ప్రభుత్వాన్ని తొలగించడానికి ఇందిరా గాంధీ చేసిన తప్పిదమే ఈ సందర్భంగా కూడా గుర్తుకు వస్తుంది. మోదీ–షా ద్వయం మహారాష్ట్రలో ఆడిన అత్యంత కిరాకతకమైన ఆట దేశంలో 'ఇండియా' కూటమి ఆవిర్భావానికి దోహదం చేసింది. మహారాష్ట్రలో జరిగిన పరిణామాలు బిజెపిని నిశితంగా విమర్శించే పార్టీలకు తీవ్ర భయాన్ని కలిగించాయి. ఒక ఉమ్మడి లక్ష్యసాధన కోసం అందరం ఒక్కటిగా ఉండకపోతే ఏ ఒక్క రాజకీయ పార్టీకి రక్షణ ఉండదన్న భయం సర్వత్రా వ్యాపించడంతో 'ఇండియా' కూటమి ఆవిర్భవించింది. కష్టకాలంలో ఆదుకోవడానికి, ఒకరిపై మరొకరు ఆధారపడి సహాయం పొందడానికి, క్రమంగా విస్తరించడానికి 'ఇండియా' కూటమి వేదిక పార్టీలకు అపారమైన అవకాశాలు కల్పించింది. ప్రతిపక్ష ఐక్యత ప్రయత్నాలు, ఆ లక్ష్యాలపట్ల ఒకప్పుడు ఎంతో ఉదాసీనంగా నిర్లక్ష్యం ప్రదర్శించిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఒకసారి కాంగ్రెస్‌తో పొత్తు కుదుర్చుకున్న తర్వాత ''ఇండియా'' కూటమి మనుగడ, దాని జీవన సామర్థ్యానికి భారీ ప్రచారం వచ్చింది. ''మీరు అందరూ ఏకమై, ఒక్కటిగా ఉండటంలో విఫలమైతే గనుక మిమ్మల్ని ఒంటరిని చేసి మీకు అన్యాయం చేస్తారు, అప్పుడు మీరు అధికారం లేకుండా ఉండిపోతారు'' అనేదే దీని వెనుక ఉన్న సందేశం. ఇంకా బాగా అర్థమయ్యేట్టు చెప్పాలంటే, 'ఇండియా' కూటమి ఐక్యంగా ఉండి కొంత శక్తిసామర్థ్యాలను సమకూర్చుకోవడానికి నరేంద్రమోదీ సహకారం అందించారు.

ఎన్నికల ప్రచారంలో మోదీ వెర్రిమొర్రి ఆరోపణలు

తన స్వప్రయోజనాలకోసం ముఖ్యమంత్రి పదవికోసం రాజకీయాలు చేసే పల్టూ రామ్ (నితీశ్ కుమార్) వలలో బిజెపి చిక్కుకుంది. వివిధ కారణాల రీత్యా బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన మూలాలను కోల్పోవడం ప్రారంభించిన తర్వాత పాట్నాలో పల్టూ రామ్‌చేసిన రాజకీయాల వలలో బిజెపి చిక్కుకోవడంతో కూడా ప్రతిపక్షాలకు మరింత పోరాటశక్తి లభించింది. రాజకీయ చక్రభ్రమణం సంపూర్ణత్వస్థాయికి చేరినట్లు పరిస్థితులు కనిపిస్తున్నాయి. ముఖేశ్ అంబానీ, గౌతమ్ అదానీ ఇద్దరూ నల్లధనాన్ని ట్రక్ ఆటోల్లో తీసుకు వెళ్ళి కాంగ్రెస్‌కు, రాహుల్‌గాంధీకి ఇచ్చి వచ్చారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్నికల ప్రచారంలో చేసిన వెర్రిమొర్రి ఆరోపణ కూడా ఆ గ్రాండ్ ఓల్డ్ కాంగ్రెస్ పార్టీ చాలా గట్టిపోటీ ఇస్తోందన్న విషయాన్ని పరోక్షంగా మోదీ అంగీకరించినట్లయింది. 2024లో జరుగుతున్న 18వ లోక్‌సభ ఎన్నికల్లో ఎలాంటి మాయాజాలం లేకపోయినాగానీ ఒక అద్భుతం సృష్టించే శక్తిసామర్థ్యాలు ఈ ఎన్నికలకు ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి 140–160 కంటే ఎక్కువసీట్లు వచ్చే అవకాశం లేదని రాహుల్‌గాంధీ చెబుతుండగా, కాంగ్రెస్‌పార్టీకి 50 కంటే ఎక్కువ సీట్లు రావని నరేంద్రమోదీ నమ్ముతున్నారు. జూన్ నాలుగో తేదీన వెలువడే ఎన్నికల ఫలితాలే ఎవరు విజయం సాధిస్తారో తేలిపోతుంది. పాలకవర్గాలపై అంచనాలు, ఆశలూ రోజు రోజుకూ విపరీతంగా పెరిగిపోతున్న ఈ 21వ శతాబ్దంలో ఒక రాజకీయపార్టీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం అంత సులభమైన విషయమేమీ కాదు. జవహర్‌లాల్ నెహ్రూపై దుమ్మెత్తిపోయడం, ఆ పిల్ల చేష్టలు చాలా సులభమేగానీ, ఎన్నికల్లో గెలుపు మాత్రం కాదు.

(దక్కన్ క్రానికల్ సౌజన్యంతో)

అవిశ్రాంత యోధుడు.. ఆదర్శాల వీరుడు..

నేడు నల్లమల గిరిప్రసాద్ 27వ వర్ధంతి

నూనూగు మీసాల ప్రాయంలో రాజకీయాల్లోకి అడుగిడింది మొదలు తుదిశ్వాసవరకు ప్రజలపక్షాన పోరాడిన యోధుడాయన. నిర్బంధాలు, నియంతృత్వమే కాదు తుపాకీ తూటాలు సైతం ఆయనను ఆపలేకపోయాయి. 16 సంవత్సరాల ప్రాయంలో ఆంధ్రమహాసభ సభ్యత్వ సేకరణతో మొదలై యాభై సంవత్సరాలపాటు సాగిన రాజకీయప్రస్థానంలో ఏనాడు విశ్రమించని అవిశ్రాంత పోరాటయోధుడు ఆయన. ఆయన మరణించి 27 సంవత్సరాలు గడిచినా ప్రజా ఉద్యమాలు, రాజకీయ నిబద్ధత అనగానే గుర్తుకువచ్చే పేరు నల్లమల గిరిప్రసాద్. 1931 ఏప్రిల్ ఆరవతేదీన ఖమ్మంజిల్లా మధిర మండల పరిధిలోని తొండల గోపవరం గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించారు. మద్రాస్ కళాశాలలో ఉన్నతవిద్య చదువుతుండగా తెలంగాణలో నిజాంకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటం గురించి తెలుసుకున్నాడు. మద్రాస్‌నుంచి ఇంటికిచేరిన ఆయన నేరుగా అప్పటి ఆంధ్రమహాసభ నాయకులతో చర్చించి ఉద్యమంలోకి అడుగిడారు. 1947లో ఆంధ్ర మహాసభ సభ్యునిగా మారి గ్రామ రక్షణ దళాలకు నాయకత్వం వహించాడు. ఆ తర్వాత కమ్యూనిస్టుగా భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి నిర్మూలన, విముక్తి కోసం జరిగిన ప్రజా పోరాటానికి నాయకత్వం వహించాడు. నిజాం రక్కసిమూకలు గ్రామాలపైపడి దాడులు చేయడం ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటమాడుతున్న సమయంలో కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రమహాసభ నేతృత్వంలో సాగిన తెలంగాణ రైతాంగపోరాటంలో గిరిప్రసాద్ సాయుధుడై పోరాడాడు.

నల్లమల ప్రసాద్ నుండి గిరిప్రసాద్ ..

సాయుధపోరాటంలో దళనాయకునిగా పాల్వంచ ఏజెన్సీలో గిరిప్రసాద్ పనిచేశారు. గిరిజనులను సమీకరించి జమీందార్లు, జాగీర్దార్లు, రజాకార్లు స్వాధీనంలో ఉన్న వేలాదిఎకరాల భూమిని పేదలకు పంచుతూ ముందుకుసాగాడు. గిరిదళమంటే ఆరో జుల్లో నిజాం సైనికుల వెన్నులో వణుకు పుట్టేది. గ్రామాలను విముక్తిచేస్తూ ముందుకు సాగుతున్న క్రమంలో గిరిప్రసాద్‌ను ఎలాగైనా అంతమొందించాలని వ్యూహరచనచేసిన భారతసైన్యం కాపుకాచింది. ఒక గ్రామంలో స్థావరం ఏర్పరచుకుని గ్రామస్తులను పోరాటాలకు సన్నద్ధంచేస్తూ భూపంపిణీకి సిద్ధమవుతున్న దశలో ఒక్కసారిగా సాయుధ దళాలు గిరిదళంపై విరుచుకుపడ్డాయి. ఈ క్రమంలో గిరిప్రసాద్‌కు తూటాలు తగిలి రక్తపుమడుగులో పడిపోయాడు. తెల్లవారి రక్తపు మడుగులో కొనఊపిరితో ఉన్న గిరిప్రసాద్‌ను అక్కడి గిరిజనులు తమ గుడిసెలలోకి తీసుకెళ్లి నాటు వైద్యం అందించి రక్షించుకున్నారు. అదేసమయంలో సింగరేణి కాలరీస్‌వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపకుడు దేవూరి శేషగిరిరావును పోలీసులు కాల్చిచంపారు. ఆయన పేరులోని గిరిని తన పేరుముందు ఉంచుకుని అప్పటివరకు నల్లమలప్రసాద్‌గా ఉన్న ఆయన నల్లమల గిరిప్రసాద్‌గా మారాడని ప్రసిద్ధి. దీనితోపాటు కాల్పుల తర్వాత గిరిజనంతో మమేకమైన గిరిప్రసాద్ గిరిజనుల నాయకునిగా ఎదగడంతో గిరిజనులలోని గిరి కూడా కలిసొచ్చేవిధంగా గిరిప్రసాద్‌గా మారాడు. అజ్ఞాతంలో ఐదేండ్లు గడిపిన తర్వాత 1953లో ప్రభుత్వం వీరిని అరెస్టుచేసింది. అనేక కేసులుపెట్టి ఏడాది పాటు నిర్బంధించింది. ఈ కేసులలో ఏ ఒక్కటి రుజువుకాలేదు. జైలునుంచి బయటకు వచ్చిన ఆయన భారత కమ్యూనిస్టుపార్టీ ఖమ్మంజిల్లా కార్యదర్శిగా ఎన్నికై 11 ఏళ్ల పాటు పనిచేశాడు. ఆంధ్రమహాసభ సభ్యునిగా ప్రారంభమైన గిరిప్రసాద్ రాజకీయ జీవితం ఏనాడు విశ్రాంతిని కోరుకోలేదు. సమస్య ఏదైనా ఆలోచించి పరిష్కరించడం లేదా పరిష్కారమార్గాన్నిచూపే తత్వమే ఆయనను ఉన్నతశిఖరాలకు చేర్చింది. 11 ఏళ్లపాటు ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేసిన ఆయన 1962లో ఖమ్మం నుంచి శాసనసభకు ఎన్నికయ్యారు. చైనా, భారత్ సరిహద్దు సంఘర్షణ సందర్భంగా గిరిప్రసాద్‌ను అరెస్టుచేసి దేశరక్షణ చట్టంకింద జైలులో బంధించింది. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమానికి మద్దతుగా ఆయన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేశాడు. 1964లో భారత కమ్యూనిస్టు పార్టీ చీలిక సమయంలో సిపిఐ వైపు నిలబడిన గిరిప్రసాద్ పార్టీ పునః నిర్మాణానికి అహర్నిశలు కృషిచేశాడు. 1978లో సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శిగా ఎన్నికై 1991 వరకు కొనసాగారు. అపారమైన విజ్ఞాన సంపద కలిగిన గిరిప్రసాద్ 1992లో రాజ్యసభ సభ్యులుగా ఎన్నికయ్యారు. రాజ్యసభలో సిపిఐపక్ష నాయకునిగా, జాతీయ ఉపప్రధాన కార్యదర్శిగా విశిష్టసేవలు అందించారు. ఏ సమస్య అయినా అధ్యయనం చేయకుండా స్పందించడం గిరిప్రసాద్‌కు అలవాటు లేదు. ఒకప్పుడు యావత్ ఆంధ్ర రాష్ట్రం రాష్ట్ర కార్యదర్శిగా నల్లమల గిరిప్రసాద్ ప్రకటన కోసం ఎదురు చూసిందంటే అతిశయోక్తి కాదు. విపక్ష పార్టీలకు నేతృత్వం వహించిన గిరిప్రసాద్ 1985 నుంచి 1989ల మధ్య ప్రభల రాజకీయశక్తిగా ఎదిగారు. ఒక దశలో ఆంధ్రదేశ రాజకీయాలకు దిశానిర్దేశం చేశారు. అప్పటి ప్రభుత్వంపై గిరిప్రసాద్ సంధించిన ప్రశ్నలు భారతదేశ మేధావులనుసైతం ఆలోచింపజేశాయి. ప్రజా సమస్యలు, పాలకుల విధానాలపై ఆయన రాసిన వ్యాసాలు సైతం ప్రజల్లో చర్చనీయాంశలయ్యాయి. గిరిప్రసాద్ జీవితం ఆదర్శనీయం, స్ఫూర్తిదాయకం. దశాబ్దాల క్రితమే నేటి రాజకీయ తీరు తెన్నులను అంచనా వేసిన మార్క్సిస్టు తత్వవేత్త గిరిప్రసాద్. 1980 దశకంలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితులు నేతల గురించి ఆయన పలు సమావేశాల్లో ప్రస్తావించి భవిష్యత్తును వివరించాడు. రాజకీయాలు ఇప్పటిలా ఉండవని వ్యాపార ధృక్పథం అలవడి రాజకీయాలు వ్యాపారంగా మారతాయని సామాన్యులు రాజకీయాలను సేవగా భావించేవారు మనగలగడం కష్టమవుతుందని ఆయన తెలిపారు. ధనవంతులు రాజకీయాల్లో ప్రవేశించి రాజ

కీయాలను సంపాదనకోసం వినియోగించుకుంటారన్న ఆయన మాటలు ఇప్పుడు అక్షరసత్యమయ్యాయి. సుదీర్ఘకాలం రాజకీయాల్లో కొనసాగిన గిరిప్రసాద్ వ్యక్తిగతంగా ఏ విమర్శకు తావివ్వని ఆదర్శజీవితం ఆయనది. సామాన్యులనుసైతం గౌరవంగా పిలుస్తూ పార్టీ వ్యవహారాల్లో క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఇసుమంత కూడా సహించని నిబద్ధత గల నాయకుడు ఆయన. రాజకీయాలు భ్రష్టుపట్టి ప్రతీదీ వ్యాపారమై నిలకడలేని రాజకీయాలు నడుపుతూ ఎప్పుడు, ఎవరు, ఏపార్టీలో ఉంటారో తెలియని నేటినేతలకు గిరిప్రసాద్ జీవిత అధ్యయనం ఓ అవసరం. ఆయన జీవితం ప్రతిఒక్కరికి ఆదర్శం. ఆయనమార్గం నిత్యస్మరణీయం.

ఏనుగు వెంకటేశ్వరరావు, ఖమ్మం

తెలంగాణ రాష్ట్ర గీతానికి

ఎట్టకేలకు మోక్షం

లేఖలు

తెలంగాణ రాష్ట్ర గీతంను అధికారికంగా ప్రకటించడానికి దశాబ్దకాలం పట్టింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత గత తొమ్మిది సంవత్సరాలకు పైగా పరిపాలన చేసిన నాయకులకు తెలంగాణ రాష్ట్ర గీతంను అధికారికంగా ప్రకటించడానికి సమయం దొరకలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేబినెట్ సమావేశంలో 'జయ జయయే తెలంగాణ జననీ జయకేతనం' అనే గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించారు. జూన్ 2, 2014 నాటికి దశాబ్దకాలం గడిచినందుకు దశాబ్ది వేడుకలను (ఉత్సవాలను) ఘనంగా జరుపుకోవడానికి ఏర్పాట్లు పెద్ద ఎత్తున చేస్తున్నారు. అందెశ్రీ రాసిన జయ జయయే తెలంగాణ జననీ జయకేతనం అనే గీతాన్ని 6 నిమిషాల నుండి గంట ముప్ఫై నిమిషాలు (90) నిమిషాలకు ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి సంగీతంతో రాష్ట్ర గీతంగా 'జయ జయయే తెలంగాణ జననీ జయకేతనం' అనే గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా సోనియాగాంధీ ఆవిష్కరించనున్నారు. కేంద్ర ప్రభుత్వం మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాల సందర్భంగా అమృతోత్సవ ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమృతోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసి చైర్మన్‌ను, సభ్యులను నియమించింది.. జనవరి నెల 8 వ తేదీ నుంచి 22 వరకు అమృతోత్సవ ఉత్సవాలను పెద్ద ఎత్తున అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించడానికి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో కలెక్టర్లను ఉత్తర్వులు జారీచేసింది. అమృతోత్సవ ఉత్సవాల సందర్భంగా కవులను, రచయితలను, కళాకారులను సన్మానించాలని,కవి సమ్మేళనాలు నిర్వహించాలని, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రజలలో ముఖ్యంగా విద్యార్థులలో దేశ భక్తిని, జాతీయ భావనను పెంపొందించడానికి ఎంతో కృషి చేసింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు గడిచినా తెలంగాణ రాష్ట్ర గీతంను అధికారికంగా ప్రకటించకపోవడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదని అనేక మంది ఆందోళన వ్యక్తం చేశారు. మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాల సందర్భంగా అమృతోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర గీతంను అధికారికంగా ప్రకటిస్తారని భావించారు. వారి ఆశలు అడియాశలుగానే మిగిలాయి. అయితే దశాబ్ది కాలం తర్వాత తెలంగాణ రాష్ట్ర గీతానికి మోక్షం లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి సంగీతం అందించి జూన్ 2 వ తేదిన రాష్ట్ర గీతంగా విడుదల చేయడం అభినందనీయం.

డాక్టర్.ఎస్.విజయ భాస్కర్
9290826988

అడవులతోనే కదర్ల జీవితాలు మమేకం



ఎన్నో గిరిజన తెగల వారు పోడు వ్యవసాయం చేస్తారు. అడవీ ఉత్పత్తులతోపాటు వ్యవసాయ ఉత్పత్తులపైన కూడా వారు ఆధారపడతారు. కానీ తమిళనాడులోని కొయంబత్తూరు, కేరళలోని కొచ్చిన మధ్య, కొండ సరిహద్దుల్లో నివసించే కదర్లు జీవితాలు మాత్రం అడవులతో మమేకమయ్యాయి. వారు జీవనం కోసం అటవీ ఉత్పత్తులపైనే ఆధారపడతారు. వ్యవసాయం చేయరు. ఆకులతో కప్పిన ఆశ్రయాలే వారి ఇళ్లు. పక్కా ఇళ్లుగానీ, ఉపాధికి అవసరమైన స్థలాల అభివృద్ధిగానీ చేపట్టరు. తమిళనాడులోని అన్నామలై టైగర్ రిజర్వ్‌లో చోటు చేసుకున్న ఏనుగుల దాడి ఘటనలో రవి అనే 54 ఏళ్ల కదర్ గిరిజనుడు మృతిచెందడంతో, ఈ తెగపై చర్చ జోరుగా సాగుతున్నది. ఏనుగులదాడుల్లో మరణాలు కొత్తకాకపోయినా, కదర్ గిరిజనుడు మృతి చెందడం మాత్రం వార్తల్లోకి ఎక్కింది. ఎందుకంటే, శతాబ్దాలుగావారు ఏనుగులతోనే కలిసే జీవిస్తున్నారు. ఒకరకంగా చెప్పాలంటే, ఎనుగుల గుంపులతో కలిసే ఉంటారు. అందుకే, కదర్ గిరిజనుడిపై ఎనుగులగుంపు దాడి చేయడాన్ని అత్యంత అరుదైనసంఘటనగా పేర్కొంటున్నారు. తేనె, మైనం, సాగో, ఏలకులు, అల్లం, గొడుగు కర్రలను సేకరించి, మైదాన ప్రాంతాల్లో తీసుకెళ్లి, వస్తు మార్పిడి విధానంలో తమకు అవసరమైన సామాగ్రిని తెచ్చుకుంటారు. అడవినివిడిచి బయటకు వచ్చినప్పటికీ, పనిపూర్తయిన వెంటనే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా తిరిగివెళ్లిపోవడం వారి నైజం. వీరు కన్నడ, తమిళ భాషలు మాట్లాడతారు.

విషాదంగా మారుతున్న ఈత సరదా

పాఠశాలలు, విద్యాసంస్థలకు వేసవి సెలవులు రావడంతో, సెలవు దినాల్లో ఈత సరదా.. విషాదకరంగా మారుతుంది. చిన్నారులు, యువత ఇంతకెళ్లి మృత్యువాత పడుతున్న ఘటనలు ఈమధ్య చాలా వెలుగు చూస్తున్నాయి. అవి ఎంతో కలచి వేసేలా విషాదాంతమవుతున్నాయి. స్నేహితులతో కలిసి వెళ్లి, మిత్రులు సవాలు చేయడంతోనో, ఇతరుల ప్రోత్సాలంతోనో కుంటలు, చెరువుల్లోకి దిగి మరణిస్తున్నారు. అయితే రక్షణలేమి చర్యలతోనే ఈ విషాదాలు చోటుచేసుకుంటున్నాయి. తల్లిదండ్రులు, సంరక్షకులు, పెద్దల పర్యవేక్షణ లేకపోవడం ఇందుకు ముఖ్య కారణాలుగా నిలుస్తున్నాయి. పిల్లల, యువత ఈత సరదా.. తల్లిదండ్రులకు కడుపు శోకం మిగులుస్తున్నాయి. ఈత నేర్చుకోవాలనుకునే వాళ్లు తల్లిదండ్రులు, సంరక్షకులకు కచ్చితంగా తెలియజేయాలి. వారి పర్యవేక్షణలోనే నేర్చుకోవడం ఉత్తమం. అదేవిధంగా పిల్లలు, యువతను కుటుంబీకులు ఓ కంట కనిపెడుతూ ఉండాలి.

తలారి గణేష్

జూన్ 12లోపు పాఠశాలల పనులన్నీ పూర్తి కావాలి

స్కూళ్లను ఆదర్శంగా తీర్చిదిద్దండి
కలెక్టర్ పమేలా సత్పతి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : ప్రభుత్వం పాఠశాలలను బాగు చేసే అవకాశాన్ని, బాధ్యతను ఇచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలని, ముందుండి నిలబడి పాఠశాలల్లో పనులన్నీ పూర్తి చేయించాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. గురువారం గంగాధర మండలం రంగారావుపల్లి, ఆచంపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన మరమ్మత్తు పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు సంబంధించిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో పనులన్నీ మన్నికగా ఉండేలా నాణ్యతతో చేపట్టాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ముందుండి పనులన్నీ పూర్తి చేయించాలని సూచించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా టాయిలెట్స్, ఇతర మరమ్మత్తు పనులన్నీ జూన్ 12లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాల భవనాలకు సంబంధించిన ప్లాస్టరింగ్ నాణ్యతతో చేపట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలల్లో ఉన్న పాత సామాగ్రిని స్థానికంగానే విక్రయించాలని సూచించారు. అధికారులు కూడా పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వినయ్ కుమార్ , ఎంపిడివో రాము, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్కూల్స్ ప్రారంభమయ్యేలోపు సిద్ధం చేయాలి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సంవత్సరం పాటు ధరించేలా మన్నికగా యూనిఫామ్స్ కుట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నిర్వాహకులకు సూచించారు. స్కూల్లు ప్రారంభమయ్యేలోపు యూనిఫామ్స్ రెడీ చేయాలని పేర్కొన్నారు. గురువారం గంగాధర మండలం రంగారావు పల్లిలో మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సంధర్బంగా స్కూల్ యూనిఫామ్స్ కుట్టే ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. యూనిఫామ్స్ కుడుతున్న స్వశక్తి మహిళలతో మాట్లాడారు. రోజుకు ఎన్ని యూనిఫామ్స్ కుడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. దుస్తులు సంవత్సరం కాలం పాటు మన్నికగా ఉండేలా డబుల్ స్టిచింగ్ చేయాలని సూచించారు. లేకపోతే తొందరగా కుట్లు పోతాయని వివరించారు. యూనిఫామ్స్ తమ పిల్లలవే కుదుతున్నామనుకుని భావించి మంచిగా కుట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూనిఫామ్స్‌కు వాడే దారానికి సంబంధించిన ఖర్చులు తాను చెల్లిస్తానని పేర్కొన్నారు. అదేవిదంగా దుస్తులు తీసుకురావడానికి అయ్యే రవాణా ఖర్చులు చెల్లిస్తానని చెప్పారు. స్కూల్స ప్రారంభమయ్యేలోపు యూనిఫామ్స్ రెడీ కావాలని పేర్కొన్నారు. ఒకటవ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు యూనిఫాంలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కస్తూర్బా, మోడల్ స్కూల్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 30,810 మందికి యూనిఫామ్స్ అందించే ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. యూనిఫామ్స్ కుట్టే ప్రక్రియ వేగవంతంగా సాగుతున్నదని , ఇందులో స్వశక్తి మహిలలు నిమగ్నమై ఉన్నారని వివరించారు. వారు ఎంతో శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అడిషినల్ డిఆర్‌డీఏ సునీత, డీఎల్‌పిఓ రాంబాబు, తహసీల్దార్ వినయ్ కుమార్, డిపిఎం ప్రవీణ్, ఎంపివో జనార్దన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ప్రజాపక్షం / మిర్యాలగూడ : అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పర్యవేక్షణలో అన్ని ప్రభుత్వ పాఠశాల లో కనీస మౌలిక సదుపాయల కల్పనకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నామని డీఈవో బొల్లారం భిక్షపతి పేర్కొన్నారు. మండల వనరుల కేంద్రం నుంచి ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణి, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ముత్తిరెడ్డికుంట కమ్యూనిటీహాల్, శ్రీనివాస్‌నగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో యూనిఫాం కుట్టే విధానాన్ని ఆయన పరిశీలించి నాణ్యమైన దారం వాడి కుట్లు ఊడిపోకుండా రెండుసార్లు కుట్టాలన్నారు. జిల్లాలో 1280 పాఠశాలల్లో 87015 మంది విద్యార్థులకు యూనిఫాం కుట్టడానికి స్వయం సహాయక సంఘాలకు అప్పగించామని జూన్ 6లోపు ఒక జత యూనిఫాం కుట్టి పాఠశాలలకు అందించాలన్నారు. మండల విద్యాధికారులు, ఐకేపీ ఏపీఎంలు తరుచుగా పర్యవేక్షించి షెడ్యూల్ ప్రకారం పాఠశాలలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 12న పాఠశాలల పునః ప్రారంభం నాటికి విద్యార్థులు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాంలు అందించాలన్నారు. 80శాతం పాఠ్య పుస్తకాలను ఎమ్మార్సీ భవనానికి పంపించామని, త్వరగా స్కూల్ పాయింట్లకు పంపిణి చేయాలన్నారు. ఇస్లాంపుర ఉర్దూ మీడియంలో ఆయన పనులను పరిశీలించి జూన్ 10లోపు పూర్తి చేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి ప్రభుత్వ పాఠశాలలను అన్ని వసతులతో అందుబాటులో ఉంచి విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. ఆయన వెంట ఎంఈవో బాలాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ మద్దతు

ప్రజాపక్షం / మిర్యాలగూడ : నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఇండియా కూటమిలో భాగంగా ఇతర పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపాలన గాడిలో పడుతున్నందన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కూడా ప్రజా సంక్షేమ అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మద్దతు ఇస్తున్నట్లు పట్టభద్రులు మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎండి.జలీల్‌బాబా, చెన్నబోయిన నర్సమ్మ, పరంగి శాంతికుమారి, ఎంఏ.అజీజ్, ప్రవీణ్‌కుమార్, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్‌బ్యాలెట్‌కు నేడే చివరి తేదీ

ప్రజాపక్షం/ సూర్యాపేట కలెక్టరేట్ : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వేసుకునేందుకు నేడు(శుక్రవారం) చివరి గడువని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంకతో కలిసి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 22 నేటి వరకు సెంటర్‌లో 182 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. చివరి రోజు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట జిల్లా మత్స్యశాఖ అధికారి రూపేందర్ సింగ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

ప్రజాపక్షం/చౌటుప్పల్ : నకిలి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా వ్యవసాయాధికారి కె.అనురాధ తెలిపారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పలు విత్తనాల దుకాణాల్లో గురువారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు విత్తనాలను ఆధీకృత డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలని సూచించారు. విత్తనాల కొనుగోలు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విధిగా కొనుగోలు రశీదు తీసుకోవాలని చెప్పారు. విత్తనాల దుకాణాల్లో ఉన్న స్టాక్ వివరాలను ఆరా తీశారు. ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని, బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే క్రిమినల్ కేసు పెడతామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో చౌటుప్పల్ మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు,సిబ్బంది పాల్గోన్నారు.

ఎసిబి వలలో డిప్యూటీ తహశిల్దార్

ప్రజాపక్షం/చర్ల : చర్ల డిప్యూటీ తహశిల్దార్ గురువారం ఏసిబి వలలో చిక్కారు. పట్టా చేసేందుకు డబ్బులు డిమాండ్ చేసి తీసుకుంటుండగా ఏసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. చర్ల మండల పరిధిలోని దండుపేట గ్రామానికి చెందిన కర్ల రాంబాబు అనే వ్యక్తి 3ఎకరాల భూమిని గిరిజనేతరుల నుండి కొనుగోలు చేశాడు. సదరు భూమి తన భార్య రాజేశ్వరి పేరిట పట్టా చేయాలని డిప్యూటీ తహశిల్దార్ భరణిబాబుని కోరడంతో రూ. 50 వేలు డిమాండ్ చేశాడు. కాగా ముందస్తుగా రూ.20 వేలు ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారు. పట్టా చేసేందుకు డబ్బులు డిమాండ్ చేసిన విషయాన్ని రాంబాబు ఏసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఏసిబి ఆధికారులు నిఘా పెట్టి రంగులు అద్దిన రూ.20 వేలు ఇస్తుండగా నేరుగా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్‌పి రమేష్ తెలిపారు. అవినీతి అధికారిని ఆదీనంలోనికి తీసుకుని కోర్టులోహాజరు పరిచినట్లు చెప్పారు. కాగా బూర్గంపాడు మండలంలో కూడా ఇదే తరహాలో ఆయన గతంలో లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు చిక్కడం గమనార్హం. చర్ల మండలంలో మొదటి సారిగా ఏసిబి దాడులు జరగటంతో అక్కసారిగా అంతా హవాక్కయ్యారు.

పలువురికి ఎమ్మెల్యే విజయుడు పరామర్శ

ప్రజాపక్షం/ అలంపూర్ : అనారోగ్యంతో బాధపడుతున్న పలువురి నాయకులను, కార్యకర్తలను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కర్నూలులో గురువారం పరామర్శించారు. రాజోలి మండల పరిధిలోని చిన్న ధన్వాడ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న విజయభాస్కర్ రెడ్డిని అమీలియో ఆసుపత్రిలో పరామార్శించారు. ఇటిక్యాల మండలంలోని కొండేరు గ్రామానికి చెందిన బీసన్న కుమారుడు ప్రభుదాస్‌ను పరామర్శించారు. ఉండవెల్లి మండల పరిధిలోని పుల్లూర్ గ్రామానికి చెందిన చంటి కుమారుడికి అపెండెక్స్ ఆపరేషన్ అయిన విషయం తెలుసుకొని కర్నూలు జిజిహెచ్‌లో వారిని పరామార్శించారు. అలాగే ఇటిక్యాల మండల పరిధిలోని శనగపల్లి గ్రామానికి చెందిన బోయ లింగన్న ఆక్సిడెంట్ అయ్యి కర్నూలులో చికిత్స పొందుతున్న వారిని, పుటాన్ దొడ్డి గ్రామానికి చెందిన చిన్నయ్య అనారోగ్యంతో అమీలియో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఎమ్మెల్యే పరామార్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పలువురు ఉన్నారు.

ప్రభుత్వంపై మరింత విశ్వాసం పెరిగేలా పనిచేయండి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అమలు చేస్తున్న చేయబోతున్న హామీల అభివృద్ధి సంక్షేమ పట్ల ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా ప్రతీ ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఆయన కాంగ్రెస్ ముఖ్య నాయకులతో వెళ్లి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని పుట్టిన రోజు సందర్భంగా మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మూడు రోజుల్లో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మండలం నుండి భారీ మెజారిటీ ఇవ్వాలనీ సంస్థాగతంగా పార్టీని తిరుగులేని శక్తిగా మార్చేందుకు ప్రతి కార్యకర్త నాయకులు సైనికులుగా పని చేయాలని ఆయన కోరినట్లు తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు విద్యా, వైద్యం, ఉపాధి, ఉద్యోగ పారిశ్రామిక వ్యవసాయ సమగ్ర సమూల అభివృద్ధి, అన్ని వర్గాల అభ్యున్నతి నినాదంగా ప్రజల్లోకి వెళ్లి ప్రత్యర్థులకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ప్రతి చోట గెలుపు జెండా ఎగురవేయాలని దిశా నిర్దేశం చేసినట్లు చెప్పారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవకుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి,ముప్పిడి శ్రీనివాస్, మచ్చ కిరణ్‌లు మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.

నేడు నల్లమల గిరిప్రసాద్ వర్ధంతి

ప్రజాపక్షం/ ఖమ్మం : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఉప ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ 27వ వర్ధంతి ఈనెల 24న శుక్రవారం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు పాత బస్టాండ్ వద్ద గిరిప్రసాద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. 10 గంటలకు గిరిప్రసాద్ భవన్‌లో వర్ధంతి సభ జరుగుతుందని ఈ సభలో సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. పార్టీ కార్యకర్తలు, గిరిప్రసాద్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రసాద్ కోరారు.

కౌంటింగ్ ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ హనుమంతు జెండగే

ప్రజాపక్షం/యాదాద్రి : జూన్ 4వ తేదీన నిర్వహించే భువనగిరి పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కే.జెండగే తెలిపారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆయన భువనగిరి పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, నోడల్ అధికారులతో సమావేశమై పార్లమెంట్ కౌంటింగ్ కోసం చేపట్టే ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. కౌంటింగ్ ప్రక్రియలో ఓటు గోప్యత చాలా ముఖ్యమని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ నుండి కౌంటింగ్ హాలుకు, కౌంటింగ్ అనంతరం తిరిగి స్ట్రాంగ్ రూముకు ఇవిఎం యంత్రాలను సీల్ వేసి భద్రపరచే ప్రక్రియలో ప్రతి దశలో కూడా ఎన్నికల నిబంధనలను పక్కాగా పాంటించాలని సూచించారు. కౌంటింగ్ కమ్యూనికేషన్ ప్లాన్, కౌంటింగ్ ఏజెంట్ల నియామకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఏర్పాట్లు, సీల్ వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. కంప్యూటర్స్, స్కానర్స్, ప్రింటర్స్, స్టేషనరీ, కౌంటింగ్ సెంటర్లో కావలసిన వసతులు, ఫర్నీచర్, త్రాగునీరు, టిఫిన్, భోజన తదితర ఏర్పాట్లను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పక్కాగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప ఎన్నికల అధికారి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, భువనగిరి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఓ అమరేందర్, ఆలేరు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, మునుగోడు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి.సుబ్రహ్మణ్యం, నకిరేకల్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పూర్ణచందర్, తుంగతుర్తి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి బి.ఎస్.లత, జనగాం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి.కొమరయ్య, ఇబ్రహిం పట్నం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కె.అనంతరెడ్డి, నోడల్ అధికారులు, ఎంకోర్ ఆపరేటర్స్, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి, బిఆర్ఎస్‌లు పట్టభద్రుల ద్రోహులు

ఎమ్మెల్యే బాలునాయక్

ప్రజాపక్షం/దేవరకొండ : దేవరకొండ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిటైర్డ్ ఉద్యోగుల సమావేశంలో హాజరై బిజెపి, బిఆర్ఎస్ పార్టీల పట్టభద్రుల ద్రోహులని ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల కోసం శ్రమించే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కారం చేసేందుకు కృషి చేస్తుందనిప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి నిరుద్యోగులను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, దేవేందర్, రాంసింగ్, పట్టణ అధ్యక్షులు యునుస్, కృష్ణయ్య, రిటైర్డ్ సంఘం అధ్యక్షులు నర్సింహా, నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో ఎమ్మెల్యే కుంభం ప్రచారం

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కొరకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం భువనగిరిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని కోర్టులో న్యాయవాధులను, మదర్ తెరిస్సా జీనియస్ హైస్కూల్‌లో ఉపాధ్యాయులను, జాగృతి కళాశాలలో పట్టభద్రులను కలిసి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోత్తంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశ్, మాజి మార్కెట్ కమిటి చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్, నాయకులు మల్లేశం, కరస్పాండెంట్ సూర్యనారాయణ, అడ్వకేట్లు కుక్కదూగ సోమయ్య, యాదగిరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జూన్ 3 నుండి ఎస్ఎస్‌సి సప్లమెంటరీ పరీక్షలు

ప్రజాపక్షం/ సూర్యాపేట కలెక్టరేట్ : జిల్లాలో ఎస్ఎస్‌సి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు రెండు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 3 నుండి 13 తేదీ వరకు ఉదయం 9:30 గంటల నుండి 12:30 వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో హుజూర్‌నగర్ ఉన్నత పాఠశాలలో, జిల్లా కేంద్రంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో 217 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులు, సిబ్బంది, పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్‌లకు చరవాణి అనుమతి లేదని తెలిపారు.

రానున్నది తరుణవ్యాధుల కాలం

కీటకజనిత వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు
గ్రామాల్లో రక్తనమూనాల సేకరణ
మన్యంలో 142 హైరిస్క్ గ్రామాలు

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : తరుణ వ్యాధుల కాలం తరుముకొస్తోంది. వాతావరణంలో క్రమంగా చోటు చేసుకుంటున్న మార్పులతో మరి కొద్ది రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానుంది. కీటక జనిత వ్యాధుల కారణంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మన్యంలో ప్రతీ ఏటా అనేక కేసులు నమోదవుతున్నాయి. పలు సందర్భాల్లో అనేక మంది మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్య, డెంగీ జ్వరాల భారిన పడి మృతి చెందిన సంఘటనలు మన్యంలో ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులు తారసపడకుండా వైద్య ఆరోగ్యశాఖ ముందస్తు చర్యలకు పూనుకుంటోంది.

ముందస్తు చర్యలు

మన్యంలో కీటకజనిత వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. అయినప్పటికీ ఏటా జ్వర పీడితుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. సీజన్‌లో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు రోగులతో క్రిక్కిరిసి పోవడమే ఇందుకు నిదర్శనం. అయితే మన్యంలో వైద్యఆరోగ్యశాఖ ఆయా గ్రామాల్లో ఇప్పటికే 10 వేల రక్తపూతలు సేకరించారు. మలేరియా, డెంగీ, చికున్ గూన్య, టైఫాయిడ్ వంటి కీటకజనిత వ్యాధులు రాకపోయినప్పటికీ ముందస్తు రక్తపూతలు తీసుకుని పరీక్షలు చేస్తున్నారు. ఎక్కువగా గొత్తె కోయ గ్రామాలకు చెందిన వారు వారి స్వగ్రామాలైన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. అలాంటి క్రమంలో వారిలో కీటకజనిత వ్యాధుల లక్షణాలు పుష్కలంగా ఉంటాయని, ప్రస్తుత రోజుల్లో అవి బయటపడక పోయినప్పటికీ సీజన్ ప్రారంభం కాగానే వారు జ్వరాల భారిన పడుతుంటారని చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితులను ముందస్తుగా గుర్తించేందుకు రక్తపు పూతలు సేకరించి ముందస్తు చర్యల్లో భాగంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు.

ప్రస్తుతం 142 హై రిస్క్ గ్రామాలు

మన్యంలో హైరిస్క్ గ్రామాలు సుమారు 142 ఉన్నట్లు వైద్యారోగ్యశాఖ లెక్కలు చెబుతోంది. గత ఏడాది 297 హై రిస్క్ గ్రామలు ఉండగా, ఈ ఏడాది వాటి సంఖ్య తగ్గినట్లు చెబుతున్నారు. అయితే వై.ఆ శాఖ చూపే లెక్కలకు వాస్తవంగా జరిగే పరిస్థితులకు పొంతన లేకుండా పోతోంది. జ్వరాల భారిన పడివారి సంఖ్య కూడా తక్కువే అని చూపుతున్నారు. కానీ యాన్యువల్ పారాసైట్స్ ఇన్సిడెంట్స్ (ఏపిఐ) భారీగానే ఉంటున్నట్లు తెలుస్తోంది. సీజనల్ వ్యాధులు కాలం వచ్చిందంటే ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు క్రిక్కిరిసి పోవడమే ఇందుకు నిదర్శనం. మన్యంలో వైద్యకశాల 1, జిల్లా ఆస్పత్రి 1, ఏరియా ఆస్పత్రులు 2, సివిల్ ఆస్పత్రులు 8, పిహెచ్‌సిలు 39, సిహెచ్‌సిలు 8, సబ్ సెంటర్లు 329, పల్లె దవాఖానాలు ఉన్నాయి. వీటి పరిధిలోని హై రిస్క్ గ్రామాలు పూర్తి అటవీ ప్రాంతాల్లో ఉండటంతో వర్షాకాలం పరిస్థితులు తారుమారు అవుతుంటాయి. ప్రజలకు అవగాహన కల్పించినప్పటికీ ఆయా గ్రామాల పరిస్థితుల మూలంగా జనం జ్వరాల భారినపడుతుంటారు. మరో ప్రక్క వైద్య శిబ్బంది పనితీరుపై అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

దోమల మందు పిచికారీకి రంగం సిద్ధం

హై రిస్క్ గ్రామాల్లో దోమల మందు పిచికారీ చేసేందుకు జిల్లా మలేరియా శాఖ రంగం సిద్ధం చేసింది. ఇప్పటికే గుర్తించిన హై రిస్క్ గ్రామాల్లో రక్తపు పూతలు సేకరించిన వారు, వానా కాలంలో ఎలాంటి రోగాల భారిన పడకుండా కీటకజనిత వ్యాధుల నివారణ కోసం మలేరియా మందు పిచికారీ చేస్తుంటారు. సీజన్‌లో ఆయా గ్రామాల్లో రెండు సార్లు పిచికారీ చేయాల్సి ఉంటుంది. ఇందు కోసం ఆశాఖ ప్రణాళికలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు సమర్పించారు. వానలు పండే సమయానికి మలేరియా మందు హై రిస్క్ గ్రామాల్లో పిచికారీ చేస్తామని జిల్లా మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డా.స్పందన తెలిపారు.

కమ్యూనిస్టులు లేకపోతే దేశానికి భవిష్యత్తు లేదు

మహోన్నత వ్యక్తి పెన్నా అనంతరామశర్మ
సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ప్రజాపక్షం /నల్లగొండ ప్రతినిధి : సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి తెలంగాణ రైతంగ పోరాట యోధులు, పెన్నా అనంతరామ శర్మ అని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో ఏర్పాటు చేసిన ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎంకు ఇక భవిష్యత్తు లేదని గుడ్డిగా నమ్మి మేము ముందుకు పోవడం లేదని కమ్యూనిస్టు లేకపోతే దేశానికి భవిష్యత్తు లేదని అన్నారు. అనంత రామ శర్మ ఆదర్శ కమ్యూనిస్టుగా జీవించాడని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ చిన్న వయసు నుండి ఎర్రజెండా పట్టి మరణించే వరకు ఎన్నో పోరాటాలు చేసిన కమ్యూనిస్టు నాయకులు అనంతరామ శర్మ పోరాట పటిమ భావితరాలకు ఎంతో ఆదర్శమన్నారు. ప్రజా సమస్యల పరిస్కారం కోసం శర్మ చేసిన పోరాటంలో ఎన్నో ఆటుపోటులు, ఆటంకాలు ఎదుర్కొంటూ ముందుకు సాగాడని గుర్తు చేశారు. కమ్యూనిస్టులకు చివరికి మిగిలేది ఎర్రజెండా మాత్రమే అని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సి అలుగుబెల్లి నర్సిరెడ్డి అనంత శర్మ స్వార్థక ఉద్యమకారుడని ప్రజా ఉద్యమంలో కలిసి పనిచేశాడని అన్నారు. జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, మల్లు లక్ష్మీ, డిజి నరసింహారావు, జూలకంటి రంగారెడ్డి, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి కార్యదర్శులు మల్లు నాగార్జున రెడ్డి, ఎండి జహంగీర్, సిపిఐ సీనియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, బొల్గూరి నర్సింహా, తీర్పారి వెంకటేశ్వర్లు, తుమ్మల వీరారెడ్డి, పాలడుగు నాగార్జున, నారి ఐలయ్య,పాలడుగు ప్రభావతి, కందాల ప్రమీల, బండ శ్రీశైలం, చిన్నపాక లక్ష్మీనారాయణ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్, శాంతి సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య, సిపిఐ నాయకులు విశ్వనాథుల లెనిన్, మదార్, దోటి పాండరయ్య తదితరులు పాల్గొన్నారు.

ధ్యానం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ప్రజాపక్షం/బీబీనగర్ : రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. నాడు వరి వేస్తే ఉరి అని కేసీఆర్ అంటే ఇప్పుడు దొడ్డు వడ్లు వేస్తే ఉరి అని రేవంత్ ధోరణి రైతాంగానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రాఘవపురం, రుద్రవెల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కిషన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, వెయిటింగ్‌లో పెట్టి రైతులను ఇబ్బంది పెడుతున్నారు. 45 రోజులుగా రైతుల ధాన్యం తీసుకొచ్చి సెంటర్లలో ఎండకు ఎండుతూ వానకు నానుతూ ధాన్యం మొలకలొస్తుంటే ముఖ్యమంత్రికి ఏ మాత్రం సిగ్గనిపిస్తలేదా? కాంగ్రెస్ ప్రభుత్వం సన్న రకం వడ్ల సాగును ప్రోత్సహించాలనుకుంటే వాటికి రూ.1000 బోనస్ ఇవ్వండి, దొడ్డు వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలి. రైతుల నుండి వ్యతిరేకత కూడగట్టడానికి బీఆర్ఎస్ ప్రభుత్వానికి 10 సంవత్సరాలు పడితే కాంగ్రెస్ ప్రభుత్వానికి కేవలం ఐదు నెలలే పట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన కొనుగోళ్లు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై త్వరలోనే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, కిసాన్ మోర్చ జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రధనకార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సురకంటి రంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు పక్కీరు రాజెందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్యాగపూరితం నాంచారమ్మ చరితం

ప్రజాపక్షం/వెంకటాపూర్‌: వెంకటాపూర్ మండలంలోని రామాంజపూర్ గ్రామంలో ఎరుకల నాంచారమ్మను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ సీతక్క గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మన కట్టు బొట్టు మన పూర్వీకులు మనకు ఇచ్చిన ఆచార సాంప్రదాయలను కాపాడుకోవాలని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ఎరుకల నాంచారమ్మ దీవెనలు ప్రజా ప్రభుత్వానికి ఉండాలని వచ్చే జాతర వరకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆలయ అభివృద్ధి కృషి చేస్తామని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ఒకరు పట్టివేత

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫైన్ ఇంక్లైన్ ఆర్చి వద్ద నమ్మదగిన సమాచారం మేరకు సీఐ డీ.నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై సుధాకర్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేయుచుండగా నిగ్గుల రాజు శనిగరం గ్రామం కమలాపురం మండల అను వ్యక్తి టీఎస్ 24సి 2236 గ్లామర్ బండి పై వస్తూ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా అతని పట్టుకొని విచారించగా అతడి వద్ద 1 కేజీ 100 గ్రాముల ఎండుగంజాయిలభించగాఅతడు విచారణలో భాగంగా కుమ్మరి నాగరాజు, అలియాస్ రాజు, నడికుడా గ్రామం అతని వద్ద కొనుగోలు చేసినట్టు చెప్పగా ఇరువురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి ఇంకా ఈ కేసులో పూర్తి విచారణ చేస్తున్నామని సీఐ డీ.నరేష్ కుమార్ తెలిపారు.

పాఠశాల పనులు పూర్తి చేయాలి

ప్రజాపక్షం/ఖిలా వరంగల్‌: నిర్దేశిత గడువులోగా అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోనికౌన్సిల్‌హాల్‌లో బల్దియా వ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాల ఇంజనీరింగ్ పనుల పురోగతిపై ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ సూచనలు చేశారు. హన్మకొండలో ఏఈల వారిగా పాఠశాలల్లో పూర్తి చేసిన కొనసాగుతున్న వివిధ పనుల వివరాలను సమీక్షిస్తూ ఇంజనీరింగ్ అధికారుల సాంకేతిక నిపుణులను పనుల్లో జాప్యం లేకుండా వెంటనే పూర్తి చేయాలని వరంగల్ పరిధిలోని 85 పాఠశాలల్లో పనులు గ్రౌండ్ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. హెడ్ మాస్టర్ల లిస్టులో పనులు పెండింగ్‌లో ఉంటే అట్టి జాబితా అందజేయాలని పాఠశాలలో నిర్వహించబోయే పనుల నిర్వహణ పట్ల స్పష్టత ఉండాలని, ఎన్ని రోజుల్లో పనులు పూర్తి చేస్తారో తెలియజేయాలన్నారు. ఎస్ఈ కృష్ణారావు, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, సంజయ్‌కుమార్, డిఈలు రవికుమార్, సంతోష్‌బాబు, శివానంద్, రంగారావు, రవికిరణ్, సారంగం, అజ్మీర శ్రీకాంత్, వరంగల్ ఎంఈఓ విజయ్‌కుమార్, ఎంఎన్ఓ వరంగల్ అశోక్‌కుమార్, ఎంఎన్ఓఖిలావరంగల్ ప్రసాద్ పాల్గొన్నారు.

త్వరితగతిన ధాన్యం కొనుగోలు

ప్రజాపక్షం/పాపన్నపేట: ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు ఎవరు ఆ ధైర్యపడద్దని, మెదక్ జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని కొడపాక గ్రామంలో ధాన్యం కొనుగోలు సెంటర్ ను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొలుగోలులో రైతుల అధైర్య పడద్దని రైతులకు అండగా ఉంటామని, ధాన్యం చివరి గింజ వరకు కొంటామన్నారు.దళారులను నమ్మొద్దని, కొనుగోలు కేంద్రంలో అన్ని సౌకర్యం కల్పించామన్నారు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో కొత్త పద్ధతులపై చర్చ

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : అంతర్జాతీయ విద్యా సదస్సుకు ఒయాసిస్ విద్యా సంస్థల చైర్మన్, నిసా (నేషనల్ ఇండిపెండెంట్ అలయెన్స్) ఉపాధ్యక్షులు డాక్టర్ జన్ను పరంజ్యోతి ఈ నెల 12 నుండి వారం రోజుల పాటు జరిగిన సదస్సుకు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన ఫిన్‌లాండ్, ఇస్టోనియా, టర్కీలోని ఇస్తాంబుల్‌లో అంతర్జాతీయ సదస్సులు జరిగినాయని వివరించారు. ఆయన భారతీయ విద్యా విధానంపై మరియు వివిధ దేశాలలో అవలంభిస్తున్న విద్యా వ్యవస్థపై, మారుతున్న ఆధునిక విధానాలపై ప్రసంగించినట్లు తెలిపారు. నూతన విద్యావిధానంలో సంస్కరణ కీలక మార్పులు అమలు, ఎదుర్కొంటున్న సవాళ్ళ గురించి సదస్సులో చర్చించారు. విద్యకు సార్వత్రిక ప్రాప్యత అంతరాలను తగ్గించటం ఇది బాల్య సంరక్షణ, ఫిన్‌లాండ్‌లో విద్యా విధానంపై పరిచయం, ప్రైమరీ విద్యావిధానం, ప్రారంభ విద్య వయస్సుపై చర్చ, ఇస్టోనియాలో విద్యావిధానంలో అవలంభిస్తున్న కొత్త పద్ధతులపై చర్చించినట్లు పరంజ్యోతి పేర్కొన్నారు. వివిధ దేశాలలో అవలంభిస్తున్న విద్యావిధానం, విద్యా ప్రయోజనం, అభివృద్ధిపై సమగ్ర నివేదికను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అందజేయనున్నట్లు డాక్టర్ పరంజ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల నుంచి విద్యావేత్తలు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

స్ట్రాంగ్‌రూమ్‌ల పర్యవేక్షణ



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లోని పార్లమెంట్ ఎన్నికల ఈవిఎంలను జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ గురువారం పరిశీలించారు. జనగామ జిల్లాలోని పాలకుర్తి, స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గాల ఈవిఎంలను ఎనుముమాల మార్కెట్‌లో భద్రపర్చగా గురువారం పరిశీలించి రికార్డుల నిర్వాహన, సిసి కెమెరాలు, నిరంతర పర్యవేక్షన వంటి వాటిపై ఆరా తీశారు.

చివరి దశకు ధాన్యం కొనుగోళ్లు



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు చివరి దశకు వచ్చాయని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. గురువారం ఆయన చిల్పూర్ మండలంలోని ఐకేపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వయిస్తున్న ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు చివరి దశకు వచ్చాయన్నారు. కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు.

పంట వివరాల నమోదు తప్పనిసరి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధిః ప్రదాన మంత్రి ఫసల్ భీమా యోజన పంట బీమా రైతు చేతికి అందాలంటే రైతు ఏ పంట పండిస్తున్నాడనే వివరాలు పక్కగా నమోదై ఉండాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశమందిరంలో సంగారెడ్డి, మెదక్, సిద్ధిపేట జిల్లా వ్యవసాయశాఖ లోని సహాయ సంచాలకులు మండల వ్యవసాయాధికారులు, ఉద్యానశాఖ అధికారులు ,ప్రణాళిక శాఖాఅదికారులు ,అభ్యుదయ రైతులకు వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు (డైరెక్టర్) గోపి ,జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిథిగా విచేసారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు (డైరెక్టర్) గోపి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం జరిగినప్పుడు రైతును ఆర్థికంగా ఆదుకోనుటకు పంటల బీమా పథకం ప్రదాన మంత్రి ఫసల్ భీమా యోజన ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వానకాలం 2024 నుండి పిఎంఎఫ్ బివై స్కీమ్‌లో నిర్ణయించిదని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన ద్వారా పంట బీమా రైతు చేతికి అందాలంటే రైతు ఏ పంట పండిస్తున్నాడనే వివరాలు పక్కగా నమోదై ఉండాలన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన ప్రయోజనాలు గ్రామ సభల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఏఈఓ ల సమన్వయంతో రైతులకు ప్రదానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రయోజనాలు పొందేలా రైతుకు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ వర్క్ షాప్ కార్యక్రమంలో యూనివర్సల్ కవరేజ్ ఎంపిక చేయబడిన ఏరియాల్లోని అన్ని ఎంపిక చేయబడిన పంటలకు పంటల భీమా పథకం వర్తించేయడం రైతులకు ఉచితం రైతుల ప్రీమియం వాటాను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని సాంకేతిక ఆదారిత నమోదు ,నమోదు సమయం నుండి దిగుబడి అంచనా ,పంటనష్టం అంచనా, క్లైయిమ్ పరిస్కారం, సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించడం జరుగుతుందనే అంశాలపై మాస్టర్ ట్రైనర్ ద్వారా అవగాహన కల్పించడం జరిగిదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి, సిద్ధిపేట, మెదక్, జిల్లా వ్యవసాయాధికారులు నరసింహారావు, శివ ప్రసాద్, గోవింద్ ,సిపిఓ లు బాలచారి చంద్రశేఖర్ రాజు ,మాన్య ఉద్యానశాఖ అదికారులు ,నరసింహరావు, శివప్రసాద్, గోవింద్ సిపిఓ లు బాలశౌరి ,చంద్రశేఖర్, రాజు ,మాన్య ఉద్యాన శాఖ అధికారులు సోమేశ్వర్‌రావు, నర్సయ్య, ఆదర్శ రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

ములుకనూరు మాడల్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలు

ప్రజాపక్షం/భీమదేవరపల్లి: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు తెలంగాణ మాడల్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు ఈనెల 30 వరకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బండి కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఇంటర్‌లో చేరే విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్తమ బోధన అందించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. 2024/25 విద్యా సంవత్సరంలో ఇంటర్ మీడియట్ కోర్సుల్లో చేరే విద్యార్థుల ప్రత్యేకంగా నీట్, ఐఐటి, జెఇఇలలో శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. సాంకేతిక పరిజ్ఞానం కోసం కంప్యూటర్ శిక్షణ టాలీ, అకౌంటింగ్, ఎంఎస్ ఆఫీస్, కమ్యూనికేటివ్ ఇంగ్లీష్‌లపై సమయం కేటాయించి బోధన చేస్తామని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతామన్నారు. అన్ని వేళల వారి అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మాడల్ కళాశాలలో ప్రవేశం కోసం విద్యార్థులు గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎంజిఎంపై బిఆర్‌ఎస్ దుష్ప్రచారం

ఎంజీఎంపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తాం
వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

ప్రజాపక్షం/హన్మకొండప్రతినిధి : ప్రైవేటు ఆసుపత్రులకు మేలు చేకూరేలాగా పేదల ఆసుపత్రి అయిన వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తున్నదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మొన్నటి గాలి దుమారానికి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో కూడ కరెంట్ పోవడంతో రోగులు ఇబ్బంది పడ్డారని, వెంటనే జనరేటర్లతో తిరిగి నడిపిస్తే దానిని భూతద్దంలో చూపిస్తున్నారని, ప్రకృతి వైపరీత్యాలకు కరెంట్ పోవడం మామూలేనని, అయినా దానిపై సీఎం ఆదేశాలతో అధికారులు సందర్శించి అవసరమైన చర్యలు తీసుకున్నారని తెలిపారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలుగలేదని, అయినా కరెంట్ నిలిచిపోయిన ఘటనపై విచారణ కూడా జరిపిస్తామని,వెంటనే ఆదేశాలు కూడా జారీ చేశారని అన్నారు.గడిచిన పదేళ్ల కాలంలో ఎంజీఎంలో రిటైర్‌మెంట్లే తప్ప రిక్రూట్ మెంట్ లేదని, బీఆర్ఎస్ హయాంలో రోగులను ఎలుకలు కొరుక్కుని తిన్నా, పరికరాలు చెదలు పట్టినా ఎన్నడూఖాంచు కోలేదని అన్నారు. ఉన్న సెంట్రల్ జైలును కూల్చి 700 కోట్లు ఎత్తుకు పోయారని, నాటి ఎమ్మెల్యేలు ప్రజల సంక్షేమాన్ని మరిచి జిల్లా మీద పడి దోచుకు తిన్నారని అన్నారు. ఇక నుండి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిపై ప్రతి వారం సమీక్షిస్తామని, పేదల ఆసుపత్రిని పరిరక్షిస్తామని చెప్పారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, కార్పోరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, రాములు, మామిండ్ల రాజు,చీకటి శారదా ఆనంద్,జిల్లా ఒబిసి విభాగం చైర్మన్ బొమ్మతి విక్రం, మాజీ కార్పోరేటర్లు పుప్పాల ప్రభాకర్, వీరగంటి రవిందర్, నాయకులు బిన్ని లక్ష్మణ్, సమద్, సాంబయ్య, శ్రవన్ తదితరులు పాల్గొన్నారు

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం హన్మకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు, విత్తన వ్యాపారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని వ్యాపారులకు సూచించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లైతే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ కమిటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నకిలీ విత్తనాల నియంత్రణకు ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కమిటీ విస్తృత తనిఖీలను నిర్వహిస్తుందని అన్నారు. నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని, రైతులు కూడా నకిలీ విత్తనాలు కొని మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.తెల్లగుడ్డ సంచుల్లో ప్యాకింగ్ చేయబడిన విత్తనాలు, లైసెన్స్ పొందిన విత్తన ప్యాకెట్లను అనుకరించడం, ప్యాకింగ్ లేకుండా అమ్మే విత్తనాలు, అనుమతులు లేని మోసపూరిత వ్యక్తులు రాత్రికి రాత్రే విత్తనాలను సరఫరా చేస్తూ విక్రయించడం, విడిగా ప్యాకింగ్ లేకుండా విత్తనాలను విక్రయించే వారి పట్ల రైతులు మోస పోకుండా అప్రమత్తం చేయాలని అన్నారు.ముఖ్యంగా ప్రస్తుతం పంటల సీజన్ కావడంతో పత్తి, మిరపలోనే నకిలీ విత్తనాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. నకిలీ విత్తనాల నియంత్రణకు వ్యవసాయ, పోలీస్ శాఖల అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సెంట్రల్ జోన్ డీసీపి ఎంఎ భారి, వ్యవసాయ శాఖ జేడి రవిందర్ సింగ్, వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖల అధికారులు, విత్తన వ్యాపారులు పాల్గొన్నారు.

రైతులకు నష్టం కలిగిస్తే సహించం

జయశంకర్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : నకిలీ విత్తనాలు అమ్మితే పీడి యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా హెచ్చరించారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయపు సమావేశపు హాలులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో నకిలీ విత్తనాలు నియంత్రణ చర్యలపయో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ రైతులకుడీలర్లు, ఫర్టి లైజర్ షాపు యజమానులు నకిలి, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయించొద్దని అన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మినస్తీతే అలాంటి వారిపై పీడి యాక్ట్ నమోదు చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ నిభంధనల ప్రకారం నడుచుకోవాలని రైతులకు నష్టం కలిగిస్తే సహించబోమని తెలిపారు. మార్కెట్‌లోకి నకిలీ విత్తనాలు, పురుగుమందులు విక్రయాలు జరుగకుండా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టడం కోసం జిల్లాలో పోలీస్, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక టాస్క్ పోర్స్ టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నకిలి విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. రైతులకు విత్తనాలు అమ్మేటప్పుడు రైతులకు రశీదు తప్పకుండ ఇవ్వాలని రశీదులో రైతు పేరు, రైతు నుండి సంతకం తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ, గతంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 6 కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. మన జిల్లా మహా రాష్ట్ర, ఛత్తీష్ ఘడ్ సరిహద్దు జిల్లా కావడంతో కొంత మంది దళారులు ముఠాలుగా ఏర్పడి రైతులకు తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారని, అలాంటి వ్యక్తుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని అలాంటి వ్యక్తుల సమాచారం పోలీసులకు అందించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, వ్యవసాయ అధికారులు, ఫర్టి లైజర్ డీలర్లు పాల్గొన్నారు.

ఉపాధి పనులు వేగవంతం

ప్రజాపక్షం/జఫర్‌గడ్: ఉపాధిహామీ పనులను వేగవంతం చేయాలని జనగామ డీఆర్డీవో మొగులప్ప అన్నారు. గురువారం మండల కార్యాలయంలో పంచాయితి కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్డీవో మొగులప్ప మాట్లాడుతూ వచ్చే హరితహారంలో మొక్కలను నాటులకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని, పనికి వచ్చే ప్రతి కూలీకి కనీసం రూ.250 వేతనం పొందేలా తగు అవగాహన కల్పించాలన్నారు. అలాగే ప్రతి గ్రామం నుండి కనీసం 200మందికి తగ్గకుండా పనికి వచ్చేలా చూడాలన్నారు. జిల్లాలో జఫర్‌గడ్ మండలం ఉపాధిహామీ పని కల్పించడంలో ప్రథమస్థానంలో ఉందని అందుకు అందరినీ అభినందిస్తూ రానున్న రోజులలో కూడా ఇదే విధంగా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమన్, తదితరులు పాల్గొన్నారు.

తూకంలో కోతలు విధిస్తే చర్యలు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకంలో కోతలు విధిస్తే కఠిన చర్యలు తప్పవని, కొనుగోలు కేంద్రాలలో గాని ధాన్యం మిల్లులో యజమానులు రైతులను ఇబ్బందులకు గురిచేస్తే వెంటనే 9347416178 హెల్ప్‌లైన్ నెంబర్‌కు సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జితో కలిసి వెంకటాపూర్ గ్రామంలోని పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు వివరాలు, కొనుగోలు కేంద్రం నిర్వాహకుల వద్ద రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే నమోదు చేసి, సంబంధిత మిల్లులకు తరలించాలని సెంటర్ ఇన్‌చార్జిలను ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోత లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి అపోహాలు నమ్మకూడదని జిల్లాలోని రైతులు పండించిన 100 శాతం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడానికి జిల్లా యంత్రాంగం సిద్దంగా ఉందని తెలిపారు. రికార్డు నిర్వహణ సరిగా నిర్వహించాలని అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్థానిక అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ మేనేజర్ బి రాంపతి, డిసిఓ సర్దార్‌సింగ్ మండల ప్రత్యేక అధికారి శ్రీపతి, స్థానిక తహసీల్దార్, ఏపిఎం, తదితరులు పాల్గొన్నారు.

27లోగా ప్రీమియం బకాయి చెల్లించాలి

ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధిః కార్మికులు ,రైతులు ప్రభుత్వ బకాయిలు వెంటనే చెల్లించాలని యాజమాన్యానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు.ఈ నెల 27న ట్రైడెంట్ కర్మాగారం ప్రిమియం బకాయిలు చెల్లింపులు చేయాలని జిల్లా కలెక్టర్ సమక్షంలో కార్మికులు, యాజమాన్యం చర్చలు సఫలమైనట్లు ఈ నెల 27న కార్మికుల ప్రతినిధులతో యాజమాన్యం వేతన ఒప్పందం కోసం సమావేశం జరగనున్నట్లు తెలిపారు. జహీరాబాద్ లోని ట్రైన్ చక్కర కర్మాగారం రైతులు ,కార్మికులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన వివిధ బకాయలు మొత్తం ఈ నెల 27 తేదీలోగా చెల్లించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. బుదవారం పరిశ్రమలోని కార్మిక సంఘాల నాయకులు పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ రామ్నాథ్ కు మధ్య జిల్లా కలెక్టర్ జిల్లా కార్మిక అధికారి షుగర్ కేన్ అధికారుల సమక్షంలో చాంబర్లో చర్చలు జరిగాయి. ఈ చర్చ సందర్భంగా పాలు ఒప్పందాలు కార్మికులకు యాజమాన్యానికి మద్య కుదిరినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ట్రైడెంట్ చక్కర కర్మాగారం యజమాని కార్మికులకు వేతన బకాయిలు పిఎఫ్ . గ్యాట్యుటీ ,ఎల్ఐసి ప్రిమియం బకాయిలు మే 27 తేదిన చెల్లించాడానికి ట్రైడెంట్ కర్మాగారం మేనేజింగ్ డైరెక్టర్ రామ్నాథ్ అంగీకరించి హామీ పత్రం ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. కార్మికులకు రావలసిన వేతన బకాయలల మూడు నెలల వేతనం బకాయిలు ఈ నెల 27 న కార్మికుల ప్రతినిధులతో జరిగే ఒప్పందం మేరకు చెల్లించడానికి యాజమాన్యం అంగీకరించినట్లు తెలిపారు చక్కర పరిశ్రమ నడపడానికి సంబందించిన అన్ని రకాల చెల్లింపులు రైతుల బకాయిలు జిఎస్టీ ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఇతర పన్నులు అన్ని కలిపి జూలై 1,2024 రోజున చెల్లింపులు చేసి పరిశ్రమ తిరిగి పునః ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకోనున్నట్లు పరిశ్రమ యాజమాన్యం అంగీకరించి హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో కార్మిక శాఖ ఉప కమీషనర్ రవీందర్ రెడ్డి, కమిషనర్ రాజశేఖర్ ,కార్మిక సంఘం నాయకులు శ్రీరాములు,టైడెంట్ చక్కర పరిశ్రమ కార్మికులు యాజమాన్యం పాల్గొన్నారు.

కరాటే జాతీయ స్థాయిలో విజేతలుగా హర్షిణి, ఉజ్వల్

ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన పెద్ది హర్షిణి, పెద్ది ఉజ్వల్ షోటోకాన్ కరాటే, కెపన్ కటాస్ విభాగంలో జాతీయ స్థాయిలో విజేతగా నిలిచి గోల్డ్, సిల్వర్ మెడల్స్ సొంతం చేసుకున్నారు. గ్రామానికి చెందిన పెద్ది లక్ష్మణ్ కుమార్తె హర్షిణి, కుమారుడు ఉజ్వల్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారు. ఈ నెల 19న గోవా లో యూనివర్సల్ 369 షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇం డియా ఆద్వర్యం లో నిర్వహించిన మెగా కరాటే చాంపియన్ షిప్ టోర్నమెంట్‌లో జాతీయ స్థాయిలో విజేతగా నిలిచారు. హర్షిణి వెపన్ కటాస్ విభాగంలో గోల్డ్ మెడల్, కటాస్ విభాగంలో సిల్వర్ మెడల్, అలాగే ఉజ్వల్ వెపన్ కటాస్ విభాగంలో రెండు గోల్డ్ మెడల్స్ సాధించారు. చిన్నారుల ను హీరో సుమన్‌తోపాటు పలువురు కరాటే మాస్టర్లు అభినందించారు.

'అమీన్పూర్ పెద్ద చెరువుపై నివేదిక ఇవ్వండి'

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధిః అమీన్పూర్ పెద్ద చెరువు ఎఫ్ టి.ఎల్ బపర జోన్‌ల రిపోర్టు వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుఅధికారులను ఆదేశించారు. అమీన్పూర్ పెద్ద చెరువు శిఖం భూముల ఎఫ్టిఎల్ బఫర్ జోన్‌లకు సంబందించిన రిపోర్టులను వెంటనే సమర్పించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం అమీన్‌పూర్ పెద్ద చెరువును స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మున్సిపల్ అదికారులు ,నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెల్లు తూముల నుండి నీరు కిందికి వెళ్లే కాలువలను కలెక్టర్ పరిశీలించారు. చెరువు తూములకు సంబందించి మ్యాపులను నీరు కిందికి వెళ్లే మార్గాలను తూముల వివరాలను అధికారులు కలెక్టర్‌కు మ్యాప్ ద్వారా వివరించారు. వెంటనే చెరువుకు సంబందించిన ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్‌లకు సంబందించిన రిపోర్టులను అందజేయాలని ఈ సందర్భంగా నీటి శాఖ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో సంబందిత అదికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గొంతుక తీన్మార్ మల్లన్న

మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : ప్రజల సమస్యలు తెలిసిన వాడు ప్రశ్నించే గొంతుక జర్నలిస్టు తీన్మార్ మల్లన్న వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిద్దామని మాజీ మేయర్ వరంగల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా ప్రకాష్ రావు అన్నారు. గురువారం వరంగల్ నగరంలోని వినాయక గ్రాండ్ హోటల్ లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ప్రకాష్ రావు మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొద్ది తేడాతో ఓటమి చెందిన తీన్మార్ మల్లన్న ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ వామపక్షాలకు తరపున పోటీలో ఉన్నారని ఆయనను పట్టభద్రులంతా భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆదేశానుసారం తాము మీడియా సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఉద్యోగస్తులకు సరిగా జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉండగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతినెల ఐదో తారీకు లోపు ఉద్యోగులకు జీతాలు అందిస్తున్నట్లు ప్రకాష్ రావు వివరించారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలుపరుస్తుందని ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ద్యేయమని అలాం టి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోనూపూనూరి వీరన్న, కాంగ్రెస్ నాయకులు రాజనాల శ్రీహరి, మల్యాల వీర మల్లయ్య, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులు సకాలంలో పూర్తి చేయాలి

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ
ప్రత్యేక కమిషనర్ షఫియుల్లా

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : ఉపాధి హామీ పథకం క్రింద కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక కమిషనర్ బి.షఫియుల్లా అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ప్రత్యేక కమీషనర్ బి.షఫియుల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక కమిషన షఫియుల్లా ఉపాధి హామీ పనుల లక్ష్యాలు, లేబర్ టర్న్ ఔట్, మొక్కల పెంపకం వివరాలు, స్వచ్ఛ భారత మిషన్, గ్రామాలలో పారిశుధ్య చర్యలు, తదితర వివరాలను మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక కమిషనర్ బి.షఫియుల్లా మాట్లాడుతూ, వేసవి దృష్ట్యా ఉపాధి హామీ పని ప్రదేశాల వద్ద కూలీల కోసం అవసరమైన కనీస వసతులు కల్పించాలని అన్నారు. ప్రతి మండలానికి ఉపాధి హామీ పథకం క్రింద కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, ప్రతి గ్రామం వారీగా రెగ్యులర్ గా రివ్యూ నిర్వహిస్తూ మంజూరు చేసిన ఉపాధి హామీ పనులు త్వరితగతిన సకాలంలో పూర్తయ్యేలా మండల స్థాయి అధికారులు చొరవ చూపాలని ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇతర అధికారులు సమన్వయంతో పనిచేసి లేబర్ టర్న్ ఔట్ పెంచాలని, కూలీలకు 100 శాతం చెల్లింపులు చేయాలన్నారు. ఉపాధి హామీ పనులలో 60 శాతం వరకు వ్యవసాయ ఆధారిత వసతుల కల్పన పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసే నాటికి మంజూరు చేసిన ఉపాధి హామీ పనులు మొత్తం పూర్తి చేసేగ్ విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. మానవాళి జీవనానికి మొక్కలు పెంపకం అత్యంత అవసరమని, ప్రస్తుతం పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పుల వల్ల మనం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. మొక్కలను పెంచడం వల్ల భవిష్యత్తు తరాలను సంరక్షించ గలుగుతామని, రాబోయే వర్షాకాలంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కల పెంపకం కార్యక్రమం చేపట్టాలని, పెద్ద ఎత్తైన మొక్కలను నాటి వాటి సంరక్షణకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రాబోయే వానాకాలంలో కురిసే ప్రతి వర్షపు నీటి చుక్కను వినియోగించుకునేలా భూగర్భ జలాలను పెంచాలని, జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో అవసరమైన మేర ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలలో మెరుగైన పారిశుధ్య చర్యలు చేపట్టాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అందుబాటులో ఉన్న వసతులను, సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ క్లీన్ అండ్ గ్రీన్ గ్రామాల ఏర్పాటు దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి ఆశ లత, జిల్లా ప్రజా పరిషత్తు సీఈవో నరేందర్ , స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ మురళి, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, ఏపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

31లోగా ధాన్యం కొనుగోళ్లు...

కలెక్టర్ పమేలా సత్పతి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : వరి ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మిగిలి పోయిన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని సూచించారు. గురువారం కరీంనగర్ జిల్లా గంగాధర, లక్ష్మి దేవిపల్లిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సంధర్భంగా ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. తేమశాతాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు చేసి త్వరగా మిల్లులకు పంపించాలని సూచించారు. ఈ నెల 31వ తేదీలోగా అన్ని కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు అధికారులు నడుచుకోవాలని తెలిపారు. ఐకెపి కేంద్రాల్లో కొనుగోళ్లను మందకొడిగా కొనుగోళ్లు సాగుతుంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు ఎప్పటికప్పుడు ఇబ్బందులు లేకుండా డబ్బులు చెల్లిస్తున్నామని చెప్పారు. జిల్లాలో రైతులు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూస్తున్నామని తెలిపారు. అధికారులు పకడ్బందీగా వ్యవహరిస్తూ ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రజనీకాంత్, ఇంచార్జి డీసిఎస్‌వో సురేష్ రెడ్డి, తహసీల్దార్ వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లు పట్టివేత

ప్రజాపక్షం/రామగిరి : ఏలాంటి అనుమతి లేకుండా అక్రమంగా చెరువు మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్న ఐదు టిప్పర్లను గురువారం రామగిరి రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. రామగుండం మండలం అల్లూరు శివార్‌లోని చెరువు నుండి అక్రమంగా తవ్వకాలు జరిపి ఏలాంటి అనుమతులు లేకుండా రాఘవపూర్ ఇటుక బట్టీలకు మట్టిని తరలిస్తున్న ఐదు టిప్పర్లలను పన్నూరు మంతిని జేఎన్టీయూ రోడ్ వద్ద రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజబాబు, రెవెన్యూ సిబ్బంది టిప్పర్లను అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ తరలించారు. రామగిరి మండలంలో ఇసుక, మట్టి అక్రమ తరలిస్తే కఠిన చర్యలు తప్పవని వాహనాలను సీజు చేయడం జరుగుతుందని రామగిరి తాసిల్దార్ రామచందర్ రావు తెలిపారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి : నిర్ణీత గడువులోగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం మామడ మండలం పొన్కల్ లో గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుంచి వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే దానికి సంబంధించిన వివరాలను ట్యాబ్ ఎంట్రీ కచ్చితంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యం మిల్లులకు తరలించేందుకు వీలుగా సరిపడినన్ని లారీలు ,కూలీలను అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం మామడ మండలం అనంతపేట ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనులన్నీ అత్యంత పారదర్శకంగా చేపట్టాలని ఆదేశించారు.మరుగుదొడ్ల నిర్మాణం,మరమ్మత్తులు,విద్యుత్ పనులను,ప్లోరింగ్ నిర్మాణం వంటి పనులు పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. జూన్ 5వ తేదీ లోపు అన్ని పనుల్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల గురించి వివరాలను గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉపాధి హామీ క్షేత్ర సహాయకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామ జనాభా, ఉపాధి హామీ పనులను ఉపయోగించుకుంటున్న కూలీల సంఖ్య ,చెల్లిస్తున్న వేతనాలు, కల్పిస్తున్న పని దినాల గురించి వివరాలను అడిగి తెలుసున్నారు. ఈ కార్యక్రమాలలో డిఈఓ రవీందర్ రెడ్డి,డిఎం శ్రీకళ,పంచాయతీ రాజ్ ఈఈ శంకరయ్య, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్‌కు చెందిన పాత్రికేయుడు అంగల తిరుపతిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆసిఫాబాద్, కాగజ్ నగర్ ప్రెస్ క్లబ్‌ల ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ముందు నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టులు శాంతియుతంగా నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో కార్యానిర్వహణాధికారి రఫత్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురేష్, కృష్ణంరాజు, కాగజ్ నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు సురేందర్ రావు, తిరుమల చారి మాట్లాడుతూ దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్ చేస్తున్న స్థలాన్ని అధికారులు ఇప్పటివరకు సందర్శించలేదని, వెంటనే అధికారులు అక్కడికి వెళ్లి మైనింగ్ అనుమతులు ఉన్నాయా లేవా అనే విషయంలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పట్టా భూమి అయితే పట్టదారునికి నోటీసులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత సమాజంలో నిజాలు ఎత్తి చూపే పాత్రికేయులకు రక్షణ లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

పార్వతీ బ్యారేజ్‌ను సందర్శించిన సిడబ్ల్యుసిఆర్ఎస్ బృందం

ప్రజాపక్షం/మంథని: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మంథని మండలం సిరిపురం వద్ద నిర్మించిన పార్వతీ బ్యారేజ్‌ను గురువారం సిడబ్ల్యుసిఆర్ఎస్ బృందం సభ్యులు సందర్శించారు. పూణే నుంచి వచ్చిన టీం సభ్యులు బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను సందర్శించి అక్కడి స్థితి గతులను అధ్యయనం చేయడంతో పాటు పూర్తి వివరాలు సేకరించారు. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని పార్వతీ బ్యారేజీని సైతం వారు సందర్శించి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యారేజ్‌లోని డౌన్ స్ట్రీమ్‌తోపాటు పీయర్ 60వ గేటును క్షుణ్ణంగా పరిశీలించారు. సుమారు గంట పాటు బ్యారేజీని పరిశీలించిన ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బ్యారేజీని పరిశీలించిన బృందంలో జేఎస్ ఎడ్లబద్కర్, డాక్టర్ ప్రకాష్ కే పాలే, డాక్టర్ డీజీ నాయుడుతోపాటు స్థానిక ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

ప్రజాపక్షం/ఖానాపూర్ : మండలంలోని ప్రతి గ్రామంలో, పంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రానున్న వర్షాకాలం దృష్టలో ఉంచుకొని, పారీశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ మేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఖానాపూర్, పెంబి, పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, నీటి నిర్వహణ రాత్రి వేళల్లో వీదిలైట్లు, సకాలంలో ఎప్పటికప్పుడు పరిశీలించాలని, దాంతోపాటు సెగ్రిగేషన్ షెడ్లలో కంపోస్ట్ ఎరువు తయారు చేయడానికి ప్రయత్నాలు చేయాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం పనికిరాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి రామేష్, ఎంపిడిఓ సునీత, ఎంపిఓలు చంద్రశేఖర్, రత్నాకర్ రావు, రెండు మండలాల పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

రైస్ మిల్లుల వద్ద కోత విధించడానికి వీల్లేదు

అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. గురువారం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని ధనలక్ష్మి రైస్ మిల్లులో ధాన్యం దిగుమతి, గోదాంలను అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచించారు. కాట్నపల్లి గ్రామంలోని ధనలక్ష్మి రైస్ మిల్లులో ధాన్యం దిగుమతి ప్రక్రియ, గోదాములను పరిశీలించి, ఎప్పటికప్పుడు ధాన్యం దిగుమతి వెంట వెంటనే పూర్తి చేసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోత విధించడానికి వీల్లేదని తెలిపారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్, రైస్ మిల్లర్లు,రైతులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో గ్రూప్-1 పరీక్ష

కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షను వచ్చే నెల 9న జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్1 పరీక్షా కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, అడిషనల్ ఎస్‌పి ప్రభాకర్ రావుతో కలిసి కలెక్టర్ పరిశీలించి ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 13 కేంద్రాలను ఏర్పాటు చేయగా, 2,783 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని చెప్పారు. ఈ పరీక్షా కేంద్రంలో 210 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, వారికి అన్ని రకాల మౌలిక వసతులను కల్పించి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రంలో సిసి కెమెరాల ఏర్పాట్లు ఉండేలా చూస్తామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించనున్నట్లు తెలిపారు. బయోమెట్రిక్ విధానం ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష నిర్వహణ జరుగుతుందని, ఈ క్రమంలో సంబంధిత అధికారులకు ఈ నెల 22న శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ రీజినల్ కో ఆర్డినేటర్ నర్సింహం, కళాశాల ప్రిన్సిపల్, స్థానిక సిఐ పాల్గొన్నారు.

కొనుగోళ్ళలో జాప్యం లేకుండా చూడాలి

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో జాప్యం లేకుండా చూడాలని, ఈ నెల 30 లోగా పూర్తి ధాన్యం కొనుగోలు చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి ఆసిఫాబాద్ మండలం అప్పెపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. కొనుగోళ్ళలో ఏవైనా సమస్యలుంటే కొనుగోలు కేంద్రం దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల వివరాలపై నిర్వాహకులను ఆరాతీశారు. ఈ నెల 30లోగా కొనుగోలు పూర్తి చేయాలని, తూకంలో మోసాలు లేకుండా చూడాలని, రైతుల వారీగా కొనుగోళ్ళు, సాగు విస్తీర్ణం, ధాన్యం వివరాలను నిర్వాహకులు ప్రతిరోజు ట్యాబ్ ఎంట్రీ చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంటవెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులకు ఇబ్బంది లేకుండా త్రాగు నీరు, నీడ, ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నర్సింహ రావు, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ వినోద్ కుమార్, జిల్లా కోఆపరేటివ్ అధికారి రబ్బానీ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అవినీతికేసులో సీనియర్ అసిస్టెంట్‌కు నాలుగేళ్ళు జైలుశిక్ష

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : అవినీతి కేసులో అన్నారెడ్డి ప్రణవేందర్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ (40)కు నాలుగు సంవత్సరాల జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ కరీంనగర్ ఎసిబి కోర్టు న్యాయమూర్తి కుమార్ వివేక్ గురువారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని వెలిచాల గ్రామానికి చెందిన డి.శ్రీనివాస్ ఫర్టిలైజర్ షాపు ఊరిలో కొత్తగా పెట్టుకోవడం కోసం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కరీంనగర్ ఆఫీసులో 2013, ఆగస్టు 27న అప్లికేషన్ పెట్టారు. దరఖాస్తు పరిశీలించిన సీనియర్ అసిస్టెంట్ అన్నారెడ్డి ప్రణవేందర్‌రెడ్డి లైసెన్స్ కోసం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్‌కు పంపి లైసెన్స్ జారీ చేయుటకు రూ.5 వేలు లంచం ఇవ్వాలని శ్రీనివాస్‌ను డిమాండ్ చేయగా అంత శక్తి మాకు లేదని, రూ.3 వేలు లంచం ఇవ్వడానికి ఒప్పుకుని ఈ విషయం గురించి డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ యాంటీ కరప్షన్ ఆఫ్ బ్యూరో కరీంనగర్‌కు తెలిపి 2013 సెప్టెంబ్ 5న సీనియర్ అసిస్టెంట్‌కు డబ్బులు ఇస్తుండగా ఎసిబి అధికారులు పట్టుకుని కేసు నమోదు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన కరీంనగర్ ఎసిబి న్యాయమూర్తి కుమార్ వివేక్, నిందితుడైన అన్నారెడ్డి ప్రణవేందర్‌రెడ్డిపై నేరం రుజువు కావడంతో నాలుగు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు ఆరువేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నేరం

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి
డాక్టర్ అనిత

ప్రజాపక్షం/మంచిర్యాల ప్రతినిధి : గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని, పరీక్షలు నిర్వహించిన, చేసుకున్నా, ప్రోత్సహించినా శిక్షార్హులు అవుతారని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో శాఖ అధికారులు, వైద్యాధికారులతో జిల్లా స్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో సిసిపిఎన్ డిటి చట్టం క్రింద 45 స్కానింగ్ ఆసుపత్రులు పని చేస్తున్నాయని, 12 ఆసుపత్రులు రెన్యువల్ కోసం, 2 అసుపత్రులు కొత్తగా స్కానింగ్ సెంటర్ల మంజూరు కోసం పిసిపిఎన్‌డిటి లో నమోదు చేసుకోగా వివరాలను పరిశీలించి సర్టిఫికెట్ మంజూరు కోసం ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని కళాశాలలలో, శిక్షణ కేంద్రాలలో, దిశా కార్యక్రమాలలో, గ్రామ పంచాయతీలలో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షల నిరోధంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడే స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం అని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టరీత్యా శిక్ష ఖాయమని ప్రజలందరికీ తెలిసే విధంగా స్కానింగ్ సెంటర్లలో ప్రదర్శించాలని తెలిపారు, గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడిన వారికి 3 సంవత్సరాల పాటు జైలు శిక్ష విధించబడుతుందని, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు, ప్రజలకు తెలియజేసే విధంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధానికి సంబంధించి గోడప్రతులను నోడల్ అధికారి డా నీరజ, వైద్యులు డా రాధిక, డా కోటేశ్వరరావు, డా సుధాకర్, డా రాజ్ కిరణ్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఆత్మ విశ్వాసం

రాజన్న సిరిసిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: క్రీడల పట్ల యువతకు ఆత్మ విశ్వాసం ఏర్పడుతుందని రాజన్న సిరిసిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో నిఘానేత్రాలను ప్రారంభించి మాట్లాడారు. నేరాలు అదుపులో ఉంచడానికి సిసి కెమెరాలు ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం ఎల్లారెడ్డిపేట మండలంలోని పల్లెప్రకృతి వనంలో నిర్వహిస్తున్న దోస్త్ 2024 కార్యక్రమ నిర్వహణలో భాగం గా క్రీడలు వాలీబాల్, కబడ్డి పోటీలను ప్రారంభించారు. మానసిక, శారీరక ఉల్లాసానికి క్రీడలు దోహపడతాయని అన్నారు. కార్యక్రమంలో రాజన్న సిరిసిల్లా జిల్లా డిఎస్‌పి చంద్రశేఖర్, ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ రమాకాంత్ పోలీసు సిబ్బంది, క్రీడాకారులు ఉన్నారు.

ఉపాధి హామీ పనులు పారదర్శకంగా నిర్వహించాలి

ప్రజాపక్షం/పెగడపల్లి : గ్రామాలలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను పారదర్శకంగా నిర్వహించాలని ఏపిడి మదన్ మోహన్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని బతికపల్లి గ్రామ కొచ్చెరువులో ఉపాధిహామీ కూలీలచే నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఏపిడి మదన్‌మోహన్ రెడ్డి గురువారం పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న చెరువు పూడిక తీత పనులను కలెక్టర్ యాస్మిన్ బాష ఆదేశాల మేరకు పర్యవేక్షించారు. ఏపిడి మదన్ మోహన్ మాట్లాడుతూ కూలీలకు రూ.300 గిట్టుబాటు అయ్యేవిధంగా కొలతలు పెట్టి చెల్లింపులు చేసే విధంగా చూడాలని కోరారు. పనికి వచ్చి 438 కూలీల హాజరు రోల్ కాల్ చేసి పరిశీలించారు. ఉపాధిహామీ పనుల పట్ల పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ క్షేత్ర సహాయకులు, ఈజీఎస్ సిబ్బంది నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, క్షేత్ర సహాయకులకు ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. మండలంలో లేబర్ టార్గెట్ రూ.6వేల వరకు పని చేయించాలని కోరారు. ఉపాధిహామీ పథకంలో రాబోయే కాలంలో వ్యక్తిగత పనులు, వ్యవసాయ అనుసంధానమైన పనులు, సహజ వనరుల అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి, ఎంపిఓ మహేందర్, పంచాయతీ కార్యదర్శి నిఖిల్ రెడ్డి, ఏపివో అనిల్ కుమార్, ఈసి బోనాల రమాపతి, సాంకేతిక సహాయకులు బైరగోని రాజేశం, గ్రామ క్షేత్ర సహాయకులు ముంజ మహేశ్వరి పాల్గొన్నారు.

ప్రజల్ని మోసగించడంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: ప్రజల్ని మోసం చేయడంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ఒక్కటే అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్, హామీలు అమలు చేయని కాంగ్రెస్‌ను నమ్మకుండా ప్రజా సమస్యలే లక్ష్యంగా పనిచేసే బిజెపి అభ్యర్థిని పట్టభద్రుల ఉప ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. గురువారం జనగామలోని బిజెపి జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి నివాసంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 10 ఏండ్లు పాలించిన బిఆర్ఎస్ హామీలను అమలు చేయడం, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంతో విఫలైం కాగా కాంగ్రెస్ కూడా పట్టించుకోవడం లేదన్నారు. కరువు బత్యాలు ఇవ్వడం లేదని, కరువు భత్యాలు కాంట్రాక్టర్లకు ఇచ్చి మోసం చేస్తున్నారన్నారు. తెలంగాణ పరిస్థితి ప్రశ్నార్థకంగా ఉందని, ధనిక రాష్ట్రమని బిఆర్ఎస్ చెప్పగా నేడు దేశంలోనే తెలంగాణ పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉందన్నారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో ఆ రెండు పార్టీల విధానం ఒక్కటే అని అవి నిజాం వారసత్వ పార్టీలని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు అనే హామలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసం కొట్లాడి తెలంగాణ తెచ్చుకుంటే నేడు పాలకులు పట్టించుకోకపోవడంతో పేద రాష్ట్రంగా మారే ప్రమాదం ఉందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు తెలంగాణకు ద్రోహం చేయడంతో పాటు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఎజి, ఆర్ ఆర్ ట్యాక్స్ పేరుతో తెలంగాణ ప్రజల్ని మోసం చేస్తున్నారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికైనా ఆలోచించాలని, పట్టభద్రుల ఎన్నికల్లో షార్ట్ ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు బొమ్మా బొరుసని, ఆ రెండు పార్టీలు నైజా వారసత్వ పార్టీల న్నారు. అందుకే నిరుద్యోగులు ఆ పార్టీలన ఓడించాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ విలేక ర్ల సమావేశంలో భువనగిరి బి జెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్, బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఊగుగు రమేష్, మహంకాళి హరిశ్చంద్రగుప్త, కొంతం శ్రీనివార్, పిట్టల సత్యం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

నేను అనగా **బొజ్జ నాగలక్ష్మి భర్త బొజ్జ నర్సింగ్‌రావు,** నివాసం: ఇ.నెం. 2-5-5, భరత్‌నగర్, చర్లపల్లి. నాయొక్క ప్లాట్ ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నంబర్ 7003/1995, జి.పెంటయ్య తండ్రి పెంటయ్య పేరున గల డాక్యుమెంట్ జిరాక్స్ సెంటర్‌కు వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఎవరికైన దొరికినట్లయితే ఈ క్రింద తెలిపిన ఫోన్ నంబర్‌కు తెలియజేయగలరు. ఇట్లు- బొజ్జ నాగలక్ష్మి, సెల్ నెం. 9550446623

IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA

IA.No. 712 / 2023
In
IA.No. 542 / 2019
In
O.S.NO. 594 / 2016

Between:
Vallabhaneni Rupa and another ...Petitioners /Plaintiffs
And
Chekka Dhanalakshmi and others ...Respondents/Defendants

To,
R.5. Chekka Bhagya Lakshmi, W/o.Late Narayana,
R.6. Chekka Nadiya, D/o. Late Narayana,
R.7. Chekka Divya, D/o. Late Narayana,
R.8. Chekka Siva Mohan, @ Sunny, @ Chekka Mohan Krishna,

S/o. Late Narayana, All are R/o. D.No. 7-77/45, Ayyappa Colony, Dammajiguda, Hyderabad - 500 083.

Please take notice that the Petitioners filed the above Petition against you and the Hon'ble court was pleased to issue notice under substitute service to No.5 to 8 of you for your appearance and the matter is posted to **12.07.2024** for your appearance.
Therefore, you are hereby required to appear before the Hon'ble Court on **12.07.2024 at 10.30 A.M.,** in-person or through counsel, otherwise the matter will be heard and decide in your absence.

//By Order of the Hon'ble Court, dated.10.05.2024//

Katragadda Kishore Kumar, N. Lekhya Sri
Advocates
27-17-5,
Peddibotla Vari Street,
Vijayawada-520 002
Vijayawada
Date:23.05.2024
Cell.94404 88409 / 92464 58409

IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE (SENIOR DIVISION), AT VIJAYAWADA

IA.No. 711 / 2023
In
IA.No. 541 / 2019
In
O.S.NO. 594 / 2016

Between:
Vallabhaneni Rupa and another ...Petitioners /Plaintiffs
And
Chekka Dhanalakshmi and others ...Respondents/Defendants

To,
R.5. Chekka Bhagya Lakshmi, W/o. Late Narayana,
R.6. Chekka Nadiya, D/o. Late Narayana,
R.7. Chekka Divya, D/o.Late Narayana,
R.8. Chekka Siva Mohan, @ Sunny, @ Chekka Mohan Krishna,

S/o. Late Narayana, All are R/o.D.No.7-77/45, Ayyappa Colony, Dammajiguda, Hyderabad-500 083.

Please take notice that the Petitioners filed the above Petition against you and the Hon'ble court was pleased to issue notice under substitute service to No.5 to 8 of you for your appearance and the matter is posted to **12.07.2024** for your appearance.
Therefore, you are hereby required to appear before the Hon'ble Court on **12.07.2024 at 10.30 A.M.,** in-person or through counsel, otherwise the matter will be heard and decide in your absence.

//By Order of the Hon'ble Court, dated.10.05.2024//

Katragadda Kishore Kumar, N. Lekhya Sri
Advocates
27-17-5,
Peddibotla Vari Street,
Vijayawada-520 002
Vijayawada
Date: 23.05.2024
Cell.94404 88409 / 92464 58409

శ్రామికరంగంలో మహిళలకు సమాన హక్కులు : ఎఐటియుసి

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : అన్నిరంగాలలో పని చేస్తున్న శ్రామిక మహిళలకు సమాన హక్కులు కల్పించాలని ఎఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు మోటపలుకుల రమేష్, క్యాతరాజు సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎఐటియుసి కొమురయ్య భవన్‌లో బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం బండారి లావణ్య అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా బిల్డింగ్ రంగంలో పనిచేస్తున్న శ్రామిక మహిళలను గుర్తించాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలు రాణించే విధంగా వారికి అండగా ఉండాలన్నారు. నిర్మాణ రంగంలో ఎదిగే విధంగా కృషి చేయాలని మహిళాకార్మికులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పద్మ, రాజేశ్వరి, స్వప్న, కమలక్క, రాధిక, మమత, విజయ, పద్మ, రాజేశ్వరి, అనంతలక్ష్మి, శ్రీ వెన్నెల, రజిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలు పట్టించుకోని గత పాలకులు

ఎఐఎస్ఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రవికుమార్

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు రాష్ట్ర కమిటీ పిలుపుతో సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి కుమార్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్నను గెలిపిస్తే విద్యారంగ సమస్యలపై చట్టసభల దృష్టికి తీసుకవస్తారని చెప్పారు. గత పదేళ్ళ పాలనలో బిజెపి, బిఆర్ఎస్‌లు యువత, నిరుద్యోగులు, పట్టభద్రులను పట్టించుకోలేదన్నారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని పట్టభద్రులను కోరారు. సమావేశంలో వనపర్తి యశ్వంత్, మున్న, విజయ్, కృష్ణ, మురళి, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులను ఓట్లు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్, బిజెపిలకు లేదు

ఎఐఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు

ప్రజాపక్షం/దేవరకొండ : ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న బిజెపి, పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఉద్యోగం ఇవ్వని బిఆర్ఎస్‌లకు పట్టభద్రులను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు విమర్శించారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న కు ఏఐఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆయన పేర్కొన్నారు. గురువారం దేవరకొండ పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో ఆంజనేయులు మాట్లాడుతూ ఎంఎల్‌సి ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించడం వల్ల విద్యావంతులు నిరుద్యోగులు ప్రజల పక్షాన కాకా తెలంగాణలో సబ్బండ వర్గాల పక్షాన ప్రశ్నించడాన్ని పోరాడటానికి మండలికి పంపించినట్లు అవుతుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల విద్యార్థి, నిరుద్యోగులను మోసం చేసి, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చినట్లే ఇచ్చి లీకేజీలు, స్కాములు చేసి నిరుద్యోగులను ఇబ్బంది పెట్టింది. ప్రశ్నించే గొంతుక, నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి, గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి నికార్సైన జర్నలిస్టుగా పేరొందిన తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సూరిగి వినయ్, బొడ్డుపల్లి అర్జున్, సహాయ కార్యదర్శి సాయి, కోశాధికారి శివకుమార్, రాజు, లక్ష్మణ్, మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల తరపున పనిచేసివారికే మద్దతు

సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి విజయసారథి

ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి : ప్రజల తరపున పనిచేసే వారికి తమ మద్దతు ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి అన్నారు. సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక వీర భవన్‌లో గురువారం జరిగింది. సమావేశంలో ఇటీవల మరణించిన తమిళనాడు సిపిఐ ఎంపీ సెల్వరాజ్, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బందెల సాయిలు, సీనియర్ నాయకుడు సంఘబత్తుల వెంకటరెడ్డిలకు నివాళులు అర్పించింది. సమావేశానికి కట్లోజు పాండురంగాచారి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి మాట్లాడుతూ నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిపిఐ రాష్ట్ర సమితి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించిన నేపథ్యంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలని, సమావేశం తీర్మానించినట్టు విజయ సారథి పేర్కొన్నారు. సిపిఐ శ్రేణులు పట్టభద్రులు శ్రేయోభిలాషులు, ఉపాధ్యాయులు ఉద్యోగస్తులు విద్యార్థులు మేధావి వర్గం మతోన్మాద బీజేపీని, అవినీతి బీఆర్ఎస్‌ను ఓడించాలని, సిపిఐ బలపరిచిన తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సిపిఐ మద్దతుతో రాష్ట్రంలో అవినీతి బీఆర్ఎస్ ను ఓడించామని, మతోన్మాద బీజేపీని జూన్ 4న ఓడించబోతున్నామన్నారు. మే27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాబోయే పంచాయితీ ఎంపీటీసీ ఎన్నికల్లో సిపిఐ పోటీచేసి మంచి ఫలితాలు సాధిస్తుందన్నారు. జూన్ 2న జిల్లావ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, బి.అజయ్ సారథి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, కట్టబోయిన శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కట్లోజు పాండు రంగ చారి, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న పాల్గొన్నారు.

నాలుగో పిల్లర్ మీడియా లేకపోతే ప్రజాస్వామ్య సౌధం కూలుతుంది

ప్రజల పక్షాన పనిచేసే వారే జర్నలిస్ట్
'మీడియా - ప్రజాస్వామ్యం' సదస్సులో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

ప్రజాపక్షం/నిజామాబాద్ : ప్రజా ప్రయోజనాలు కాపాడేందుకు మీడియాకు స్వేచ్ఛ కల్పించారని, మీడియాను బంధించకూడదని రాజ్యాంగంలో మీడియాను చేర్చలేదని మీడియా అకాడమీ చైర్మన్, ఐజెయు అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. నాలుగో పిల్లర్ మీడియా లేకపోతే ప్రజాస్వామ్యం అనే సౌధం కుప్ప కూలిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ప్రజ ల భావవ్యక్తీకరణలో భాగమే పత్రిక స్వేచ్ఛ అని ఆయన చెప్పారు. గురువారం టియుడబ్ల్యుజె రాష్ట్ర 3వ మహాసభల సందర్భంలో 'ప్రజాస్వామ్యంలో మీడియా' అనే అంశంపై నిజామాబాద్ నగరంలోని ఓఫంక్షన్ హాల్లో సదస్సు నిర్వహించారు. సదస్సుకు మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విరాహత్ అలీ, ప్రజాకవి, రచయిత నందిని సిధారెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, నిజామాబాదు రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై తన దైన శైలిలో స్పందిస్తూ ప్రజల పక్షాన నిలబడేవాడే జర్నలిస్ట్ అని, ప్రజాస్వామ్య మనుగడలో జర్నలిస్టులది కీలకపాత్ర అన్నారు. వార్తకు తటస్థం లేదని, తటస్థముంటే అది ప్యాకేజీ వార్తనే అవుతుందని స్పష్టంచేశారు. జర్నలిస్టులను గౌరవించాల్సింది అధికారులు, నేతలు కాదని ప్రజలేనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తరఫున పనిచేస్తున్న మీడియాకు కూడా పారదర్శకత అవసరమేనని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలనుకునేవారందరూ ఫిఫ్త్ ఫిల్లర్‌గా ఏర్పడి కలిసి పనిచేయాలన్నారు. వృత్తి ప్రమాణాలు కాపాడుకోవడానికి జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల్లో పోరాట శీలత తగ్గడం వల్ల జర్నలిజానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. పత్రికా స్వేచ్ఛలో భారత్ ప్రపంచంలో 159 వ స్థానంలో ఉందని, సమాజంలో జర్నలిస్టులకు గౌరవం తగ్గిందనేది సత్యమని, సమాచార హక్కు, ప్రజలకున్న హక్కును పాలకులు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. సత్యాన్ని రాసిన జర్నలిస్టు షోయబుల్ల ఖాన్ హత్యకు గురయ్యాడని గుర్తుచేశారు. ప్రధాన పత్రికలు పార్టీలకు మద్దతు తెలిపే యాజమాన్యాల చేతుల్లో ఉండడం వల్ల ప్రజాసమస్యలు బయటకు రాని పరిస్థితి నెలకొందని, అందుకే సోషల్ మీడియా ఈ రోజు సక్సెస్ ఫుల్‌గా ముందుకు సాగుతుందన్నారు. ప్రశ్నించే బలమైన గొంతు అయిన జర్నలిజాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపైనే ఉందన్నారు. సమాచారం చేరవేయడంలో ఉండాల్సిన పారదర్శకత ఇప్పుడు లేదని జర్నలిస్టులు హంస పాత్ర వహించి పాలను నీరును వేరు చేసినట్లు నిష్పక్షపాతంగా నిజాలను, అబద్దాలనే సమాచారం ప్రజలకు చేరవేయాలన్నారు. బాధ్యతతో పనిచేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడడమే కాకుండా విలువల కోసం ధీరోదాత్తతతో పోరాడాలని సూచించారు. జర్నలిస్టుల వృత్తినైపుణ్యం, నైతిక విలువలు పెంపొందించేందుకు సంఘం పనిచేస్తుందని, రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా పోరాడుతున్నామన్నారు. కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్ అధ్యక్షత వహించారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హందాన్, యూనియన్ జిల్లా సెక్రటరీ అరవింద్ బాలాజీ, బొబ్బిలి నర్సయ్య, ఏకే ఖాన్, పాకాల నర్సింలు, చింతల గంగాదాస్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తున్న కార్పొరేట్ కళాశాలలపై చర్యలు

ఎఐవైఎఫ్ జిల్లా సమితి డిమాండ్

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : ఇంటర్‌బోర్డు నిబంధనలను ఉల్లంఘి స్తూ అక్రమంగా నడిపిస్తూ వేసవి తరగతులు నిర్వహిస్తున్న కరీంనగర్ నగరంలోని ప్రైవేట్ కళాశాలలను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి మహేందర్, బ్రాహ్మణపెల్లి యుగంధర్‌లు డిమాండ్ చేశారు. ఇంటర్‌బోర్డు నిబంధనలను బేఖాతరు చేస్తున్న కార్పోరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవడంలో ఇంటర్ బోర్డు పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. ధనార్జనే ధ్యేయంగా కేవలం కాసుల కక్కుర్తితో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ ఇంటర్ బోర్డు నిబంధనలు ఉల్లంఘించి అనధికారికంగా జూనియర్ కళాశాలలను నడిపిస్తూ విద్యార్థులను మోసం చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ రెండవ విద్యాసంవత్సర తరగతులను జూన్ రెండవ వారం నుంచి ప్రారంభించాల్సి ఉండగా ఏప్రిల్ 20 నుంచే తరగతులు ప్రారంభించడం సిగ్గు చేటన్నారు. నగరంలోని ప్రైవేట్ కార్పోరేట్ కళాశాలలు కేవలం మార్కులు, ర్యాంకుల పేరిట విద్యార్థులను ఆట వస్తువులుగా మార్చి, మానసిక పునరుత్తేజానికి అవకాశం ఇవ్వకుండా ప్రశాంతతను దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కళాశాలలో లక్షలాది రూపాయల ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నా, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. ప్రధానంగా హాస్టల్‌కు మున్సిపల్ అనుమతులు లేకున్నా నిర్లక్ష్యంగా అమ్మాయిలకు, అబ్బాయిలకు తరగతులు ఒకే భవనం ఏర్పాటు చేశారని ఆరోపించారు. సరైన మరుగుదొడ్లు లేవని, నాణ్యత లేని ఆహార పదార్థాలు విద్యార్థులకు ఇస్తున్నారన్నారు. తక్షణమే ఇంటర్ బోర్డు కార్పోరేట్ కళాశాల ఆగడాలను ఆపాలని, లేనిపక్షంలో బోర్డు ఆదేశాలను బేఖాతరు చేస్తున్న కార్పోరేట్ విద్యాసంస్థలపై దాడులు చేస్తామని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.

కెయు విసి అక్రమాలపై విచారణ

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠరెడ్డి, లక్ష్మణ్ డిమాండ్

ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : కెయు విసి అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హన్మకొండ బాలసముద్రంలోని జిల్లా కార్యాలయంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉద్యోగుల అక్రమ బదిలీలు, నియామకాలు, అక్రమ ప్రాజెక్టుల ఆమోదం తదితర అంశాలపై విజిలెన్స్ దాడులకు ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో, ఆ దాడుల రిపోర్టులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. విసి ప్రొఫెసర్ టి.రమేష్ ప్రొఫెసర్‌గా పదేళ్ల అనుభవం లేకున్నా పైరవీతో విసిగా నియమించబడ్డారని, అప్పటి రిజిస్ట్రార్ శ్రీనివాసరావుతో కలిసి అక్రమాలకు పాల్పడ్డారని విమర్శలు వచ్చాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా 16 మంది అడ్జంట్ ఫ్యాకల్టీలకు సుమారు నెలకు రూ.8 లక్షలు చెల్లించారని, ఎలాంటి క్లాసులు బోధించని వారికి రూ.98 లక్షలు చెల్లించారన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం భూములు ఆక్రమణకు గురైనా పట్టించుకోలేదని, ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల ఫీజులు, కాకతీయ విశ్వవిద్యాలయానికి రావాల్సిన రూ.5 కోట్లు స్వాహా చేసినా పట్టించుకోలేదని, ఫేక్ ప్రాజెక్టుల పేరిట డబ్బుల వసూలు లాంటి అనేక ఆరోపణలపై వచ్చిన విసిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టబద్రుల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగాప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకు ఎఐఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ తెలిపారు. సమావేశంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటిక్యాల రామక్రిష్ణ, యూనివర్సిటీల ఇంచార్జీ రెహమాన్, హన్మకొండ, వరంగల్ జిల్లాల కార్యదర్శులు బాషబోయిన సంతోష్, ల్యాదెళ్ల శరత్,నాయకులు కసరబోయిన రవితేజ,వేల్పుల చరణ్, సీపతి వినయ్, వెంకట్, నర్సింహా, సన్నీ, అంబరీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలి

కరీంనగర్ ప్రతినిధి : తెలంగాణలో గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గాడి తప్పిన విద్య వ్యవస్థను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సరిదిద్దాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి కోరారు. విద్యారంగంపై బిఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ చేయవద్దన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి మణికంఠరెడ్డి హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీ అరికట్టే విధంగా సిఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకుని ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని కోరారు. ఎన్నికల హామీలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను విద్యాసంవత్సరం ప్రారంభం కాగానే అమలు చేయాలన్నారు. గత పదేళ్లలో గాడి తప్పిన విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బలోపేతం చేయాలన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు వసూలు చేస్తున్న ఫీజుల దోపిడీ అరికట్టే విధంగా ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత పదేళ్లుగా విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేష్, జిల్లా సహాయకార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, మండల అధ్యక్షుడు వేణుగోపాల్, రోహిత్, కృష్ణ, వంశీ, రవి తదితరులున్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

వాసిరెడ్డి సీతారామయ్య

ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : సింగరేణి కార్మికుల సమస్య ల పరిష్కారమే తమ లక్ష్యమని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. గురువారం యూనియన్ ఆధ్వర్యంలో ఆర్‌కె న్యూ టెక్ గనిలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. సింగరేణి కార్మికుల ఆదాయపు పన్ను ఎంపిక తేదీని పొడిగించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు ఆలయ పన్నుకు సంబంధించిన ఆప్షన్ ఎన్నిక కోసం పాత పద్ధతిని లేక కొత్త పద్ధతినే కొనసాగించడానికి అన్ని గనులపైన డిపార్ట్‌మెంట్లలో పనిచేసే కార్మికులు అంగీకార పత్రాలను ఇవ్వవలసి ఉందని, కానీ యాజమాన్యం అట్టి విషయాన్ని కార్మికులలో ప్రచారం చేయకపోవడం వల్ల చాలామంది కార్మికులు తమ అంగీకార పత్రాలను ఇవ్వలేకపోయారని ఆరోపించారు. కార్మికు లు ఇప్పుడు వెళ్లి అంగీకార పత్రాలు ఇస్తే సింగరేణి యాజమాన్యం అధికారులు పత్రాలు ఇవ్వవలసిన తేదీ అయిపోయిందని అంటున్నారన్నారని, దీని వల్ల కార్మికులకు భవిష్యత్తులో ఇన్‌కంటాక్స్‌కు సంబంధించిన ఇబ్బందులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయన్నారు. యాజమాన్యం ఈ విషయాన్ని గనులు, డిపార్ట్‌మెంట్లలో ప్రచారం చేసి కార్మికులు తమ అంగీకార పత్రాన్ని ఇచ్చుటకు గడువును పొడిగించాలని డిమాండ్ చేశారు. సింగరేణి గుర్తింపు సంఘంగా తమ దృష్టికి వచ్చిన ఏ సమస్యనైనా యాజమాన్యంతో మాట్లాడి పరిష్కారం చేస్తున్నామన్నారు. ఆర్‌కె న్యూటెక్ గని జీవితకాలం పెంచుటకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ముష్కే సమ్మయ్య, ఎస్‌కె బాజీ సైదా,కొట్టే కిషన్‌రావు, ఆకుల లక్ష్మణ్, సంగం సదానందం, గొల్లపల్లి రామచందర్, అఫ్రోజ్‌ఖాన్, గజ్జి రమేష్, సందీప్, చంద్రమౌళి, అక్రం పాషా, రాజయ్య, సిద్ధం అజయ్, శ్రీకాంత్, షాకీర్, తోట మహేష్ పాల్గొన్నారు.

'మధ్యాహ్న' కార్మికులకు గౌరవ వేతనం

వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ వినతి

ప్రజాపక్షం/జయశంకర్ భూపాల-పల్లి ప్రతినిధి : మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం పదివేల రూపాయల గౌరవవేతనం ఇవ్వాలని మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు కొరిమి సుగుణ డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా సమితి సమావేశం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధ్యాహ్నం భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ హాజరై మాట్లాడుతూ, రాష్ట్రంలో నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్యాహ్నం భోజన కార్మికులకు పదివేల గౌరవ వేతనము ఇస్తానని ఎన్నికల హామీలో ఇచ్చాడని ఇచ్చిన మాట ప్రకారం వెంటనే మధ్యాహ్నం భోజన కార్మికులకు పదివేల వేతనం అందించాలని కోరారు. అదేవిధంగా అంగన్వాడి సెంటర్లలో ఇస్తున్న మాదిరిగానే ప్రభుత్వమే కోడిగుడ్లు,గ్యాస్ ప్రభుత్వమే సప్లై చేయాలని అన్నారు. మంచినీళ్ల సౌకర్యం ఏర్పాట్లు చేయాలని, డ్రెస్ కోడ్ ప్రభుత్వమే ఇవ్వాలని, గవర్నమెంట్ స్కూలల్లో వంట రూములు లేవని వెంటనే నూతన వంట గదులను నిర్మించాలని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ వర్కర్స్ పి పద్మ, ఎం సరోజన, కళావతి, వరలక్ష్మి, మమత, సాంబ లక్ష్మి, రాజ్యలక్ష్మి, రాజమ్మ, సరోజన, ఎల్లమ్మ, కోమల, రజిత తదితరులు పాల్గొన్నారు.

గౌతమబుద్ధుడు గొప్ప దార్శనీకుడు

టూరిజం ఎండి రమేష్‌నాయుడు

ప్రజాపక్షం/నందికొండ : ప్రపంచ మానవాళికి చక్కటి జీవన విధానాన్ని అందించిన గౌతమబుద్ధుడు గొప్ప దార్శనీకుడని, ఆయన చూపిన అష్టాంగ మార్గం ఆచరణీయమని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె. రమేష్ నాయుడు అన్నారు. నాగార్జునసాగర్ లోని బుద్ధ వనంలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 2568వ బుద్ధ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కర్ణాటక రాష్ట్రంలోని బైలు కుప్పే, సెర బౌద్ధ ఆరామానికి చెందిన గె షే నవాంగ్ జుంగె, సికింద్రాబాద్ మహాబోధి బుద్ధ విహారం నుండి విచ్చేసిన శీలం చారోలా నేతృత్వంలోబుద్ధుని పాదాల వద్ద బుద్ధ పాద వందనం సమర్పించిన తర్వాత మహా స్తూపం అంతర్భాగంలోని ఆచార్య నాగార్జు న కాంస్య విగ్రహం వద్ద పుష్ప నివాళి అర్పించారు. అనంతరం మహాస్తూపంలోని సమావేశ మందిరంలో బుద్ధ వందనముతో ప్రారంభమైన బుద్ధ జయంతి ఉత్సవ సభకు అధ్యక్షత వహించిన టూరిజం ఎండి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే బుద్దవనంలో బుద్ధ జయంతి వేడుకలను ఈసారి కూడా ఘనంగా నిర్వహించామని, గౌతమబుద్ధుని బోధనలు ప్రపంచం మొత్తానికి ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో బుద్ధ వనం ఓఎస్‌డి సూధన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉపేందర్‌రెడ్డి , హోటల్స్ జిఎం నాదన్, నల్లగొండ జిల్లా పర్యాటక అధికారి శివాజీ, విజయ విహార్ మేనేజర్ కిరణ్ బౌద్ధ అభిమానులు ఈ వేడుకలలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలకే అనేది కాంగ్రెస్ నినాదం

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అమర్జీత్ కౌర్ సాహో కు మద్దతుగా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సభల్లో మాట్లాడారు. గురువారం ఉదయం ఫరీద్ కోట్ లోక్ సభ నియోజకవర్గ కేంద్రంలో పంజాబ్ రాష్ట్ర ప్రతిపక్ష నేత ప్రతాప్ సింగ్ బజ్వాతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన అనంతరం ఫరీద్ కోట్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని మచకి కలన్ గ్రామంలో ప్రశ్న సమాధానం కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం బాగా పురాణ లో ఏర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తు దేశంలో ప్రస్తుతం ప్రధానంగా మూడు అంశాల కేంద్రంగా చర్చ జరుగుతుందన్నారు.

దేశంలో శాంతి, సౌభాతృత్వం వెల్లి విరియాలని ఇండియా కూటమి ఓవైపు పోరాటం చేస్తుంటే, జాతి, మతం పేరిట విద్వేషాలు రెచ్చగొట్టి లబ్ధి పొందాలని బిజెపి కూటమి ప్రయత్నిస్తుందని వివరించారు. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉండాలి సంపద పంచాలని రాహుల్ గాంధీ నాయకత్వంలో పెద్ద ఎత్తున పాదయాత్ర జరగగా, ప్రస్తుతం అమల్లో ఉన్న ఓబిసి. ఎస్‌సి, ఎస్‌టిల రిజర్వేషన్లను ఎత్తివేసేందుకు బిజెపి కుట్రలు చేస్తుందని విమర్శించారు. దేశ ప్రజల కోసం పాంచ్ న్యాయ కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజల కోసం ముందుకు రాగా బహుల జాతి కంపెనీలకు మేలు చేసేందుకు బిజెపి కట్టుబడి ఉందని విమర్శించారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే దేశవ్యాప్తంగా ఇంటి పెద్ద బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయల నగదు జమ చేస్తామన్నారు. తాము మహిళలను మహారాణులుగా చూస్తామన్నారు. కాంగ్రెస్ సర్కారు ఎప్పుడు పేదల గురించే ఆలోచన చేస్తుందని, బిజెపి పేదలకు రూపాయి కూడా ఇవ్వలేదని, అదే అదా నీ, అంబానీ వంటి కొద్ది మంది పెద్దలకు మాత్రం రూ.16 లక్షల కోట్ల రుణమాఫీ చేసి, మోదీ10 ఏళ్ల పాలనలో రూ.100 లక్షల కోట్ల అప్పులు చేసి దేశాన్ని అప్పులకుప్పగా మార్చారని విమర్శించారు. జనాభా దామాషా ప్రకారం దేశ సంపద పంపిణీ జరగాలి, తమిళనాడులో 69% రిజర్వేషన్లు అమలవుతున్నాయి అదే విధంగా అన్ని చోట్ల రిజర్వేషన్లు పెంచుతామని ఇండియా కూటమి స్పష్టం చేసిందన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: వివిధరంగాల్లో ప్రతిభ చాటిన బాల బాలికలకు 2024 సంవత్సరంలో ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుకు జులై 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి వెంకటరమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 05నుండి 18 ఏళ్ళ వయస్సు గలవారు http://awards.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

సప్లిమెంటరీ పరీక్షలు (మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం 2:30 గంటలకు సాయంత్రం 5:30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగునున్నాయి. మొదటి, ద్వితీయ సంవత్సరంలో మొత్తం 4,60,000 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు.

పరీక్ష షెడ్యూల్ ఇదే

తేదీ	మొదటి సంవత్సరం	ద్వితీయ సంవత్సరం
మే 24న	సెకండ్ లాంగ్వేజ్ పేపర్1,	సెకండ్ లాంగ్వేజ్‌పేపర్2
మే 25న	ఇంగ్లీష్ పేపర్ 1	ఇంగ్లీష్ పేపర్ 2
మే 28న	మ్యాథ్స్, బోటనీ పొలిటికల్ సైన్స్	మ్యాథ్స్1ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్ పేపర్ 2
మే 29న	మ్యాథ్స్1బి, జువాలజీ, హిస్టరీ పేపర్ 1	మ్యాథ్స్1బి, జువాలజీ, హిస్టరీపేపర్ 2
మే 30న	ఫిజిక్స్, ఎకానమిక్స్ పేపర్ 1	ఫిజిక్స్, ఎకానమిక్స్ పేపర్ 2
మే 31న	కెమిస్ట్రీ, కామర్స్ పేపర్ 1	కెమిస్ట్రీ, కామర్స్ పేపర్ 2
జూన్ 1న	పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ 1, బ్రిడ్జి కోర్సు (బైపిసి విద్యార్థులు)	పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ 2, బ్రిడ్జి కోర్సు (బైపిసి విద్యార్థులు
జూన్ 3న	మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ 1, జియోగ్రఫీ పేపర్ 1	మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ 2, జియోగ్రఫీ పేపర్ 2

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com

ఆర్‌టిసి లోగో సర్క్యులేట్ చేసిన వారిపై కేసు నమోదు

ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణ ఆర్‌టిసికి సంబంధించి తప్పుడు లోగో క్రియేట్ చేసి, సోషల్‌మీడియాలో సర్క్యులేట్ చేసిన వారిపై చిక్కడపల్లి పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టిజిఎస్ ఆర్‌టిసి) ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఫేక్ లోగోను తయారు చేసి సోషల్ మీడియాలో ప్రచారం చేయడంపై ఆర్‌టిసి అధికారి ఎ.శ్రీధర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసుల దర్యాప్తులో ఫేక్ లోగో తయారు చేసిన నిందితులు కొణతం దిలీప్, హరీశ్ రెడ్డి అనే వ్యక్తులను గుర్తించారు. వీరిద్దరిపై ఐపిసి 469,504, 505(1)(b)(c)తో పాటు ఐటియాక్ట్‌లోని 67 కింద పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు ప్రస్తుతం కొనసాగుతోంది.

25న ఇప్టా 81వ ఆవిర్భావ దినోత్సవం

ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధానకార్యదర్శి పల్లె నర్సింహ

ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణ ప్రజా నాట్య మండలి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్నిజిల్లా కేంద్రాలలో ఇండియన్ పీపుల్స్ థియేటర్స్ అసోసియేషన్ (ఇప్టా) జెండాలు ఎగుర వేయాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధానకార్యదర్శి పల్లె నర్సింహ కళాకారులకు పిలుపునిచ్చారు. ఇప్టా 81వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 25న రాష్ట్రవ్యాప్తంగా అన్నిజిల్లాల్లో సభలు, సమావేశాలను నిర్వహించాలని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 25న హైదరాబాద్‌లోని సత్యనారాయణ రెడ్డి భవన్‌లోని ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇప్టా జాతీయ ఉపాధ్యక్షులు కందిమళ్ల ప్రతాపరెడ్డి హాజరవుతారని ఆయన తెలిపారు.

పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో బల్దియా

అప్పులు రూ.6,530 కోట్లు

నిధుల లేమితో బిల్లుల విడుదల కాక

పనులు బంద్ చేసిన కాంట్రాక్టర్లు

ఆశలన్నీ ప్రభుత్వంపైనే

ప్రజాపక్షం/హైదరాబాద్ : హైదరాబాద్ మహానగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి) తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతోంది. తలకు మించిన రుణాల భారంతో జిహెచ్‌ఎంసి ఆర్థిక పరిస్థితిచేతి కూనారిల్లిపోయింది. వచ్చిన ఆదాయం రుణాల చెల్లింపులకే పోతుండటంతో నిర్వహణ పనులు, సిబ్బంది వేతనాలకు ప్రతి నెల గల్లపెట్టే సర్దుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీనితో ప్రభుత్వ సాయం కోసం బల్దియా ఎదురుచూస్తోంది. స్థానిక సంస్థల పరిధిలోకి వచ్చే జిహెచ్‌ఎంసిపై గత సర్కార్ మోయలేని ఆర్థిక భారాలు మోపింది. గొప్పగా చెప్పుకున్న భారీ ప్రాజెక్టులకు బిఆర్‌ఎస్ సర్కార్ చిల్లిగవ్వ ఇవ్వకుండా బల్దియా ఖాజానను ఖాళీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో చేపట్టాల్సిన భారీ ప్రాజెక్టులను గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం బల్దియా మోపడంతో రూ.1200కోట్ల డిపాజిట్‌లు కరిగిపోయి, అప్పుల ఊబిలోకి కూరుకపోయింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో పనిచేసిన అధికారులు దొరికిన చోటల్లా అప్పులు చేశారు. గతంలో చేసిన అప్పులకు ప్రస్తుతం నెలవారి వాయిదాలు, వడ్డీలు చెల్లించలేక నానా తిప్పలు పడుతోంది. వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం(ఎస్‌ఆర్‌డిపి), కాంప్రెహెన్సీవ్ రోడ్ మెయింటెనెన్స్ ప్రోగ్రామ్ (సిఆర్‌ఎంపి), వ్యూహాత్మక నాలాల అభివృద్ధి కార్యక్రమం(ఎస్‌ఎన్‌డిపి), డబుల్‌బెడ్‌రూమ్, జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం ఇళ్ల కోసం వివిధ బ్యాంకుల నుంచి జిహెచ్‌ఎంసి రూ.6,530 కోట్ల రుణాలు తీసుకుంది. ఆస్తిపన్ను, భవన నిర్మాణ అనుమతుల జారీ, ఇతరత్రా మార్గాల్లో వచ్చే ఆదాయంతో నగరంలో రహదారుల నిర్మాణం, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, వరద ప్రవాహ వ్యవస్థ మెరుగుదల వంటి మౌలిక వసతులు కల్పించాల్సి ఉంటుంది. కానీ వచ్చే ఆదాయం కాస్త అప్పులు, వడ్డీల చెల్లింపునకే పోతుండటంతో నగరంలో కొత్తగా చేపట్టాల్సిన ప్రాజెక్టులకేమో కానీ నిర్వహణ పనులకే నిధుల కొరత ఏర్పడుతోంది. ఆస్తిపన్నుతో పాటు వివిధ పన్నులు చెల్లించే నగర వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు బల్దియా ఖాజాన ఖాళీగా మారింది.

కాంట్రాక్టర్లకు రూ.1350 కోట్ల బకాయిలు

రోడ్‌ల మరమ్మతులు, నాలాల పూడికతీత, తదితర నిర్వహణ పనులకు సంబంధించి రూ.1350 కోట్ల బిల్లులు కాంట్రాక్టర్‌లకు జిహెచ్‌ఎంసి బకాయిపడింది. ఏడాదిగా బిల్లుల చెల్లించకపోవడంతో చేసేది లేక ఈనెల 18వ నుంచి కాంట్రాక్టర్లు పనులు బంద్ చేశారు. వచ్చేనెల నుంచి వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో వర్షాకాల అత్యవసర బృందాల ఏర్పాటు, నాలాల పూడికతీత పనులు కూడా చేసేది లేదని కాంట్రాక్టర్లు భీష్మించారు. అప్పులు చేసి పనులు చేశామని, చెసిన అప్పులకు వడ్డీలు చెల్లించే పరిస్థితి కూడా తమకు లేదని కాంట్రాక్టర్లు అంటున్నారు. గత సంవత్సరం మే నెల నుంచి ఈ సంవత్సరం మార్చి నెల వరకు పూర్తి స్థాయిలో బిల్లులు చెల్లిస్తేనే పనులు చేస్తామని స్పష్టం చేశారు.

గొప్పలకే పరిమితమైన గత సర్కార్

హైదరాబాద్‌ను విశ్వనగరంగా అభివృద్ధి చేశామని గత బిఆర్‌ఎస్ సర్కార్ అవకాశం వచ్చినప్పుడల్లా ప్రచారం చేసుకుంది. ప్రపంచంతో పోటీపడేలా తీర్చిదిద్దామని హంగామా చేశారు. 34 బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు, ఆర్‌ఓబి, ఆర్‌యుబిలు నిర్మించామని గత ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంది. కానీ ఆ ప్రాజెక్టులకు చిల్లి గవ్వ విదిల్చలేకపోయింది. దీంతో ఎస్‌ఆర్‌డిపి కోసం మునిసిపల్ బాండ్‌ల జారీ, రూపీ టర్మ్‌లోన్‌ల ద్వారా రూ.4,250 కోట్ల రుణం తీసుకున్నారు. రహదారుల నిర్మాణం, నిర్వహణను ప్రయోగాత్మకంగా సిఆర్‌ఎంపిలో భాగంగా ప్రైవేట్ సంస్థలకు అప్పగించారు. దీనికోసం రూ.1,460 కోట్లను జిహెచ్‌ఎంసి అప్పు తీసుకుంది. నాలాల అభివృద్ధి, విస్తరణకు మరో రూ.680 కోట్లు తీసుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల క్రమంలో ప్రస్తుతం సిబ్బంది వేతనాల చెల్లింపునకు జిహెచ్‌ఎంసి ఇబ్బందులు పడుతోంది. వాహనాల నిర్వహణ, డిజిల్, కార్యాలయాల నిర్వహణకు నిధుల లేమి ఏర్పడింది. జిహెచ్‌ఎంసి పరిస్థితి ప్రస్తుతం పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా మారింది. ప్రభుత్వం ఆర్థిక చేయూత ఇస్తే తప్ప జిహెచ్‌ఎంసి మనుగడ సాగించలేని పరిస్థితులు నెలకొన్నాయి.

బల్దియా అప్పులు

ప్రాజెక్టు	అప్పు
ఎస్‌ఆర్‌డిపి	రూ.4250 కోట్లు
సిఆర్‌ఎంపి	రూ.1460 కోట్లు
ఎస్‌ఎన్‌డిపి	రూ.680 కోట్లు
గృహాల కోసం హడ్కో ద్వారా	రూ.140 కోట్లు
మొత్తం	**రూ.6530 కోట్లు**

'మెగాలియో' ప్రాజెక్ట్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/హైదరాబాద్: హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ నవనామి ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ విలాసవంతమైన ' ది మెగాలియో' ప్రాజెక్ట్‌ను గురువారం ఆవిష్కరించింది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను నవ నామి వ్యవస్థాపకులు, ఎండి నవీన్ గద్దె ఆవిష్కరించగా, ప్రిన్సిపల్ ఆర్కిటెక్ట్ డిజైన్ హౌస్ రాజీవ్ కుమార్ శర్మ, తియరా డిజైన్ నుంచి అంతర్జాతీయంగా ప్రసిద్ధ చెందిన కన్సల్టెంట్లు, అరుప్ ఆప్టిమైజేషన్ కన్సల్టెంట్లు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నవీన్ గద్దె మాట్లాడుతూ డిజైన్, పర్యావరణ అనుకూలతలో రాజీలేలేకుండా చూస్తున్నామన్నారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి కేవలం 20 నిమిషాల దూరం,ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నుండి కేవలం 15 నిమిషాల దూరంలోమెగాలియో ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నామన్నారు. దాదాపు 4.1 ఎకరాలలోని నిర్మించే ఈ ప్రాజెక్ట్‌లో దాదాపు 1200 ఎకరాలలో పచ్చదనం కనువిందు చేస్తుందన్నారు. 11,111 చదరపు అడుగుల విస్తీర్ణంతో స్కైలైన్ టవర్ యూనిట్లు,9999 చదరపు అడుగులు,8888 చదరపు అడుగుల విస్తీర్ణంలో యూనిటీ టవర్ యూనిట్లు ఉంటాయని ఆయన వివరించారు.

రాష్ట్ర వేడుకలకు సోనియాగాంధీని ఎలా ఆహ్వానిస్తారనడం దుర్మార్గం

ఎంఎల్‌ఎ రామ్మోహన్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన వారిని మంత్రివర్గంలోనికి తీసుకున్న బిఆర్‌ఎస్, తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు సోనియాగాంధీని ఎలా ఆహ్వానిస్తారనడం దుర్మార్గమని కాంగ్రెస్ ఎంఎల్‌ఎ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ లేనిదే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రాలేదని, అందుకే కెసిఆర్ తన కుటుంబ సమేతంగా సోనియాగాంధీ నివాసానికి వెళ్లి ఆమె కాళ్ళు మొక్కి వచ్చారని గుర్తుచేశారు. అటువంటి సోనియాను ఏ హోదాలో దశాబ్ది ఉత్సవాలకు ఎలా ఆహ్వానిస్తారంటూ మాజీమంత్రి హరీష్‌రావు మతి లేని మాటలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. భవిష్యత్‌లో సోనియాగాంధీని విమర్శిస్తే ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. నాటి బిజెపి నేత సుష్మా స్వరాజ్ కూడా తెలంగాణ ఏర్పాటు అంశంలో సోనియా గాంధీని కొనియాడిన విషయాన్ని రామ్మోహన్‌రెడ్డి గుర్తు చేశారు.

స్మార్ట్‌కార్డుల భద్రత ప్రమాదంలో ఉందంటూ రవాణామంత్రికి ఫిర్యాదు

ప్రజాపక్షం /హైదరాబాద్ : రాష్ట్రంలో సరఫరా చేస్తున్న స్మార్ట్ కార్డుల భద్రత ప్రమాదంలో ఉందని రాహత్ సంస్థ ఛైర్మన్ డాక్టర్ కమల్ సోయి అన్నారు. ఈ మేరకు కలర్ ప్లాస్ట్ ఇండియా సరఫరా చేస్తున్న స్మార్ట్ కార్డులపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఐడీ డేటాను చైనాకు అనధికారికంగా బదిలీ చేయడం సరికాదన్నారు. ఇది నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా జాతీయ భద్రతకు ముప్పు కలిగిస్తుందన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు సోమాజీగూడలోని ఓ హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ కమల్ సోయి మాట్లాడుతూ భద్రతలేని ఈ స్మార్ట్ కార్డు బ్యాచ్‌లపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్డులు సరఫరా చేస్తున్న విక్రేతపైనా జరిమానా విధించడంతో పాటు బ్లాక్ లిస్టులో పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులోనూ ఇటువంటి ఉల్లంఘనలను నివారించడానికి వ్యవస్థాగత మార్పులు చేసి పౌరుల డేటాను సురక్షితంగా భద్రపరచాలని కోరారు. ఈ స్మార్ట్ కార్డల విషయంలో నిబంధనలను నిర్ణయించడంలో పరిశోధనలు, తదుపరి చర్యలకు ఉపక్రమించాలని డాక్టర్ కమల్ సోయి కోరారు.

జూన్5 తర్వాత బిఆర్‌ఎస్ దుకాణం మూత

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

ప్రజాపక్షం /హైదరాబాద్: జూన్ 5 తర్వాత బిఆర్‌ఎస్ దుకాణం మూత పడుతుందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం బిఆర్‌ఎస్ నేతలను ఆ పార్టీ కార్యకర్తలే వెంటపడి కొడతారన్నారు. హైదరాబాద్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రాష్ట్ర సంపదనంతా దోచుకున్నది చాలక కెసిఆర్ కుటుంబం ఢిల్లీకి వెళ్లింది. అవినీతి చేయకుండానే బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవితపై 8 వేల పేజీల ఛార్జిషీట్ దాఖలు చేశారా?' అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బిఆర్‌ఎస్ ప్రభుత్వం అప్పుల ఖజానా మాత్రమే ఇచ్చిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాల్లో మున్సిపాలిటీల అనుమతులు లేకుండానే బిఆర్‌ఎస్ కార్యాలయాలు నిర్మించారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల భవనాలు 14 అంతస్తులు మించరాదని నిబంధనలు ఉన్నాయని, ఎల్‌బి నగర్ ఆస్పత్రి స్థలానికి ఎన్‌ఓసి లేకుండా నిర్మాణం చేపట్టారని మంత్రి తెలిపారు. అందెశ్రీ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాలని గత ప్రభుత్వాన్ని కోరామని, ఆడిటోరియానికి కాళోజీ పేరు పెట్టాలంటే పెట్టలేదన్నారు. నల్గొండ జిల్లాకు ఎస్‌ఎల్‌బిసి సొరంగం మంజూరు చేయిస్తే బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిలిపివేసిందని మంత్రి విమర్శించారు. ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో నెరవేర్చుకుంటూ వెళ్తున్నామని, వేసవిలో వడగళ్ల వాన కారణంగా పంటనష్టం జరిగితే రైతులకు రూ.1500 కోట్ల పరిహారం చెల్లించినట్లు మంత్రి వెంకట్‌రెడ్డి వెల్లడించారు.

పక్కాగా సాగుతున్న ధాన్యం కొనుగోళ్లు

పౌరసరఫరాల శాఖ కమిషనర్ చౌహన్

ప్రజాపక్షం/ హైదరాబాద్ : ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి జిల్లా, రాష్ట్రస్థాయి కార్యాచరణను రూపొందించుకుని ముందుకు వెళుతున్నామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.హెచ్.చౌహన్ తెలిపారు. పౌర సరఫరాల కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో ఉన్న శాఖా పరమైన అప్పులను దశలవారిగా చెల్లిస్తున్నామని, ఇందులో భాగంగా మొదటి త్రైమాసికంలో రూ.6వేల కోట్ల అప్పును చెల్లించామన్నారు. రాష్ట్రంలో దాదాపు ధాన్యం కొనుగోళ్లకుగాను రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 7,241 కేంద్రాలను ఏర్పాటు చేశామని, వాటి ద్వారా శరవేగంగా ధాన్యాన్ని సేకరిస్తున్నామని చెప్పారు. గతంలో ఏప్రిల్ మొదటి వారం తర్వాత ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవగా, ఈ ఏడాది మార్చి 25వ తేదీ లోపే ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు ప్రారంభించామన్నారు. అంతేకాకుండా ధాన్యం అమ్మిన 3 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతున్నదని చెప్పారు. కొనుగోలు ప్రారంభమైన నాటినుంచి 80 కొనుగోలు కేంద్రాలను తాను స్వయంగా పరిశీలించానని, ఈ సందర్భంగా పలువురు రైతులతో తాను స్వయంగా, ఫోను ద్వారా సమస్యలపై ఆరా తీశానని ఒక్కరిద్దరు తప్ప చాలా మంది రైతులు సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. అక్కడక్కడ ఏమైనా పొరపాట్లు జరిగితే జరిగి ఉండొచ్చన్నారు. గత రెండు వారాలుగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా కొన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిందని, ఆ ధాన్యాన్ని తాము కొనుగోలు చేస్తున్నామని రైతులు ఏలాంటి భయాందోళనలకు గురి కావద్దని తెలిపారు.

గ్రామీణ ప్రాంత నిరుపేదలకు మెరుగైన వైద్యం

ఎంపిపి సుకన్య

ప్రజాపక్షం/యాచారం : గ్రామీణా ప్రాంతాల నుండి వచ్చే నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందిచాలని యాచారం ఎంపిపి కొప్పు సుకన్యభాషా అన్నారు. గురువారం యాచారం మండల కేంద్రంలోని ప్రాధమిక అరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా అ వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సంధర్భంగా ఎంపిపి మాట్లాడుతూ నిరుపేదలు వైద్యం కోసం ఎన్నో అటు పోట్లు ఎదురుకొని వస్తారు వారందరికి వైద్యం అందిచాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. మండల కేంద్రలోని ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు 24గంటలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలో 7 సబ్ సెంటర్లల్లో 7 మంది పల్లే దవాఖాన వైద్యులను ప్రభుత్వం నియమించింది, వారందరు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. తమకు కేటాయించిన సబ్ సెంటర్లల్లో వైద్యలు ప్రతి రోజు అందుబాటులో ఉండాలన్నారు. ఆయా గ్రామాల్లో ఎన్‌ఎంలు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. గర్భిణులకు, బాలింతలకు తగిన సూచనలు సలహలు ఇవ్వాలన్నారు. పుట్టిన పిల్లలకు సకాలంలో టీకాలు ఇవ్వాలన్నారు. తమ పిల్లల బంగారు భవిషత్ కోసం పిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించుకొవాలన్నారు. అసుపత్రి, సబ్ సెంటర్లలో ఏలాంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఆ సమస్యలకు సంబందించి వివరాలు ఇవ్వాలన్నారు. డబ్బులు లేక నిరుపేదలకు ప్రభుత్వ అసుపత్రికి వసారని, వారందరికి తగిన వైద్యం అందించాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజ్యల, వైద్యసిబ్బంది, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

సంజీవ్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్ : కార్మికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపి.డాక్టర్ జి.సంజీవ్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్(ఐఎన్‌టియుసి) అదనపు ప్రధాన కార్యదర్శి, నగర అధ్యక్షుడు ఆదిల్ షరీఫ్ నేతృత్వంలో జిహెచ్‌ఎంసి ఉద్యోగులు, కార్మికులు ఆయనను కలిశారు. పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో జిహెచ్‌ఎంసిలో ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆదిల్ షరీఫ్ ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా సంజీవ్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే ప్రభుత్వంతో చర్చించి, జిహెచ్‌ఎంసి ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టియుసి కట్టుబడి ఉందన్నారు.

చటాన్‌పల్లి రైల్వేఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సహకారం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి షాద్‌నగర్ ఎంఎల్‌ఎ వీర్లపల్లి శంకర్ వినతి

ప్రజాపక్షం/షాద్‌నగర్ : చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సహకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని షాద్‌నగర్ ఎంఎల్‌ఎ వీర్లపల్లి శంకర్ కోరారు. గురువారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదినం సందర్భంగా షాద్‌నగర్ నాయకులతో కలిసి మంత్రికి పుష్పగుచ్చం అందజేసి జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రితో మాట్లాడుతూ షాద్‌నగర్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేయాలని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో షాద్‌నగర్ అభివృద్ధి ప్రజలందరికి గుర్తుండేలా చేయాలనేదే నా లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో ముబారక్ ఖాన్, సయ్యద్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

కోకాపేటలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

ప్రజాపక్షం/నార్సింగి: రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపల్ పరిధి కోకాపేటలోని అక్రమ నిర్మాణాలను హెచ్‌ఎండి ఏ ఎన్ఫోర్స్మెంట్ మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. గురువారం అక్రమ నిర్మాణాల నెంబర్ 143, 144 ,147 ల అక్రమ, నిర్మాణాలను కూల్చి వేయడం జరిగింది. ఈ సందర్భంగా నార్సింగి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను గుర్తించి ఇప్పటికే అధికారులకు సమాచారం అందించామని, జి ప్లస్ 3 పర్మిషన్ తీసుకొని జి ప్లస్ 6 అక్రమ నిర్మాణాలను నిర్మించడం జరిగిందన్నారు. పర్మిషన్‌కి విరుద్ధంగా అక్రమంగా నిర్మిస్తే కూల్చివేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ మణిహారిక, హెచ్‌ఎండి ఏ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పై సంతోష్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు సీజన్ వ్యాధుల నివారణ టీకాలు తప్పనిసరి

ప్రజాపక్షం/షాబాద్ : జీవాలకు సీజన్ వ్యాధుల నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని మండల పశువైద్య అధికారులు శ్రవంతి, చంద్రశేఖర్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని రేగడి దోస్వాడ, హైతాబాద్, కుమ్మరిగూడ, కక్కులూర్ గ్రామాల్లో మండల పశు వైద్య అధికారులు పర్యటించి జీవాలకు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం జీవాలకు వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా అందజేస్తుందన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న జీవాలకు వ్యాధి నివారణ క్యాంపులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. పాడి ఆవుకులకు ప్రతి వారం వైద్య పరీక్షలు చేయించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చెఫ్ అసోసియేషన్ వార్షికోత్సవం



ప్రజాపక్షం/శేరిలింగంపల్లి ; పాక ప్రపంచంలో చెఫ్‌ల పాత్ర ఎనలేనిదని తెలంగాణ చెఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు ధర్మేంద్ర లంబా తెలిపారు. గురువారం తెలంగాణ చెఫ్ అసోసియేషన్ ఐదో వార్షికోత్సవ వేడుకలు మాదాపూర్‌లోని వెస్టిన్ రహేజా హోటల్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ చెఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు ధర్మేంద్ర లంబా, ఐఎఫ్‌సిఏ ప్రధాన కార్యదర్శి చెఫ్ విజయ భాస్కరన్‌లు పాల్గొన్నారు. కార్యక్రమం లో బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనర్ గారెత్ విన్ ఓవెన్, కాన్సులేట్ జనరల్ డి ఫ్రాన్స్, రిపబ్లిక్ ఆఫ్ లర్కి, హైద్రాబాద్ డిప్యూటీ కాన్సుల్ జనరల్ పాస్కల లోరో, ప్రముఖ చెఫ్‌లు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడొద్దు

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి : ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వసతులు లేక రైతులు ఇబ్బందులు పడొద్దని, రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. గురువారం అబ్దుల్లాపూర్మెట్ మండలం బాచారం గ్రామంలోని కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శశాంక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులతో కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? తూకంలో ధాన్యానికి తరుగు ఏమైనా తీస్తున్నారా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని అధికారులకు సూచించారు. సేకరించిన ధాన్యాన్ని వెనువెంటనే లారీలలో లోడ్ చేయించడంతోపాటు రైతుల నుండి ధాన్యం తీసుకున్న వెంటనే టోకెన్‌లు అందించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా సంఖ్యలో హమాలీలు సేవలందించేలా ఏర్పాట్లు చేయాలని, రైస్ మిల్లుల వద్ద కూడా ధాన్యం లోడ్ లతో కూడిన లారీలు నిలిచి ఉండకుండా ఎప్పటికప్పుడు ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో 33 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా 17 కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ జరుపుతున్నామని, ఎక్కడ కూడా తరుగు వంటివి లేకుండా గట్టి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కలెక్టర్ వెంట డిసిఓ ధాత్రి దేవి, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి మనోహర్ రాథోడ్, డిఎం విజయ లక్ష్మీ, అబ్దుల్లాపూర్మెట్ తహసీల్దార్ సంబంధిత అధికారులు ఉన్నారు.

నకిలీ విత్తనాల చెలామణిపై ఉక్కుపాదం

జిల్లాలో నకిలీ విత్తనాల చెలామణిని ఉక్కుపాదంతో అణిచివేయాలని కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు గురువారం సమీకృత జిల్లా కార్యాలయాలలో జిల్లా కలెక్టర్ శశాంక వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను నకిలీ విత్తన రహిత జిల్లాగా చేయుటకు, ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని జిల్లాలో నకిలీ విత్తనాలు చెలామణి కాకుండా ఉక్కుపాదంతో అణిచివేయాలని సూచించారు. వానాకాలం సాగుకు సంబంధించి సుమారు 4 లక్షల 45 వేల 428 హెక్టార్ల విస్తీర్ణంలో పంటలకు అవసరమైన ఎరువులు, విత్తనాల కొరత తలెత్తకుండా రైతులకు అం దుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గీతారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మరమ్మత్తులు 31వరకు పూర్తి

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపడుతున్న పనులను మే 31 తేది వరకు పూర్తి చేయాలని కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయంలో సమావేశ మందిరంలో కలెక్టర్ శశాంక పాఠశాలల్లో చేపట్టవలసిన పనులపై అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో కలిసి జిల్లా, మండల విద్యా శాఖ, ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా ఎంపికైన 1309 పాఠశాలల్లో పనులు ప్రారంభించడం జరిగిందని, అందులో 423 పాఠశాలల్లో పనులు ప్రారంభించి మే 31 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో విద్యాశాఖ అధికారి సుసిందర్‌రావు పాల్గొన్నారు.

అబ్దులాపూర్‌మెట్: అబ్దులాపూర్‌మెట్ మండలం బాచారం గ్రామంలో హయత్‌నగర్ సహకార సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసినా వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ శశాంక గురువారం సందర్శించారు. సివిల్ సివిల్ సప్లైయి జిల్లా అధికారులు విజయలక్ష్మి ధాత్రి, అబ్దులాపూర్‌మెట్ తహసీల్దార్ రవీంద్రదత్తు, హయత్‌నగర్ సహకార సంఘం చైర్మన్ చామ క్రిష్టరెడ్డి, లక్ష్మ ణ్, మల్లిఖర్జన్, చంద్రకళ పాల్గొన్నారు.

పంటల బీమాపై అవగాహన

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి : కలెక్టర్ జి.రవి నాయక్

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి : ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంపై మహబూబ్‌నగర్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయాంలో గురువారం జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కు చెందిన జిల్లాల వ్యవసాయ శాఖ ఏడిలు, వ్యవసాయశాఖ అధికారులు , ఉద్యాన శాఖ అధికారులు,కెవికె శాస్త్ర వేత్తలు, ముఖ్య ప్రాణలిక అధికారులు, రైతులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన ద్వారా రైతుల నియంత్రణ లో లేకుండా ప్రకృతి వైపరీత్యాలు వలన పంట నష్టం జరిగితే ఆర్థిక నష్టం జరగకుండా భీమా రైతులకు ప్రయోజనకరంగా రిస్క్ కవరేజి కల్పిస్తుందని అన్నారు. 2015–2016 యాసంగిలో ప్రారంభమైన ఫసల్ భీమా యోజనలో తెలంగాణ రాష్ట్రం 2019–20 యాసంగి వరకు కొనసాగి కొన్ని కారణాల వలన 2020–21 లో వైదొలగిందని అన్నారు. వానాకాలం 2024 నుండి తెలంగాణ ప్రభుత్వం తిరిగి పిఎం ఫసల్ భీమా యోజనలో చేరాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అనుభవం ఉన్న అధికారులు, రైతులు శాస్త్రవేత్తలు తమ అనుభవాలు, అధికారులు, రైతులు, శాస్త్రవేత్తలు, తమ అనుభవాలు, సూచనలు అందజేయాలని అన్నారు. మార్గదర్శకాలు రూపొందిస్తుందని అన్నారు. పంటనష్టం గ్రామాల వారీగా పంటల వివరాలను వ్యవసాయ అధికారులు జాగ్రత్తగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఫసల్ బీమా యోజన పథకం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పంటలకు నష్టం జరిగినప్పుడు దీని ద్వారా పరిహారం అందుతుందని పేర్కొన్నారు. రైతులు భీమా చెల్లించే అవసరం లేదని, ప్రీమియాన్ని కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాల చెల్లిస్తాయని వివరించారు. మహబూబ్‌నగర్ రైతు శిక్షణా కేంద్రం వ్యవసాయ అధికారి, మాస్టర్ ట్రైనర్ కృపాకర్ రెడ్డి ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ పథకం ప్రతి పంట వేసిన ప్రతి రైతుకు కవరేజ్ ఉండే విధంగా నోటిపై చేసిన పంటలు, ఏరియాకు వర్తింపచేయడం, రైతు ప్రీమియం ప్రభుత్వం చెల్లించడం టెక్నాలజీ బేస్ ఆధారంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన పరిశీలకులు జెడి శైలజ ఫసల్ బీమా యోజన పథకం పై అవగాహన కార్యక్రమం రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫసల్ భీమా యోజనపై సమర్ధవంతంగా అమలుకు ఈ అవగాహన కార్యక్రమంలో అధికారులు, రైతులు, శాస్త్రవేత్తలు నుండి సూచనలు, సలహాలు తీసుకోవడ ం జరుగుతుందని అన్నారు. సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యాలయం ఏడి.శ్రీదేవి, మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారులు, వ్యవసాయ , ఉద్యాన శాఖ అధికారులు, రైతులు, కెవికె శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

పాఠశాలల్లో నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష

ప్రజాపక్షం/నర్వ: అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రతిపాదించిన పనులను వెంటనే ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో నర్వ, మద్దురు, కోస్గి, కృష్ణ మండలాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న మౌలిక వసతులు నిర్మాణ పనులపై ఆయా మండలాల ఎంపీడీవోలు, ఏఈలతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. మద్దూరు, కోస్గి మండలాల్లోని పాఠశాలల్లో ఇంకా కొన్ని చోట్ల నిర్మాణ పనులను ప్రారంభించలేదని, వెంటనే వాటిని మొదలు పెట్టి పూర్తి చేయాలన్నారు. ఆయా మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలో అవసరమైనచోట ప్రహరీల నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేసి ఇవ్వాలన్నారు. ఇంకా ఏమైనా నిర్మాణ పనులు అవసరమైతే వాటికి ప్రతిపాదన చేసి పనులు అవసరమైతే వాటికి ప్రతిపాదన చేసి పనులు చేపట్టాలని సూచించారు. నర్వ, కృష్ణ మండలాల్లోనూ పలు ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ నిర్మాణాలు అవసరమని ఆయా మండలాల ఎంపీడీవోలు, ఏఈలు కలెక్టర్ నుకోరగా అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి, వెంటనే ఆయా నిర్మాణ పనులను కూడా చేయించాలన్నారు. ఈ సమావేశంలో డిఈఓ అబ్దుల్ ఘని, సిపిఓ జీవరత్నం, జిసిడిఓ పద్మనలిని, పిఆర్ఈఈ హిర్యానాయక్, ఆయా మండలాల ఎంపీడీవోలు, ఏఈలు పాల్గొన్నారు.

బొటానికల్ గార్డెన్లో బుద్ధునికి నివాళులు

ప్రజాపక్షం/జడ్చర్ల : డాక్టర్ బిఆర్ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ జడ్చర్ల లోని తెలంగాణ బొటానికల్ గార్డెన్లో బుద్ధ జయంతి పురస్కరించుకుని స్థానిక కౌన్సిలర్ సతీష్ కుమార్ పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పరిశోధకా విద్యార్థి రాహుల్ సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పివిటీజీ విద్యార్థుల నుండి దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి : 2024–25 విద్య సంవత్సరం తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలు కాలేజి ఆఫ్ ఎక్స్ లెన్స్ (బాలుర) కాలేజి ఆఫ్ ఎక్స్ లెన్స్ (బాలికలు), హయత్ నగర్, హైద్రాబాద్ యందు ఎంపిసి, బిపిసి, సిఈసి, హెచ్ఈసి గ్రూపులలో ప్రవేశము కోరకు పివిటీజీ విద్యార్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ఐ.టి.డి.ఏ. మన్న నూరు, నాగర్ కర్నూల్ ప్రాజెక్ట్ అధికారి రోహిత్ గోపిడి ఒక ప్రకటన లో తెలిపారు. 2022–23, 2023–24వ విద్యా సంవత్సరం లలో 10 వ తరగతి ఉత్తీర్ణులైన ఎస్‌టీ ఆదివాసీ తెగలకు చెందిన (చెంచు, కొలం, తోటి, కొలవార్/ మన్నెవార్, కొండ రెడ్డి) కులాల విద్యార్థులు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన వారు ప్రిన్సిపాల్ టీజీటీడబ్ల్యుఆర్‌జెసి (పివిటీజీబి) మన్ననూర్, నాగర్ కర్నూల్ జిల్లా నుండి ఈ నెల 24వ తేదీ నుండి 31 వరకు అప్లికేషన్ ఫారం ను పొందవచ్చని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారంలకు జిరాక్స్ ప్రతులను జతపరిచి తేది : ఈ నెల 31 వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా ప్రిన్సిపాల్ టీజీటీడబ్ల్యుఆర్‌జెసి (పివిటీజీ అబ్బయిలు) మన్ననూర్, నాగర్ కర్నూల్ జిల్లా కు సమర్పించాలని ఆయన తెలిపారు. ఇతర సమాచారం కోరకు ఫోన్ నెం : 9963759850, 94403989930, 9441551341, 9490957314 లలో సంప్రదించాలని, ఎంపికైనా విద్యార్థులకు ఉచిత వసతి, భోజనము నోటు పుస్తకాలు, బెడ్స్, దుస్తులు మొదలగు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఆయన ఈ ప్రకటన లో తెలిపారు.

వరాహి వెంచర్లో అధికారుల బృందం క్షేత్రస్థాయి పరిశీలన

ప్రజాపక్షం/బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రంలోని వరాహి వెంచర్లో ఉన్న 118 సర్వే నెంబర్ భూమిని వివిధ శాఖల అధికారులు బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసింది. గురువారం ఈ మేరకు మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కిషన్, మైన్స్ ఏడి సంజయ్ కుమార్, అసిస్టెంట్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కిషన్ రావు, ఇరిగేషన్ ఈఈ తదితర శాఖల అధికారులు మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆర్ఐ వెంకటరామిరెడ్డిలతో కలిసి భూమికి సంబంధించిన సమగ్ర కొలతలను తీసుకోవడం జరిగిందని తెలిపారు. 15 ఎకరాల భూమిని వరాహి వెంచర్ యాజమాన్యం కొనుగోలు చేసి డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టింది. ఈ వెంచర్లో ఇరిగేషన్ కాల్వ, పాటు కాలువను పూడిచి వేశారన్న ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యే జానంపల్లి అనిరుద్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల బృందం ప్రాథమిక విచారణ చేపట్టింది. ప్రస్తుతం ఇక్కడ ప్రభుత్వ భూమి ఎంత మేరకు ఉంది. కబ్జాకు గురైన ప్రాంతం ఏది, అలుగు పారే ప్రాంతాన్ని దారి మళ్లించడం, ఇతర ఎలాంటి ఘటనలకు పాల్పడ్డారన్నది. విచారణ అనంతరం తెలియజేయడం జరుగుతుందని మహబూబ్‌నగర్ ఆర్డిఓ నవీన్‌కుమార్ మీడియాకు తెలిపారు.

అందుబాటులో లేని ఎఇఒలు

మల్దకల్ / ప్రజాపక్షం : వర్షాకాలం దగ్గరికి వస్తున్న సమయంలో అందుబాటులో ఉండవలసిన వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో లేకపోవడం వల్లమండల పరిధిలోని ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్‌మండల కేంద్రంలోని బుధవారం 12 గంటలకు అయనా వ్యవసాయ శాఖ కార్యాలయం కి అధికారులు రాకసోవడంతో ఆయా గ్రామాల పుంచి వచ్చిన ప్రజలు అధికారులుకలవడానికి వస్తే కేవలం వారు లేకపోవడంతో మా ఆశలన్నీ బుడిదలో పోసినా అవుతు నానయన్నారు. విత్తనాల సమయంలో ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలు కాని విత్తనాలు కానీ మేం తెలుసుకోవడానికి కార్యాలయంకు వస్తే అక్కడ అధికారులు లేకపోవడంతో ప్రజలు తలలు పట్టుకుంటున్నారు మండల పరిధిలో ఉన్న రైతు వేధికలో వ్యవసాయ అధికారులు ఏఈఓలు లేకపోవడంతో మండల కేంద్రానికి వస్తే ఉన్న వ్యవసాయ అధికార కార్యాలయం కూడా ముసివేస్తే ప్రభుత్వం నుంచి వచ్చే ఎరువులు , విత్తనాలు సబ్సీడీలు ఎవరిని అడిగి తెలుసుకోవాలని , ఆ గ్రామాల రైతుల ఆవేదన వ్యక్తం చేశారు దయచేసి ఉన్నతధికారుల స్పందించి ఇక నుంచి అయినా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న స్కీములను , సబ్సిడీలను ప్రజలకు తెలిపేందుకు ప్రతి రోజు అధికారి కార్యక్రమంలో ఒక్కరూ ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు.

గుంటలోపడి మహిళ మృతి



ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి : మారేడ్‌మాన్‌దిన్నె గ్రామశివారులోని గుంటలోపడి మహిళపడి మృతిచెందిన సంఘటన గురువారం నెలకొంది. పెద్దకొత్తపల్లి ఎస్ఐ సతీష్‌తెలిపిన వివరాలప్రకారం మండలంలోని మారేడ్‌మాన్‌దిన్నె గ్రామశివారులో ఫారెస్టు అధికారులుతవ్విన గుంటలో ప్రమాదవశాత్తూ దేదినేనిపల్లి గ్రామానికిచెందిన కల్మూరి మంజులభర్త రామకృష్ణ ఈనెల 22న సాయంత్రం 6గంటల సమయంలో ప్రమాదవశాత్తూ గుంటలోపడి మృతిచెందిందని మృతురాలి మంజులతండ్రి పాదాల మాసయ్య ఫిర్యాదుమేరకు మహిళ అనుమానస్పదంగా మరణించిందని కేసునమోదుచేసి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బిఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి హత్య

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కెటిఆర్

ప్రజాపక్షం/చిన్నంబావి : చిన్నంబావి మండల పరిధిలోని లక్ష్మీ పల్లి గ్రామంలో కొల్లాపూర్ మాజీ శాసన సభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రధాన అనుచరుడు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లక్ష్మీ పల్లి శ్రీధర్ రెడ్డి దారుణ హత్యకు గురయ్యాడు. శ్రీధర్‌రెడ్డి హత్యతో ఒక్కసారిగా మండల ఉలిక్కి పడ్డట్లు అయింది. వివరాల్లోకి వెళ్తే బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి (50) దాదాపు రాత్రి రెండు, మూడు గంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు కరెంటు తీసి గొడ్డలితో అత్యంత దారుణంగా నరికి చంపారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించిన క్లూ టీమ్స్ డాగ్స్ వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఏరియా ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి , రాష్ట్ర నాయకులు అభిలాష్ రావు సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ , మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, గువ్వల బాల్ రాజ్ , ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావులతో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కేటీఆర్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మృతి దేహాన్ని మండల కేంద్రం నుండి పాదయాత్ర చేస్తూ లక్ష్మీ పల్లి గ్రామానికి తీసుకువెళ్లడం జరిగింది. అక్కడ కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యుల ఫిర్యాదు ఆధారంగా మంత్రి జూపల్లి కృష్ణారావు హస్తం ఉందని ఫిర్యాదులు జూపల్లి కృష్ణారావు పేరు తీయాలని కుటుంబ సభ్యులను ఒత్తిడికి గురిచేస్తున్నారని అన్నారు. శ్రీధర్ రెడ్డికి వ్యక్తిగతంగా ఎలాంటి తగాదాలు లేవని, చుట్టు పక్కల గ్రామాలలో మంచి పేరు కలిగి ఉన్నాడని అన్నారు. ఈ హత్యను రాజకీయ హత్యగా భావిస్తూ హత్యకు నిరసనగా చిన్నంబావి మండల కేంద్రంలోని వాల్మీకి చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలియజేస్తూ నిందితులు ఎంతటి వారైనా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ, జడ్పీటీసీ వెంకట్రామమ్మ, పాన్‌గల్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి తగరం లక్ష్మీ , వీపనగండ్ల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్ , బీఆర్ఎస్ మండల నాయకులు గోవింద , శ్రీధర్ రెడ్డి, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

సిబిఐ విచారణ చేపట్టాలి

మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

ప్రజాపక్షం / చిన్నంబావి/వీపనగండ్ల : బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొద్దు శ్రీధర్ రెడ్డి హత్య జరిగిన సంఘటన స్థలాన్ని కొల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పరిశీలించారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీధర్ రెడ్డి హత్య ముమ్మాటికి రాజకీయ హత్య అని అన్నారు. శ్రీధర్ రెడ్డి హత్యపై సిబిఐ విచారణ చేపట్టి సంబంధిత రాష్ట్రమంత్రి జూపల్లి కృష్ణారావుని బర్తఫ్ చేయాలని, ఎన్నికలు జరిగిన ప్రతిసారి ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయని వాటిని కట్టడి చేయాలని, పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

నేరాలపై అవగాహన

ప్రజాపక్షం / వనపర్తి టౌన్ : వనపర్తి జిల్లా ఎస్పీ కె. రక్షిత మూర్తి ఆదేశాలనుసారం వనపర్తి జిల్లా ఏహెచ్‌టియూ గురువారం వనపర్తి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏహెచ్‌టియూ కార్యకలాపాలు, ఈవ్ టీసింగ్ గురించి, మహిళలపై చిన్నారులపై జరుగు నేరాలు, మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలు, మహిళా రక్షణ, సైబర్ నేరాలు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏహెచ్‌టియూ ఇంచార్జీ ఎస్ఐ అంజద్ మాట్లాడుతూ షీ టీం అంటే ఏమిటి, ఇది ఎలా పని చేస్తుంది, షీ టీంను ఎలా సంప్రదించాలని, యు టీజింగ్ హ్యూమాన్ ట్రాఫిక్ కింగ్ , ఉమెన్ హెల్ప్ డెస్క్‌లు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టం, బాల్య వివాహాలు బాల కార్మికులు సరిహద్దు కార్మికులు ఇంటర్నెట్ భద్రత మా చేతుల్లో ఉంది. మీ సమాచారాన్ని రక్షించండి సైబర్ స్టాకర్లు పిల్లల సైబర్ భద్రతను ఎలా ట్రాప్ చేస్తున్నారో మీ వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయవద్దు సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నప్పుడు తీసుకోవాల్సిన రక్షణ , భద్రత కొలతల గురించి చిన్న పిల్లలను వెట్టి చాకిరి నుండి బయటపడేసి వారి బాల్యాన్ని అందమైన జీవితంగా మలచుకోవడానికి బాటలు వేయాలని అన్నారు. ఎలాంటి ఆపద సమయంలో నైనా డయల్ 100కు కాల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఆకతాయిలు వలన మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే మహిళ హెల్ప్ లైన్ 1091/181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 / 112, సైబర్ క్రైం 1930 నంబర్లకు ఫోన్ చేసి కానీ, వాట్సాప్ ద్వారా కానీ ఫిర్యాదులు చేయవచ్చు, ఫిర్యాదును అందుకున్న వెంటనే ఏహెచ్‌టియూ పోలీసులు బాధిత మహిళలకు అండగా నిలుస్తారని తెలిపారు. కార్యక్రమంలో షీ టీం హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ , కానిస్టేబుల్ కృష్ణ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజాపక్షం / వనపర్తి ప్రతినిధి : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం గోపాల్ పేట మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. రైతులు ధాన్యం కేంద్రానికి ధాన్యం తెచ్చిన వెంటనే వేమెంట్ చేసి సంచుల్లో నింపాలని, ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం వర్షంలో తడవడానికి అవకాశం లేకుండా చూడాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచించారు. కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని సైతం టార్పాలిన్ కవర్లతో కప్పాలని, కేంద్రానికి ధాన్యం వచ్చినప్పుడు హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. బరువు కొలిచే యంత్రాలు, గన్నీ బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, గన్నీ బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడే ఉన్న పలువురు రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు రైతుల నుంచి ఎంత ధాన్యం కొనుగోలు చేశారూ తరలించిన ధాన్యం తదితర విషయాల్ని ఇంచార్జీలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కేంద్రం ఇంచార్జీలకు సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాతా వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శంకర్ నాయక్ , ఎంపీఓ ఉసేనప్ప, ఏపిఓ నరేందర్ , ఏపిఎం చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలోచించండి.. ఓటు వేయండి

ఢిల్లీ ప్రజలకు కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా పిలుపు

న్యూఢిల్లీ: బిజెపి నియంతృత్వ విధానాల నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు సహకరించే దిశగా ఆలోచించి ఓటు వేయాలని ఢిల్లీ ప్రజలకు కాంగ్రెస్ మాజీ అధ్యక్షుదురాలు సోనియా గాంధీ పిలుపునిచ్చారు. ఏడు విడతల సార్వత్రి ఎన్నికల్లో భాగంగా, ఇప్పటి వరకూ మూడు దశల పోలింగ్ పూర్తికాగా, ఆరో విడత ఈనెల 25వ తేదీ, శనివారం జరగనుంది. ఇందులో ఢిల్లీలోని ఏడు నియోజకవర్గాలు కూడా ఉన్నాయి. ఈ సందర్భంగా విడుదల చేసిన ఒక వీడియోలో, ప్రజస్వామ్య పరిరక్షణ ప్రస్తుతావసరమని అన్నారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరుగుతున్నాయని, ప్రజల సమస్యలు బిజెపి ప్రభుత్వానికి పట్టడం లేదని సోనియా విమర్శించారు. 'ఈ ఎన్నికలు చాలా కీలకమైనవి. ఇవి ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి జరుగుతున్న ఎన్నికలు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కూలదోయాలనుకునే శక్తులు ఒకవైపు... వాటిని రక్షించాలనుకునే ఇండియా కూటమి ఒకవైపు పోటీపడుతున్నాయి. ప్రభుత్వ సంస్థలను ధ్వంసం చేస్తున్న బిజెపి మళ్లీ గెలిస్తే, దేశం ప్రమాదంలో పడుతుంది' అన్నారు. ప్రజలు వేసే ప్రతి ఓటూ ఉపాధి కల్పనకు దోహదపడుతుందని వ్యాఖ్యానించారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి కీలక అంశాలపై దృష్టి పెడతామని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆమె భరోసా ఇచ్చారు. ఇండియా కూటమి విజయం ప్రజా విజయంగా మారుతుందని సోనియా వ్యాఖ్యానించారు.

ఎపి ఎమ్మెల్యే పిన్నెల్లి కోసం

ముమ్మర గాలింపు

మాచర్ల: ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల సమయంలో మాచర్లలో ఇవిఎం ధ్వంసం చేసిన వైసిపి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోసం ముమ్మర గాలింపు జరుగుతున్నది. ఈలోగా ఆయన తరఫున బెయిల్ కోసం న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేశారు. భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ) ఆదేశాల మేరకు ఎమ్మెల్యేపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు, ఆయన కోసం వెతుకుతున్నారు. ఎనిమిది పోలీసు బృందాలు ఎమ్మెల్యే కోసం వేట కొనసాగిస్తున్నాయి. ఇలావుంటే, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలింగ్ బూత్‌లో అడుగు పెట్టినప్పుడు, అక్కడ ఉన్న ప్రొసీడింగ్ అధికారి, ఇతర సిబ్బంది లేచి నిలబడి ఆయనకు అభివాదం చేశారు. అంతేగాక, ఆయన ఇవిఎం నేలకేసి కొట్టి పగలగొడుతుంటే పోలింగ్ సిబ్బంది ఆ చర్యను వ్యతిరేకించలేదు. ఈ అభియోగాలపై పిఒను ఇప్పటికే సస్పెండ్ చేసింది. గురువారం వారి నుంచి వివరణ తీసుకుంది. ఘటన వివరాల్లోకి వెళితే, మాచర్ల నియోజకవర్గంలో పిఎస్ నంబర్ 202లో సిట్టింగ్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇవిఎంను నేలకేసి కొట్టినట్లుగా వెబ్ కెమెరాలో రికార్డ్ అయింది. ఇవి ఎంల ధ్వంసానికి సంబంధించి కేసు దర్యాప్తులో భాగంగా పల్నాడు జిల్లా ఎన్నికల అధికారులు అన్ని పోలింగ్ స్టేషన్ల వీడియో ఫుటేజీని పోలీసులకు ఇచ్చారు. దీనితో ఆయనపై ఐపిసి 143, 147, 448, 427, 353, 452, 120బి సెక్షన్ల కింద కేసు నమోదైంది. వీటితోపాటు పిడిపిపి చట్టం కింద మరో కేసు, ఆర్‌పి చట్టం 131, 135 సెక్షన్లతో మరికొన్ని కేసులు కూడా పెట్టడంతో ఎమ్మెల్యే చిక్కుల్లో పడ్డారు. కాగా, ఇవిఎంలోని సమాచారం మొత్తం సేఫ్ గానే ఉందని అధికారులు ప్రకటించారు. ఘనత అనంతరం పరారీలో ఉన్న పిన్నెల్లి హైదరాబాద్ చేరుకున్నట్టు తొలుత వార్తలు వచ్చాయి. సంగారెడ్డి సమీపంలోని ఓ పరిశ్రమలో తలదాచుకున్న ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని కూడా సమాచారం వచ్చింది. అయితే, అధికారులు ఈ వార్తలను తోసిపుచ్చారు. పిన్నెల్లి కోసం గాలింపు కొనసాగుతున్నట్టు చెప్పారు. ఏ క్షణమైనా ఆయనను అదుపులోకి తీసుకునే అవకాశం ఉంది.

అర్బన్ రైస్ విల్లా వెంచర్ ఆర్చి పనులను ఆపేసిన అధికారులు

ప్రజాపక్షం/బాలానగర్ : బాలానగర్ మండలం చెన్నంగుల గడ్డ గ్రామ పంచాయితీ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అర్బన్ రైస్ విల్లా వెంచర్ యాజమాన్యం తమ వెంచర్ ముఖద్వారం వద్ద నిర్మిస్తున్న ఆర్చి నిర్మాణ పనులను పంచాయితీ రాజ్ శాఖ ఏడి వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీఓ తదితర అధికారులు ఆపివేశారు. నిబంధనలను మొత్తం తుంగలో తొక్కి ఆర్చి నిర్మాణ పనులు చేపడుతుందని, తద్వారా ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని బుధవారం ప్రజా పక్షం దినపత్రికలో వచ్చిన విషయం పాఠకులకు విధితమే. మాస్టర్ ప్లాన్ అంటూ మభ్యపెడుతూ వెంచర్ నిర్వాహకులు రోడ్డును కబ్జా చేస్తున్నారని, ప్రమాదాలకు నిలయంగా ఉన్న ఈమలుపును మరింత జటిలం చేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. దీనిపై స్పందించిన అధికారులు గురువారం స్పందించారు. ప్రస్తుతమున్న రోడ్డు సెంటర్ నుంచి 33 1/2 ఫీట్లు వదులుకొని వెంచర్ నిర్వాహకులు తమ నిర్మాణ పనులు కొనసాగించవచ్చని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నరసింహారెడ్డి, రవి నాయక్, మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్స్ అందించాలి

ప్రజాపక్షం/అచ్చంపేట { ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్స్ అందించాలని నాగర్‌కర్నూల్ జిల్లా డిపిఎం లక్ష్మయ్య టైలర్లకు సూచించారు. గురువారం అమ్రాబాద్ మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు పాఠశాలలకు అలవాటు కావాలంటే పాఠశాల ప్రారంభంలో డ్రెస్సులు, బ్యాగులు, పుస్తకాలు అందించాలని తెలిపారు. గ్రామసంఘాలు విద్యాకమిటిల ఆధ్వర్యంలో టైలర్లకు వస్త్రాలు అందజేశారు. అనంతరం ఎంఈవో బాలకిషన్ మాట్లాడుతూ బట్టలు కొలతలు చేయాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులకు ఉందని వారు కచ్చితంగా పాటించాలని అన్నారు. అదేవిధంగా టైలర్లతో మాట్లాడుతూ గుండీలు, దారాలు నాణ్యమైనవివాడాలని అన్నారు. మండలంలోని 49 పాఠశాలలకు 1048బాలురు, 986బాలికలు ఉన్నారని తెలిపారు. పదరమండలంలోని 21 పాఠశాలలకు 550బాలురు, 589బాలికలు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామసంఘం అధ్యక్షులు మస్తానమ్మ, ఎపిఎంలు రాంరెడ్డి, ఈశ్వర్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఒకరు మృతి

ప్రజాపక్షం/అచ్చంపేట : విద్యుదాఘాతంతో చెట్టుపైనుంచి పడి వ్యక్తి మరణించిన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. సీఐ రవీందర్ వివరాలప్రకారం బల్మూర్ మండలం మైలారం గ్రామానికిచెందిన దినసరికూలి రాములు(35) పట్టణంలోని వెంకటేశ్వరకాలనీలో నూతనంగా నిర్మించిన మిషన్‌భగీరథ వాటర్‌ట్యాంకు సమీపంలో ఉన్న వేపచెట్టుకొట్టివేయుటకు కూలిపనికి వెళ్లాడు. అక్కడ చెట్టుకొమ్మలు నరుకుతుండగా హైటెన్షన్‌వైరు తగిలి అక్కడికక్కడే మరణించాడు. మృతుని భార్య కలమ్మ , ఇద్దరు కుమారులు ఉన్నారు. కలమ్మఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ రవీందర్ తెలిపారు. మృతిచెందిన రాములు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని కూలీలసంఘం సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

టిఆర్ఎస్‌నేత మృతికి కారణమైనవారిని శిక్షించాలి

ప్రజాపక్షం/కల్వకుర్తి : టిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకుడు శ్రీధర్‌రెడ్డిని హత్యచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కల్వకుర్తి మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు ఎముకజంగయ్య డిమాండ్‌చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మి పల్లి గ్రామానికిచెందిన శ్రీధర్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనలేకనే హత్యచేయడం బాధాకరమన్నారు. హత్యవెనుక ఉన్న బడారాజకీయ నాయకులతో పాటు హత్యచేసినవారిపై హత్యానేరంకింద కేసునమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. శ్రీధర్‌రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వడంతోపాటు కుటుంబసభ్యులకు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సైబర్‌నేరాలపై అవగాహన సదస్సు

ప్రజాపక్షం/వంగూరు : మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో వివిధ గ్రామాలప్రజలకు గురువారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ అంజయ్య మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న సైబరనేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అత్యవసర సమయంలో 100కు ఫోన్‌చేయాలని అన్నారు.అవగాహన సదస్సులో తిరుమలగిరి మాజీసర్పంచ్ కడారిమల్లయ్యయాదవ్, నిజాంబాద్ మాజీసర్పంచ్ వెంకట్‌రెడ్డి, గ్రామస్తులు, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

ప్రేమతత్వాన్ని బోధించిన మహనీయుడు బుద్ధుడు

ప్రజాపక్షం / కొత్తకోట : కొత్తకోట మండలంలోని కనిమెట్టగ్రామంలో బుధుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వ మానవాళికి సహనాన్ని , ప్రేమతత్వాన్ని , అహింసను, శాంతిని పంచిన బుద్ధుని బోధనలు సదా ఆచరణీయం, బుద్ధం శరణం గచ్ఛామి జీవకోటికి ప్రేమ తత్వాన్ని బోధించిన ఆ మహనీయుడు జయంతి సందర్భంగా కనిమెట్ట గ్రామంలో జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమాజీ మాజీ తాజా సర్పంచ్ గాదం రాణి పరమేష్ , మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సరన్ ఘటనలో..

ఎఫ్ఐఆర్‌లో లాలు కుమార్తె పేరు

సరన్ : బిహార్‌లోని సరన్ నియోజకవర్గంలో పోలింగ్ సందర్భంగా జరిగిన అక్రమాలు, పోలింగ్ అనంతరం జరిగిన ఘర్షణలలో ఒకరు మరణించిన ఘటనలకు సంబంధించి ఆర్‌జెడి అధ్యక్షులు లాలు ప్రసాద్ యాదవ్ కుమార్తె సరన్ నియోజకవర్గ అభ్యర్థి రోహిణి ఆచార్య పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. బిజెపి సిట్టింగ్ ఎంపి రాజీవ్ ప్రతాప్ రూఢీపై ఆమె మహాఘట్‌బంధన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఇటీవల కిడ్నీలు చెడిపోయిన లాలు ప్రసాద్ యాదవ్‌కు రోహిణి ఆచార్య తన కిడ్నీని ఇచ్చారు. సరన్ జిల్లాలో మరో రెండు రోజుల పాటు , మే 25 వరకు ఇంటర్నెట్ సేవలను రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. పరారీలో ఉన్న నిందితుల ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రక్రియను ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. సరన్‌లోని బడా తెల్పా ప్రాంతంలో మంగళవారం ఉదయం చోటుచేసుకున్న ఘర్షణలో ఒక వ్యక్తి మరణించగా, ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటనతో పాటు , మే 20న జరిగిన ఎన్నికల్లో అక్రమాలకు సంబంధించి పోలీసులు 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఇప్పటికే ఇద్దరిని అరెస్టు కూడా చేశారు. బిజెపికి చెందిన మనోజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951 లోని అనేక సెక్షన్‌ల కింద రోహిణి ఆచార్య పేరును చేర్చారు.

రాజ్యాంగాన్ని చించి పారేయాలని బిజెపి ఎల్లప్పుడు భావిస్తుంది : రాహుల్

న్యూఢిల్లీ : రాజ్యాంగాన్ని చించి పారేయాలని బిజెపి ఎల్లప్పుడు భావిస్తుందని, ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలు రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు జరుగుతున్న పోరాటమని కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ అన్నారు. ఈశాన్య ఢిల్లీ లోక్‌సభ నియోజకవర్గంలోని దిల్షాద్ గార్డెన్‌లో గురువారం కాంగ్రెస్ అభ్యర్థి కన్హయ్యకుమార్‌కు మద్దతుగా ఏర్పాటు చేసిన ఎన్నికల సభలో ఆయన ప్రసంగించారు. బిజెపికి రాజ్యాంగం మార్చాలని అనిపిస్తుందన్నారు. ఆ పార్టీ వారు ఎన్నడూ భారత రాజ్యాంగాన్ని, భారత జాతీయ జెండాను అంగీకరించలేదని విమర్శించారు. ఎట్టకేలకు ఈ ఎన్నికల్లో వారు రాజ్యాంగాన్ని మారుస్తామని అంగీకరించారని తెలిపారు. రాజ్యాంగమనేది ఒక సాధారణ పు స్తకం కాదని, గాంధీ, అంబేద్కర్, నెహ్రూల వేలాది సంవత్సరాల సైద్ధాంతిక వారసత్వం అందులో ఉన్నదన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి భావిస్తే కోట్లాది మంది దేశ ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

ప్రజాపక్షం
మహానగరి
మేడ్చల్ మల్కాజ్‌గిరి — వికారాబాద్
మహబూబ్‌నగర్ | శుక్రవారం | 24 మే 2024 | 11

విద్యార్థులకు పాలిసెట్‌లో ఉచిత శిక్షణ

ప్రజాపక్షం/చర్లపల్లి: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాలిసెట్ ఉచిత శిక్షణ ఇవ్వడం హర్షనీయమని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్ అన్నారు. చర్లపల్లి జెడ్‌పిఎస్ ఉన్నత పాఠశాలలో పిఎస్‌ఎస్ ట్రస్టు ద్వారా పదోతరగతి విద్యార్థులకు నెల రోజులుగా ఉచిత పాలిసెట్ శిక్షణ నిర్వహించి, వారికి విజయ్‌కుమార్, రిటైర్డ్ ప్రొఫెసర్ కొమురయ్య, రాఘవరెడ్డిలు సర్టిఫికెట్లు అందజేశారు. పిఎస్‌ఎస్ ట్రస్టు నిర్వహకులు శ్రీనివాస్ తండ్రి జ్ఞాపకార్థం ట్రస్టు నుంచి 20 సంవత్సరాలుగా 12 కేంద్రాల ద్వారా సేవలందించి 900 మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందించడం హర్షనీయమని అన్నారు.ట్రస్టు సభ్యులు,టీచర్లు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతాప్రమాణాలు తప్పనిసరి

ప్రజాపక్షం/నాగారం: పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు బిఎంఆర్ కాలనీలో నిర్మాణం చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చంద్రారెడ్డి పరిశీలించారు. నాగారం మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్డు, వీధి దీపాలు సమస్యలు పరిష్కరించి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని, పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించాలి

మూడుచింతలపల్లి, కేశవరంలో పర్యటించిన కలెక్టర్ గౌతమ్

ప్రజాపక్షం/శామీర్‌పేట : ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు పాఠశాలల ప్రారంభానికంటే ముందుగా యూనిఫామ్‌లు(ఏకరూపదుస్తులు) అందజేయాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. గురువారం మూడుచింతలపల్లి మండల కేంద్రంతో పాటు కేశవరంలో ఆయన పర్యటించారు. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో స్కూల్ యూనిఫామ్ కుట్టు శిక్షణ కేంద్రాలను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివరావుతో కలిసి సందర్శించారు. స్వయం సహాయక సంఘాలచే పాఠశాల యూనిఫామ్ తయారు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్ని యూనిఫామ్‌లు కుట్టారని ప్రశ్నించారు. దుస్తుల తయారిలో నాణ్యత పాటించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు అందిస్తున యూనిఫామ్‌లు సకాలంలో కుట్టించి అందజేయాలని సూచించారు.

అమ్మ ఆదర్శ పాఠశాల ఆకస్మిక తనిఖీ..

మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ పాఠశాల, అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో మాట్లాడి పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పురోగతిని పరిశీలించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకరావాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలకు వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, ప్రహారీగోడను పరిశీలించి చిన్నచిన్న మరమ్మత్తులు త్వరగాపూర్తి చేయాలన్నా రు. ప్రతి స్కూల్‌లో ఎల్ ఈడి బల్బులను వాడాలన్నారు. పాఠశాలల ప్రారంభానికి ముందే పూర్తి స్థాయిలో రిపేరు చేయించి అందుబాటులోకి తీసుకుని రావాలన్నా రు. ప్ర భుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలల కంటే ధీటుగా తీ ర్చిదిద్దుతామని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభు త్వ పాఠశాలకు పంపి చేలా కమిటీ సభ్యులు విద్యార్థులకు ప్రోత్సహించాలన్నారు. ఎంపిడిఒ వత్సలాదేవి, మెప్మా అ ధికారి అనిల్‌కుమార్, డిపిఎం సురేఖ, అసిస్టెంట్ డైరక్టర్ లింగానందం, ఎఎంవో రవింద్రరాజ్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్, ఎఇ శ్రీనివా స్, ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సులోచన, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో బిఆర్ఎస్ అనుబంధ కమిటీలు రద్దు

ప్రజాపక్షం/చర్లపల్లి: ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కమిటీ, అనుబంధ కమిటీలను రద్దు చేస్తున్నామని ఉప్పల్ ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సూచన మేరకు అన్ని డివిజన్‌లలో పార్టీ, యువత, మహిళ, బిసి, ఎస్‌సి, ఎస్‌టి సెల్, బిఆర్ఎస్‌వి కమిటీలను రద్దు చేసి నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామని, సంస్థాగత నిర్మాణంలో భాగంగానిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

కొనసాగుతున్న ఎఎసి పనులు

ప్రజాపక్షం / కొడంగల్ :అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా పనులు నాణ్యతగా చేపట్టనున్నట్లు ప్రధానోపాధ్యాయులు గౌరారం గోపాల్ అన్నారు. మండల పరిధిలోని బాపల్లి తాండ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల పనులలో భాగంగా ఫ్లోరింగ్ పనులు ప్రారంబించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పనులు నాణ్యతగా చేపడుతున్నామన్నారు. మొదటి ప్రాధాన్యతగా మౌలిక వసతులైన మంచినీటి సౌకార్యం, టాయిలెట్స్ మరమత్తులు, విద్యుత్తు పనులను చేపట్టాలన్నారు. పాఠశాలలో సాగుతున్న పనులను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్‌కు నివేదించడం జరుగుతుందన్నారు. పాఠశాల చైర్మన్, గ్రామా పెద్దలు తదితరులున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పజాపక్షం/చర్లపలి: విద్యుత్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శనివారం విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రవీందర్ తెలిపారు. చర్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ 11 కెవి ఫీడర్‌ను 11 గంటల నుండి 12.30 గంటల వరకు నిలిపి వేయడంతో అంబేద్కర్ నగర్, నేతాజీ నగర్, సిల్వర్ ఓక్ విల్లాస్, చిన్న చర్లపల్లి, డిసి కాలనీ, విద్యా మారుతీ నగర్,లక్ష్మి నగర్,రాజీవ్ గృహకల్ప,చర్చ్ కాలనీ, గాంధీ నగర్ కాలనీ, 11 కెవి భరత్ నగర్ ఫీడర్‌ను 3 గంటల నుండి 4.30 గంటల వరకు నిలిపి వేయడంతో భరత్ నగర్ కాలనీలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: ఈ నెల 13న జరిగిన మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి మే 4న జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే సిబ్బందికి గురువారం శిక్షణా కార్యక్రమం జరిగింది. జిల్లా నోడల్ అధికారి బి.కేశురాం, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు పి.తిరుమలేష్, వి.గోపాల్, రంగాచారిలు ఈవిఎం యంత్రాల ద్వారా ఓట్ల లెక్కింపు ఏ విధంగా చేయాలి, దానికి అనుసరించాల్సిన పద్ధతులు, లెక్కింపు కేంద్రాల్లో విధివిధానాల గురించి సవివరంగా సిబ్బందికి తెలియచేసారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ప్రజాపక్షం/మల్కాజిగిరి: ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ఓ యువకుడు మృతి చెందిన ఉదంతం మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో గు రువారం జరిగింది. కృష్ణసాయి నగర్ కాలనీలో రమణ అనే వ్యక్తి నూతనంగా నిర్మిస్తున్న ఇంటి ప నుల్లో భాగంగా సీతాఫల్ మండిలోని రవీంద్రనగర్ ప్రాంతం లో నివసిస్తూ ఎలక్ట్రిషియన్‌గా పని చేసే బి.భాస్కర్ (44) భవనంపై భాగంలో ఎసి మిషన్‌కు సంబంధించిన పరికరాన్ని బిగించేందుకుగాను డ్రిల్లింగ్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై కింద పడిపోయాడు. వెంటనే అతడిని స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడని, శవపంచనామా నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించామని సిఐ సత్యనారాయణ తెలిపారు.

రహదార్లపై మురికి నీరు



ప్రజాపక్షం/మల్కాజిగిరి: అధికారుల నిర్లక్ష్యం కారణంగా మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ పైపులు పగులటంతో మురికి నీరు రహదార్లపై పొంగిపొర్లుతున్నాయి. ఎప్పటికప్పుడు వాటర్‌వర్క్స్ సివరేజి శాఖ సిబ్బంది మరమ్మత్తు పనులు చేయక పోవటం వల్ల దుర్గంధం వెలువడి రోగాల బారిన పడుతున్నారు. దీంతో పాటు ఆయా రహదార్లలో ప్రయాణించే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇలాంటి పరిస్థితులు గౌతం నగర్, విష్ణుపురి కాలనీ, మల్లికార్జున నగర్, బిజెఆర్ నగర్ ప్రాంతాల్లో కనపడుతున్నాయి. విష్ణుపరి కాలనీలో గత కొద్ది రోజులుగా డ్రైనేజీ మ్యాన్‌హోల్ వద్దే కాకుండా డ్రైనేజీ పైపులు పగలిపోయాయి. ఫలితంగా రహదార్లపై డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతున్నాయి. ఇప్పటికైనా సిబ్బంది అప్రమత్తమై పగిలిన డ్రైనేజీ పైపుల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

విత్తనాల కొనుగోలులో రైతులకు అవగాహన ఉండాలి

శామీర్‌పేట మండల వ్యవసాయాధికారి రమేష్

ప్రజాపక్షం/శామీర్‌పేట : ప్రస్తుత వానాకాలం పంటల సాగుకు అవసరమైన విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు సరైన అవగాహన కలిగి ఉండాలని తద్వారా భవిష్యత్తులో జరిగే పంట నష్టాలకు తగిన పరిహారాన్ని పొందవచ్చని శామీర్‌పేట మండల వ్యవసాయాధికారి డాక్టర్ రమేష్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆదికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. గ్రామాల్లో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నఖిలీ విక్రయదారుల నుంచి ఎట్టి పరిస్థితిలో కొనుగోలు చేయరాదన్నారు. బిజి3 పేరుతో చలామణి అవుతున్న హెచ్‌టి పత్తి విత్తనాలకు జిఇఎసి అనుమతి లేనందున ఆ రకం విత్తనాలను కొనడం, అమ్మడం, సాగు చేయడం నేరమన్నారు. నిర్ణీత ఫార్మాట్‌లో ఉన్న బిల్లు (రసీదు) అనగా దుకాణదారుని చిరునామా, సీడ్ లైసన్స్ నెంబర్, జిఎస్టి నంబర్ ఉన్నవాటిని మాత్రమే రసీదుగా అంగీకరించాలి. కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలి. రసీదులో విత్తన కంపెని పేరు, విత్తన రకం పేరు, లాట్ నెంబర్, గడువు తేది, అలాగే డీలర్ సంతకం తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. లూజుగా ఉన్న సంచులు పగిలిన ప్యాకెట్ల డబ్బాల్లో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదు. గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితిలో కొనుగోలు చేయకూడదు. కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్ నంచి డబ్బాలపై సీలు ఉందా లేదా సరి చూసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్లపై ముద్రించిన సమాచారాన్ని బిల్లులో ఉన్న వివరాలతో సరిచూసుకోవాలి. బీటి కాటన్ విత్తన ప్యాకెట్లపై జిఈఏసి అప్రూవల్ నెంబర్, తేది, అలాగే సదరన్ జోన్ అనగా తెలంగాణ రాష్ట్రంలో సాగు చేయుటకు అనువైనదో కాదో విత్తన ప్యాకెట్‌పై ఉన్న సమాచారంతో చూసుకోవాలి. విత్తన ప్యాకెట్ల బిల్లును పంట కాలం పూర్తయ్యేవరకు భద్రంగా దాచుకోవడం ద్వార జన్యు స్వచ్ఛత లోపాల వల్ల లేదా మొలక శాతం తక్కువైనప్పుడు తగిన పరిహారం కోరే హక్కు ఉంటుందని తెలిపారు.

ధాన్యం సేకరణలో అలసత్వం వద్దు

జిల్లా అదనపు కలెక్టర్

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: జిల్లాలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఘట్‌కేసర్ మండలంలోని ఏదులాబాద్, మాదారం గ్రామల్లో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పౌర సరఫరా జిల్లా మేనేజర్ రాజేందర్‌తో కల్సి పరశీలించారు. ఐపికె ద్వారా నిర్వహిస్తున్న ఈ కేంద్రాలకు వచ్చిన రైతులతో ఆయన మాట్లాడి ఇబ్బందులు ఏమైనా కలుగుతున్నాయా అని తెల్సుకొన్నారు. రైతులు తీసుకొని వచ్చిన ధాన్యాన్ని ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే తూకం జరిపించి, నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించాలన్నారు. అకాల వర్షాలు పడుతున్నందున ధాన్యం తరలింపులో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవలని ఆయన సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది నుండి అధికారులు అలసత్వం లేకుండా బాధ్యతగా విధులు నిర్వహిస్తూ సమర్థవంతంగా లక్ష్యాలకు అనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ఎప్పటికప్పుడు ధాన్యం సేకరణ వివరాలను వారి వద్ద ఉన్న ట్యాబ్‌ల ద్వారా నమోదు చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయన్నారు.

జిల్లాలో సరిపడేంత విత్తనాలు, ఎరువులు సిద్ధం

జిల్లా వ్యవసాయశాఖాధికారి మేరి రేఖ

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: జిల్లాలో వ్యవసాయదారులకు అందుబాటులో ఉండే విధంగా అవసరమైన విత్తనాలు, వానాకాలంలో పంటల సాగుకు సరిపడేంత ఎరువులు డీలర్ల వద్ద ఉండేలా ఏర్పాటు చేసామని జిల్లా వ్యవసాయ శాఖాధికారి మేరీ రేఖ తెలిపారు. జిల్లాలో రానున్న వర్షాకాలంలో 18,900 ఎకరాల్లో వరితో పాటు ఇతర పప్పు దినుసులు, 9,164 ఎకరాల్లో ఉద్యాన పంటలైన కూరగాయలు, ఆకు కూరలు, పూలు, పండ్ల తోటల సాగు చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయానికి సంబంధించిన శాఖాపరంగా కొనసాగిస్తున్న ఏర్పాట్లపై కార్యాచరణ, ప్రణాళికను ప్రభుత్వానికి నివేదించారు. జిల్లాలో 5 వేల మెట్రిక్ టన్నుల వరి విత్తనం, 130 క్వింటాళ్ల పత్తి గింజలు, 100 క్వింటాళ్ల కంది విత్తనాలు, 250 క్వింటాళ్ల మక్క జొన్న మరో 100 క్వింటాళ్ల జవార్, పెసర, మినప, ఆముదం విత్తనాలు అందుబాటులో ఉంచామని వ్యవసాయ శాఖాధికారి మేరీ తెలిపారు. దీంతో పాటు వ్యవసాయానికి గాను 2194 మెట్రిక్ టన్నుల యూరియా, 29,327 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 2345 మెట్రిక్ టన్నుల డిఎపి,827 మెట్రిక్ టన్నుల ఎంఒపి, 165 మెట్రిక్ టన్నుల ఎస్‌ఎస్‌పి ఎరువులు జిల్లాలోని ఎరువుల డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలో 28,815 ఎకరాలుగా ఉన్న సాధారణ సాగు విస్తీర్ణం ఉండగా గత సంవత్సరం వానాకాలంలో 26,908 ఎకరాల్లో మాత్రమే సాగు చేసారని, ఈ ఏడాది జిల్లాలో రైతన్నలు ఏయే పంటలు ఎన్ని ఎకరాల్లో పండించనున్నార న్న విషయంపై అంచానాలు రూపొందించి వాటికి అనుగుణంగా శాఖాపరంగా ప్రోత్సహించేందుకు సన్నిద్ధంగా ఉన్నామన్నారు.

పెరగనున్న వరి సాగు:జిల్లాలో ప్రతి ఏడాది వరి సాగుపై రైతన్నలు ఉత్సాహం కనపరుస్తున్నారని, ఫలితంగా జిల్లాలో సాధారణ వరి సాగు విస్తీర్ణం 11,082 ఎకరాలే అయినప్పటికి గత ఏడాది ఏకంగా 17,880 ఎకరాల్లో వరి సాగు చేసారని, ఈ ఏడాది మరింత పెరిగి 18,900 ఎకరాలకు పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారి మేరి రేఖ తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిస్తే వరి విస్తీర్ణం మరింత పెరిగే అవకాశాలు సైతం ఉన్నాయన్నారు.

9,164 ఎకరాల్లో ఉద్యానవన పంటలు: అన్ని వేళలా డిమాండ్‌గా ఉండే కూరగాయలు,ఆకు కూరలు, పూలు, పండ్లు సాగు చేసేందుకు జిల్లాలోని వ్యవసాయదారులు ఉత్సాహం కనవరుస్తున్నప్పటికీ ఆశించిన విధంగా సాగు చేయటం లేదని మేరి రేఖ తెలిపారు. గత సంవత్సరం 11,500 ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తారని తాము అంచనా వేసినప్పటికీ ఆ మేరకు సాగు చేయలేదన్నారు. ఈ ఏడాది 9,164 ఎకరాల్లో మాత్రమే ఉద్యానవన పంటలు సాగు చేసే అవకాశాలున్నాయన్నారు. 1820 ఎకరాల్లో కూరగాయలు, 4170 ఎకరాల్లో పండ్ల తోటలు, 2250 ఎకరాల్లో పూల సాగు చేస్తారని అంచనా వేస్తున్నామని వ్యవసాయ శాఖాధికారి తెలిపారు. 50 ఎకరాల్లో కంది, 130 ఎకరాల్లో పత్తి, 25 ఎకరాల్లో మక్క జొన్న, మరో 300 ఎకరాల్లో పెసర, పచ్చ జొన్న, మినప, ఆముద పంటలు సాగు చేయవచ్చన్నారు.

అందుబాటులో విత్తనాలు: జిల్లాలో రైతాంగానికి అవసరమైన అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉండే ఏర్పాట్లు చేసామన్నాఉ. 5 వేల మెట్రిక్ టన్నుల వరి విత్తనం, వంద క్వింటాళ్ల కంది విత్తనం, 250 క్వింటాళ్ల మక్క జొన్న 130 క్వింటాళ్ల పత్తి గింజలు, మరో వంద క్వింటాళ్ల పెసర, మినప, ఆముదం, జవార్ విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

డ్రైవర్ స్కూల్ నిర్వాహకులకు శిక్షణా సిబ్బందికి అవగాహన సదస్సు

ప్రజాపక్షం/ఫేట్ బషీరాబాద్: ఈ సద్దస్సులో జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ మీరు ప్రతి ఒక్కరి వ్యక్తి గత బాధ్యతగా స్వీకరించి మీరు నియమ నిబంధనలు పాటిస్తూ మీ డ్రైవింగ్ స్కూల్ నేర్చుకోవడానికి వచ్చే అభ్యర్థులకు సీట్ బెల్ట్, సిగ్నల్ జంప్, రాంగ్ రూట్ లో ప్రయాణం ప్రమాదకరం, అతి వేగం తదితర అంశాలను భోదిస్తూ రోడు భద్రత గురించి వారికి నేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రవాణా శాఖ అధికారి రఘు నందన్ గౌడ్ తో పాటు మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ లు, సిబ్బంది, జిల్లా లోని డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ప్రజాపక్షం/ఫేట్ బషీరాబాద్: శుక్రవారం 11కెవి వెన్నసాయి ఫీడర్ నిర్వహణ చెట్ల నరికివేత, రాజధాని పనుల కోసం కొంపల్లి సబ్‌స్టేషన్ నుంచి ఉదయం 11: 00 నుంచి మధ్యాహ్నం 12: 30 గంటల వరకు కింది ప్రాంతాలకు విద్యుత్ నిలిపివేయబడును. కెవిఆర్ గార్డెన్, సినీ ప్లానెట్, ఆర్‌డి కన్వెన్షన్, వెంకట్ రెడ్డి గోడౌన్ ఏరియా, ఎన్‌సిఎల్ నార్త్, స్విమ్మింగ్ పూల్ ఏరియా, విజన్ ఇన్‌ఫ్రా ప్రాంతాలు, కొంపల్లి సబ్ స్టేషన్ నుండి మ ధ్యాహ్నం 03:00 నుండి 4:30 వరకు 11 కెవి ధోలారి ధని ఫీడర్ కింది ప్రాంతాలపై ప్రభావం చూపుతుంది. చంద్రారెడ్డి గార్డెన్స్, ధోలారి ధని లేన్, శ్రీకాంత్ రెడ్డి ఎస్టేట్స్, సాయికృపాఅపార్ట్‌మెంట్, బోలారం రోడ్‌వరకు విద్యుత్ ఉండదని TSSPDCL శాఖకు సహకరించగలరని ఏఓపీ కొంపల్లి విజ్ఞప్తి చేశారు.

పకడ్బందీగా టెన్త్ పరీక్షలు నిర్వహించాలి

అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : పకడ్బందీగా పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరిక్షలు నిర్వంచాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం అన్నారు. తన చాంబర్‌లో సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో జరిగే సప్లిమెంటరీ పది పరిక్షలు అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో పరిక్షలు సజావుగా నిర్వహించేలా చూడాలన్నారు.

జిల్లాలలో మొత్తం 25 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎండాకాలం దష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమాయానుకులంగా బస్సు సర్వీసులు నడపాలని ఆర్టీసి అధికారులకు అదేశించారు. విద్యార్థులకు తగిన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని చుచించారు. జూన్ 3 . 2024 నుంచి జూన్ 11. 2024 వరకు జరిగే పరీక్షలు విజయవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి పి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా విద్యాధికారి రేణుకదేవి, ట్రాన్స్‌పోర్ట్ అధికారి జోషెప్ తదితరులు పాల్గొన్నారు.

మౌలన్ సబ్ దర్గాను దర్శించుకున్న శాసనసభ స్పీకర్

ప్రజాపక్షం/బంట్వారం : సుల్తాన్‌పూర్ మౌలన్ సబ్ దర్గాను గురువారం స్పికర్ గడ్డం ప్రసాద్ కూమార్ దర్శించుకొవడం జరిగింది. బంట్వారం మండలం సుల్తాన్ పూర్ మాజీ సర్పంచు బర్కతుపల్లి నర్సిములు స్థానిక శాసనసభ ఎన్నికల్లో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కూమార్ ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే గ్రామంలో ఉన్న మౌలన్ సబ్ దర్గా దర్శించుకోని గ్రామంలో ఖందుర్ చేస్తనని నిర్ణయం తీసుకోవడంతో గురువారం రోజున తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కూమార్‌తో కలసి తన మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోచారం వెంకటేశం, పిఏసిఎఎస్ ఉపధ్యక్షుడు సుధకార్ గౌడ్, ఎస్సి సెల్ అధ్యక్షుడు వెంకటయ్య, మాలోసోమారం మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, బల్వంత్ రెడ్డి, రంగారెడ్డి, మొగులయ్య, బీంరెడ్డి, నర్సిములు, సాయిల్, ఎ శ్రీనివాస్, వెంకటేశం, నప్పరి ఎలయ్య, శంకర్ యాదవ్, హరిశ్వర్‌రెడ్డి, పంది వెంకటయ్య,

సుదర్శన్, నర్సిములు,యాదగిరి,అంజప్ప, సిలేమాన్,అజీం తదితరులు ఉన్నారు.

చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ

ప్రజాపక్షం/తాండూర్ : వేసవి కాలం మండుటెండాలో రోడ్ల పక్క న కూరగాయాలు అమ్మి, గ్రామగ్రామాన మహిళలు, వృద్ధులు, చిరు వ్యాపరస్తులు అనుభవిస్తున్నా కష్టాన్ని చూసి మార్వాడీ యువ మంచ్ ఆధ్వర్యంలో శ్రీ వినాయక ఎజెన్సీస్,పేంట్స్ వారి సహకరంతో పది మంది చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మార్వాడి యువ మంచ్ అధ్యక్షుడు అనిల్ సరదా మాట్లాడుతూ 'మానవ సేవయే మాధవ సేవ' అని మండుటేండల్లో కూరగాయాలు అమ్ముకుంటున్నా చిరు వ్యాపారులకు వారి అవస్థను చూసి తమ వంతు సహాయం చేయడం జరిగిందని, రాబోవు రోజుల్లో మరేన్నో సేవ కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

ప్రజాపక్షం/కేశంపేట: కేశంపేట గ్రామ శివారులో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు గాయపడిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామానికి చెందిన వస్పరి అంజయ్య అనే వృద్ధుడు బొదునంపల్లిలోని తన కూతురు ఇంటి కాలినడకన వెళుతుండగా వెనక నుంచి గుర్తు తెలియని వ్యక్తి వాహానంతో ఢీకొట్టడంతో అంజయ్య రోడ్డుపై పడి గాయాలపాలయ్యాడు. ప్రమాదాన్ని గమనించిన కొందరు వ్యక్తులు వెంటనే 108కి సమాచారం అందించి చికిత్స నిమిత్తం షాద్‌నగర్ కమ్యూనిటి ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటన కేశంపేట పోలీసులకు గ్రామస్తులు సమాచారం అందించినట్లు తెలిపారు.

క్రీడ

సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను కలవరపెడుతున్న చెపాక్ రికార్డ్స్

ఐపీఎల్ 2024 సీజన్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కీలక పోరుకు సిద్ధమైంది. చెన్నైలోని చెపాక్ మైదానం వేదికగా శుక్రవారం జరిగే క్వాలిఫయర్2 మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ సన్‌రైజర్స్‌హైదరాబాద్ తలపడనుంది. ఈ మ్యాచ్లో విజయం సాధించిన జట్టు చెపాక్ వేదికగానే ఆదివారం జరగనున్న టైటిల్ పోరులో కోల్కతా నైట్ రైడర్స్(కేకేఆర్)తో పోటీపడుతుంది.అహ్మదాబాద్ వేదికగా మంగళవారం జరిగిన క్వాలిఫయర్1లో కేకేఆర్ చేతిలో ఓడి ఫైనల్ చేరే అవకాశాన్ని చేజార్చుకున్నసన్‌రైజర్స్ హైదరాబాద్ మరోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమైంది. అయితే ఈ మ్యాచ్కు ముందు చెపాక్ మైదానం వేదికగా సన్‌రైజర్స్‌హైదరాబాదుకు ఉన్న రికార్డ్స్ ఆ జట్టు అభిమానులను కలవరపెడుతున్నాయి. ఈ వికెట్పై సన్‌రైజర్స్‌హైదరాబాద్ ఇప్పటి వరకు 10 మ్యాచ్లు ఆడగా ఒకే ఒక్క మ్యాచ్ గెలిచింది. 8 మ్యాచ్లో ఓడిన సన్‌రైజర్స్ హైదరాబాద్, ఒక మ్యాచ్ను టై చేసుకుంది. ఈ రికార్డ్స్ చూసిన సన్‌రైజర్స్‌హైదరాబాద్ అభిమానులు.. ఈ మ్యాచ్ గెలిచినట్టేనని నిట్టూరుస్తున్నారు. చెపాక్ వికెట్ నెమ్మదిగా ఉండటంతో పాటు స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది. అయితే సన్‌రైజర్స్ హైదరాబాద్కు టాప్ స్పిన్నర్ లేకపోవడం కలవరపెట్టే అంశం. వానిందు హసరంగా స్థానంలో వచ్చిన విజయ్కాంత్ వియాస్కాంత్ పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నాడు. ఈ క్రమంలోనే అతని స్థానంలో ఎయిడెన్ మార్క్రమ్ లేదా గ్లేన్ ఫిలిప్స్ను ఆడించి.. లోకల్ బాయ్ వాషింగ్టన్ సుందర్ను తుది జట్టులోకి తీసుకునే ఛాన్స్ ఉంది. మరోవైపు రాజస్థాన్ రాయల్స్లో సూపర్ ఫామ్లో ఉన్న స్పిన్నర్లు ఉన్నారు. లోకల్ బాయ్ రవిచంద్రన్ అశ్విన్, యుజ్వేంద్ర చాహల్ను ఎదుర్కోవడం సన్‌రైజర్స్ బ్యాటర్లకు సవాల్తో కూడుకున్న పనే. ముఖ్యంగా అశ్విన్ సూపర్ ఫామ్లో ఉన్నాడు. ఎలిమినేటర్లో ఆర్సీబీ పతనాన్ని శాసించింది అతనే. చివరి 4 మ్యాచ్లో అశ్విన్ 6.81 ఎకానమీతో 7 వికెట్లు తీసాడు. తనకు అచ్చొచ్చిన చెప్పా అశ్విన్ చెలరేగనున్నాడు. ఈ మ్యాచ్కు వర్ష సూచన ఉంది. అంతేకాకుండా ఉక్కపోత వాతావరణం ఉండే ఈ మైదానంలో విపరీతమైన డ్యూ రానుంది. దాంతో టాస్ గెలిచిన జట్టు ఛేజింగ్కు మొగ్గు చూపనున్నాయి. ఇక్కడ జరిగిన గత 7 మ్యాచ్లో ఐదు సార్లు ఛేజింగ్ టీమ్సే విజయం సాధించాయి.

బౌలర్ తప్పిదం.. విరాట్ కోహ్లీ అసహనం!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(-ఆర్సీబీ) స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తమ బౌల్ప ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా రాజస్థాన్ రాయల్స్తో బుధవారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్లో ఆర్సీబీ 4 వికెట్ల తేడాతో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది. అసాధారణ ప్రదర్శనతో వరుసగా 6 మ్యాచ్లు గెలిచి ప్లే ఆఫ్స్ చేరిన ఆర్సీబీ కీలక మ్యాచ్లో మాత్రం చేతులెత్తేసింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 172 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ(24 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్తో 33), రజత్ పటీదార్(22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సతో 34), మహిపాల్ లోమ్రోర్(17 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సతో 32 నాటౌట్) రాణించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో ఆవేశ్ ఖాన్(3/44) మూడు వికెట్లు పడగొట్టగా.. అశ్విన్ రెండు వికెట్లు తీసాడు. యుజ్వేంద్ర చాహల్, ఆవేశ్ ఖాన్, ట్రెంట్ బౌల్ట్, సందీప్ శర్మ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యఛేధనకు దిగిన రాజస్థాన్ రాయల్స్ 19 ఓవర్లలో 6 వికెట్లకు 174 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. యశస్వి జైస్వాల్(30 బంతుల్లో 8 ఫోర్లతో 45), రియాన్ పరాగ్(26 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సతో 36), షిమ్రాన్ హ్మెర్(14 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్తో 26) సత్తా చాటారు. చివర్లో రోవ్మన్ పోవెల్(8 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్తో 16 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. ఆర్సీబీ బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(2/33) రెండు వికెట్లు తీయగా.. లాకీ ఫెర్గూసన్, కర్ణ్ శర్మ, కామెరూన్ గ్రీన్ తలో వికెట్ తీసారు. అయితే ఈ 17వ ఓవర్లో యశ్ దయాల్ వరుసగా రెండు బౌండరీలు ఇవ్వడంతో కోహ్లీ సహనం కోల్పోయాడు. రాజస్థాన్ రాయల్స్ విజయానికి 24 బంతుల్లో 30 పరుగులు కావాల్సిన సమయంలో యశ్ దయాల్ తొలి రెండు బంతులను కట్టడిగా వేసి సింగిల్స్ మాత్రమే ఇచ్చాడు. అయితే మూడో బంతిని యార్కర్ వేసే ప్రయత్నం చేయగా.. ఫుల్టాస్గా వచ్చిన ఈ బంతిని హ్మెర్ బౌండరీ బాదాడు.

రీల్

తారక్‌పై కావాలనే నెగిటివ్ చేస్తున్నారా?

పాన్ ఇండియా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ కి ఆఫ్ లైన్ లో సహా ఆన్లైన్ లో కూడా భీభత్సమైన క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. మరి అలా తన ఎక్స్ ఖాతా(ట్విట్టర్) లో అయితే మన టాలీవుడ్ హీరోస్ లో తన అకౌంట్ కి కూడా సాలిడ్ రీచ్ ఉంది. కాకపోతే లేటెస్ట్ గా సోషల్ మీడియాలో ఎన్టీఆర్ పెట్టిన దేవర ప్రోమో విషయంలో ఓ ఇంట్రిస్టింగ్ ఇన్సిడెంట్ చోటు చేసుకుంది. ఈ పోస్ట్ కి చాలా త్వరగానే లక్ష లైక్స్ దాటేశాయి. కానీ ఇది కాస్తా తర్వాత 60 వేలకి పడిపోయింది. దీనితో ఇదెలా అనే సందేహం మొదలైంది. ముందు అదంతా బాట్స్ మూలానే అని అందుకే తర్వాత ఎక్స్ వాళ్ళు వాటిని తొలగించారు అని టాక్ వచ్చింది. కానీ ఇది మాత్రం తారక్ పై కావాలని చేసిందే అంటూ ఇంకో వెర్షన్ ఇప్పుడు వైరల్ అవుతుంది. తారక్ పై కావాలని నెగిటివ్ స్ప్రెడ్ చేయాలని ఓ వర్గం చూస్తుంది అని వారే థర్డ్ పార్టీగా ఆ పోస్ట్ కి బాట్స్ తో లైక్స్ కొట్టించారని అంటున్నారు. తీరా అవి తొలగి పోయాక ఈ నెగిటివ్ అంతా ఎన్టీఆర్ మీదకు వచ్చేలా చేశారట. అయితే ఇది మన టాలీవుడ్ హీరోస్ లో మొదటి సారి కాదు గతంలో కూడా ప్రభాస్ పైన ప్రభాస్ చిత్రాలపై కూడా ఓ వర్గం అది కూడా నార్త్ సైడ్ నుంచి కూడా నెగిటివ్ స్ప్రెడ్ చేశారు.

బోల్ సీన్స్‌కి ఓకే చెప్పిన స్టార్ హీరోయిన్

ప్రస్తుతం పాన్ ఇండియా వైడ్ గా కూడా అనేకమంది స్టార్స్ నటీనటులు ఇంకా దర్శకులు కూడా ఆయా భాషల్లో ఎంట్రీ ఇస్తూ సినిమాలు చేస్తున్న సంగతి చూస్తున్నాము. అలా కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీ బాలీవుడ్ లో జవాన్ తో ఎంట్రీ ఇచ్చాడు. ఇక దీనితో పాటుగా తాను తెరకెక్కించిన తేరి సినిమాని బాలీవుడ్ లో బేబీ జాన్ అంటూ నిర్మాతగా మారి వరుణ్ ధావన్ హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా చేస్తున్నారు. అయితే ఈ సినిమా సంబంధించి ఓ ఇంట్రిస్టింగ్ న్యూస్ వైరల్ గా మారింది. ఇప్పటివరకు స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ నుంచి ఎలాంటి బోల్ సీన్స్ కనిపించలేదు. ఒక్క సర్కారు వారి పాటలో తనలోని మాస్ యాంగిల్ కనిపించింది. అయితే ఇప్పుడు మొదటిసారిగా బాలీవుడ్ సినిమా కోసం ఆమె బోల్ సీన్స్ కి కూడా ఓకే చెప్పినట్టుగా పలు వార్తలు వైరల్ అవుతున్నాయి. మరి ఇందులో ఎంతవరకు నిజం ఉందో వేచి చూడాల్సిందే. తాజాగా కీర్తి సురేష్ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కల్కి 2898 ఎడి లో బుజ్జి కి డబ్బింగ్ చెప్పిన సంగతి తెలిసిందే.

కల్కి 2898 ఎడి: సూపర్‌స్టార్ బుజ్జిపై ఇంట్రెస్టింగ్ నిజాలు

పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన తాజా చిత్రం కల్కి 2898 ఎడి కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తుండగా టాలెంటెడ్ దర్శకుడు నాగ్ అశ్విన్ (Nag ఈ సినిమాని తన విజన్ తో ఇండియా లోనే బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ గా రూపొందించాడు. మరి పురాణాలకి సాంకేతికతకు ముడి పెట్టి ప్లాన్ చేసిన ఈ చిత్రంలో ఎన్నో వింతలూ విశేషాలు కూడా ఉన్నాయి. మరి ఈ లిస్ట్ రీసెంట్ సెన్సేషన్ గా మారిన కొత్త సూపర్ స్టార్ బుజ్జి అందరిలో మంచి ఆసక్తిని రేకెత్తించింది. అలా నిన్న భారీ ఈవెంట్ లో బుజ్జి కార్ ని రివీల్ చేయగా దానికి విశేష స్పందన ఇప్పుడు వస్తుంది. అయితే అసలు మేకర్స్ స్టార్ట్ చేసిన స్కాన్ ఎపిసోడ్స్ ని ఈ కార్ తాలూకా టైర్ డిజైన్ తోనే మొదలు పెట్టారు. మరి ఇక్కడ నుంచి నాగ్ అశ్విన్ తన టీం తో కలిసి ఒక భవిష్యత్ లో ఉండే కార్ ని ఎలా ఉంటుందో అన్నట్టు చూపించారు. అయితే ఈ బుజ్జి కార్ సంబంధించి ఇంట్రెస్టింగ్ డీటెయిల్స్ ఇపుడు బయటకి వచ్చాయి. ఈ కార్ లో స్టార్టింగ్ చెప్పుకున్న టైర్ తోనే మొదలు పెడితే ఈ ఒక్క టైర్ రిమ్ సైజ్ నే 34.5 ఇంచులు ఉంది. టైర్ తో కలిపి ఇది దాదాపు ఒక మనిషిలో సగం ఉండేలా భారీ సైజు లో ఒక మాస్టర్ ట్రక్ తరహాలో డిజైన్ చేశారు. అలాగే ఈ కారుని ప్రముఖ ఆటో మొబైల్ సంస్థలు మహీంద్రా మరియు జయెమ్ మోటార్స్ వారు సంయుక్తంగా తయారు చేశారట. అలాగే మొత్తంగా ఈ కారు బరువు ఏకంగా 6 టన్నుల బరువు ఉంటుందట. సో దీని బట్టి ఈ కారు బయట చూస్తే ఎంత భారీగా అనిపిస్తుందో అర్థం చేసుకోవచ్చు. ఇక దీనికి టార్క్ 9800 న్యూటన్ మీటర్లు ఉంటే ఆ కార్ 94 కిలో వాట్స్ పవర్ తో నడుస్తుంది. అలాగే ఈ కారు డిజైన్ లో మన దేశపు ఇంజినీర్స్ ముఖ్యంగా ఎక్కువ పాత్ర పోషించారు. మొత్తానికి అయితే నాగ్ అశ్విన్ అండ్ టీం చేసిన ఈ స్పెషల్ కారు ఇప్పుడు నేషనల్ వైడ్ మంచి హాట్ టాపిక్ గా మారుతుంది.

వచ్చే వారం మేడిగడ్డకు సిఎం రేవంత్

యుద్ధ ప్రాతిపదికన మేడిగడ్డ పనులు పూర్తి చేయాలి

ఎల్ అండ్ టి, ఇరిగేషన్ అధికారులతో

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ఎన్‌డిఎస్‌ఏ మధ్యంతర రిపోర్టుపై సమీక్ష

ప్రజాపక్షం / హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చే వారం మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శిస్తారని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డిఎస్‌ఏ) మధ్యంతర రిపోర్టుపై ఎల్ అండ్ టి , ఇరిగేషన్ శాఖ అధికారులతో ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మేడిగడ్డలో పగుళ్లను సరి చేసేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ఏం చేసింది? ఈ పగుళ్ల కారణంగా డ్యాంకు వచ్చిన నష్టం తదితరాలను ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులతో చర్చించారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించండి: మాజీ ఎంఎల్‌సి మోహన్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్: ఈ నెల 27న జరుగనున్న పట్టభద్రుల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఎంఎల్‌సి మోహన్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మల్లన్నను గెలిపించడం ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే అవకాశం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగల కల్పన లో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. వంద రోజుల పాలనలోనే ముప్పై వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత రేవంత్ రెడ్డి గారికే సాధ్యం అయ్యిందని అన్నారు. ఉపాధ్యాయ ఖాళీలు భారీగా ఉన్నాయి వాటి భర్తీ కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పట్టభద్రులు ఎవరికి ఓటు వేస్తే న్యాయం జరుగుతుంది అని ఆలోచించాలన్నారు. తీన్మార్ మల్లన్న నిరుద్యోగులకు , ప్రభుత్వానికి అనుసంధాన కర్తగా ఉంటారన్నారు.

లైంగిక వేధింపులకు పాల్పడిన ఎస్ఎఫ్ఎల సస్పెన్షన్

ప్రజాపక్షం/హైదరాబాద్ : జిహెచ్ఎంసి గాజులరామారం సర్కిల్ పరిధిలో శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్(ఎస్ఎఫ్ఎ) కిషన్ లీలలు వెలుగులోకి వచ్చాయి. ఓ మహిళా పారిశుద్ధ్య కార్మికురాలిని లైంగికంగా వేధించిన ఘటన తీవ్ర కలకలం రేపింది. బాధిత మహిళకు సంబంధించిన వీడియోలు కూడా వెలుగులోకి వచ్చాయి. దీంతో బాధితురాలు మీడియా ముందుకు వచ్చి జరిగిన విషయాన్ని వెల్లడించింది. మహిళను వేధించిన ఎస్ఎఫ్ఎ జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై పూర్తి వివరాలు సేకరించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, మెడికల్ ఆఫీసర్‌లతో విచారణ జరిపించారు. వారు నివేదిక అందించడంతో కఠినమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. దీంతో ఎస్ఎఫ్ఎలు పి.కిషన్, సి.హెచ్. ప్రణయ్‌లను విధుల నుండి జోనల్ కమిషనర్ తొలగించారు. పని ప్రదేశంలో లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిహెచ్ఎంసి కమిషనర్ హెచ్చరించారు.

ఇండియన్ ఆయిల్ శ్రీలంకకు ప్రీమియం ఇంధనం ఎగుమతి

హై ఎండ్ వాహనాల కోసం రూపొందించిన ఎక్స్పి100

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఇండియన్ ఆయిల్ శ్రీలంకకు ప్రీమియం ఇంధనం ఎక్స్పి 100ని ఎగుమతి చేస్తుందని ఇండియన్ ఆయిల్ డైరెక్టర్ (మార్కెటింగ్) వి. సతీష్ కుమార్ తెలిపారు. నవీ ముంబైలోని జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ ట్రస్ట్ (జెఎన్‌పిటి) నుంచి సుపీరియర్ 100 ఆక్టేన్ ప్రీమియం ఇంధనం, ఎక్స్పి 100ని మొట్టమొదటిసారిగా ఎగుమతి చేసిందన్నారు. ఈ ఇందనం హై ఎండ్ వాహనాల కోసం రూపొందించామన్నారు. ఎక్స్పి 100 శ్రీలంకలోని తమ కస్టమర్లకు అత్యుత్తమ పనితీరును అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ మా ఉత్పత్తి శ్రీలంకలో కొత్త మార్కెట్‌ను జయించటానికి బయలుదేరిన ఒక ముఖ్యమైన సందర్భాన్ని సూచిస్తుందన్నారు. దేశం నుంచి ప్రపంచానికి నాణ్యమైన ఉత్పత్తులను పంపగల సామర్థ్యాన్ని ఇది ప్రదర్శిస్తుందన్నారు. భారతదేశం మొదటిసారి 100 ఆక్టేన్ పెట్రోల్ ఎక్స్పి 100 దేశీయంగా అభివృద్ధి చేయబడిందన్నారు. హై ఎండ్ వాహనాల కోసం రూపొందించిన ఎక్స్పి 100 అసాధారణమైన యాంటీ నాక్ లక్షణాలు కలవన్నారు. ఇంజిన్ పనితీరు, నున్నితమైన డ్రైవబిలిటీ, మెరుగైన ఇంధనం దీని ప్రత్యేకత అన్నారు. అధిక కంప్రెషన్ రేషియో ఇంజిన్లలో ఉద్గారాలను తగ్గిస్తుందమ్మారు. వాహన పనితీరును ఆప్టిమైజ్ చేస్తుందన్నారు. ఐఎస్2796 స్పెసిఫికేషన్లను మించి, ఎక్స్పి 100 పర్యావరణ అనుకూల ఇంధనంగా చెప్పవచ్చన్నారు. ఈ సందర్భంగా లంక ఐఓసి ఛైర్మన్, (ప్లానింగ్ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్) డైరెక్టర్ సుజోయ్ చౌదరి మాట్లాడుతూ ఈ ఉత్పత్తి శ్రీలంకకు పంపడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మకమైన రోజు అన్నారు. ఈ ఉత్పత్తి విస్తృతంగా ఆమోదం పొందేందుకు సమగ్ర ప్రచారం నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం (ట్రాఫిక్) జేఎన్‌పిఎ, లంక ఐఓసి బృందం, ఇండియన్ ఆయిల్ ఉద్యోగులు, పోర్ట్ అధికారులు గిరీష్ థామస్ పాల్గొన్నారు.

న్యూఢిల్లీని ఎపి భవన్ రెస్టారెంట్‌లో భోజనం చేసిన తర్వాతా మాటమంతీ చేస్తున్న ఎఐసిసి అగ్ర నాయకులు రాహుల్‌గాంధీ...చిత్రంలో టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి...

అధికారానికి వచ్చాక రైతులకిచ్చిన గ్యారంటీలన్నీ అమలు: జయరాం రమేష్



న్యూఢిల్లీ : ఇండియాకూటమి అధికారంలోకి రాగానే కనీస మద్దతు ధరకు చట్టబద్ధత గ్యారెంటీతో పాటు రైతులకు ఇచ్చిన అన్ని గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. రైతుల సంఘాలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ మేరకు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ 'ఎక్స్'లో గురువారం నాడు వీడియో సందేశమిచ్చారు. గడిచిన ఐదేళ్ళుగా పంజాబ్, హర్యానా రైతులు నల్లచట్టాల ఉపసంహరణ కోసం ఉద్యమిస్తున్నారని గుర్తు చేశారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. మోదీ ప్రభుత్వం గత ఐదేళ్ళలో హర్యానా, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్ రైతుల ఉద్యమాన్ని పట్టించుకోలేదని, రైతులపై అనేక అఘాయిత్యాలకు పాల్పడిందని గుర్తు చేశారు. ఇప్పుడు పంజాబ్, హర్యానాలో గడ్డిని తగులబెడితే ఎంఎస్‌పిని లాగేసుకుంటామని హెచ్చరిస్తున్నారని తెలిపారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే రైతులకు న్యాయం చేయడమే అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొన్నారు. కాంగ్రెస్ న్యాయపత్రలో రైతులకు ఐదు నిర్దిష్టమైన గ్యారంటీలు ఇచ్చామని, అందులో ఎంఎస్‌పికి చట్టబద్ధత, స్వామినాథన్ ఫార్ములా ఆధారంగా ఎంఎస్‌పి, రుణమాఫీ కోసం శాశ్వత కమిషన్ వంటివి ఉన్నాయని జైరామ్ రమేశ్ తెలిపారు. పంట నష్టానికి 30 రోజులలో బీమా మొత్తాన్ని నేరుగా బదిలీ చేస్తామని గ్యారంటీ ఇచ్చామని, సరైన ఎగుమతి, దిగుమతి విధానం రూపొందిస్తామని, వ్యవసాయం కోసం అవసరమైన ప్రతి అంశంపై జిఎస్‌టి తొలగిస్తామని హామీ ఇచ్చారు.

బిఆర్ఎస్ హయాంలో

ఆ ఆసుపత్రిలో 62 సార్లు కరెంటు పోయింది: ఎమ్మెల్యే కుంభం

ప్రజాపక్షం/హైదరాబాద్: బిఆర్ఎస్ పార్టీ నేతలు గోరంత సమస్యలను కొండతగా చేస్తున్నారని..అదే బిఆర్ఎస్ హయంలో కొండత సమస్య ఉంటే దాన్ని గోరంతగా చూపిన ఘనత ఆ పార్టీ నేతలకు దక్కిందని భువనగిరి ఎంఎల్ఎ కుంభం అనీల్ కుమార్‌రెడ్డి అన్నారు. భువనగిరి ఆస్పత్రిలో కరెంట్ పోయిందంటు హరీష్‌రావు అవాక్కులు, చవాక్కులు పేలుతున్నారని ఆయన తెలిపారు. గురువారం ఆయన భువనగిరి ఏరియా ఆస్పత్రిని సందర్శించి సమస్యలను పరిశీలించారు. అనంతరం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుంభం మాట్లాడారు.గత ఏ డాది బిఆర్ఎస్ హయంలో ఇదే ఆసుపత్రిలో 62 సార్లు కరెంటు పోయిందని గుర్తు చేశారు. గాలి దుమారం కారణంగా ఒకటి రెండు సార్లు కరెంటు పోతే బిఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. హరీష్ రావు , కేటీఆర్‌లు ఒక పద్దతి లేకుండా చెత్త మాటలు మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ వచ్చింది కరెంటు పోయిందని దొంగ మాటలుచెబుతున్నారని దీన్ని ప్రజలు మనిస్తున్నారన్నారు. కేసీఆర్, జగదీష్ రెడ్డి దోచుకోవడానికి యాదాద్రి పవర్ ప్లాంట్ పెట్టారని విమర్శించారు. రెండు రూపాయలకుకరెంటు దొరుకుతుంటే గత ప్రభుత్వం 8, 9 రూపాయలు పెట్టి కొని రాష్ట్రాన్ని ముంచారని తెలిపారు. తమ ప్రభుత్వంలో కరెంట్‌ను తక్కువ ధరకు కొని అవినీతి లేకుండా ప్రజలకు అందజేస్తున్నామన్నారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. భువనగిరి ఆసుపత్రిలో జనరేటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించామన్నారు.

కుప్పకూలిన మెక్సికో ఎన్నికల ప్రచార వేదిక తొమ్మిదిమంది మృతి



మెక్సికో సిటీ : మెక్సికోలో ఎన్నికల ప్రచార వేదిక కూలిపోవడంతో తొమ్మిదిమంది మరణించారు. మరో 50 మంది గాయపడ్డారు. మెక్సికోలో అధ్యక్ష పదవికి ఎన్నికల ప్రచారం ఉద్ధృతంగా జరుగుతోంది. దక్షిణ మెక్సికోలో ఎన్నికల ప్రచారం జరుగుతుండగా వేదిక కూలిపోయింది. దేశాధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థి జార్జ్ ఆల్వారెజ్ మేనెజ్ ఎన్నికల ప్రచారం చేస్తుండగా జరిగిన ఈ ప్రమాదంలో మరణించిన వారిలో ఒక శిశువు కూడా ఉంది. న్యూవో లియాన్ రాష్ట్రం సాన్ పెడ్రో గార్జా గార్సియా నగరంలో సిటిజన్స్ మూమెంట్ పార్టీ ఎన్నికల ప్రచారం చేస్తుండగా బుధవారం రాత్రి ఈ ఘటన జరిగింది. ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన అనంతరం అధ్యక్ష అభ్యర్థి జార్జ్ ఆల్వారెజ్ మేనెజ్ సభాస్థలికి తిరిగి వచ్చి ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ విధమైన ఘటన ఎందుకు జరిగిందో నిష్పక్షపాతంగా దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. మరో పది రోజుల్లో జూన్ 2వ తేదీన మెక్సికోలో అధ్యక్ష పదవికి ఎన్నికలతో పాటు స్థానిక ఎన్నికలకు కూడా పోలింగ్ జరుగుతుంది.